RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

**రిపోర్టర్లు కావలెను...**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 13 | సంచిక : 201 | ఆదిలాబాద్ | ఆదివారం, నవంబర్ 30 , 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12



## అమృత్ పథకం కింద వరంగల్‌కు రూ.874 కోట్లు

వరంగల్ , : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శనివారం వరంగల్‌లో పర్యటించారు. పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. "వరంగల్ విమానాశ్రయం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని నిర్ణయించాం. ఇక్కడి నుంచి ముందుగా ఏటీఆర్ విమానాలు నడపాలని భావిస్తున్నాం. ఆ తర్వాత పౌరుల స్పందన బట్టి మరిన్ని సర్వీసులు నడుపుతాం. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరయ్యాయి. కాజీపేట రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పాం. హృదయ్ పథకం కింద పురాతన ఆలయాల పునరుద్ధరణకు కేంద్రం నిధులు ఇచ్చింది. రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోంది" అని కిషన్‌రెడ్డి వివరించారు.

## విద్యుత్ ఉంటేనే అన్ని రంగాలు

# అభివృద్ధి

హైదరాబాద్ : స్పష్టమైన అవగాహనతో విద్యుత్ రంగంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తున్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. విద్యుత్ అవసరాలు తీర్చేందుకు ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2047 వరకు 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా చేరాలని తీర్చిదిద్దుతున్నామని, సిఎం రేవంత్ రెడ్డి కేబినెట్ సహచరులు కలిసి నిర్ణయం తీసుకున్నామని తెలియజేశారు.



తెలంగాణను ప్రపంచస్థాయి నగరంగా, రాష్ట్రాన్ని ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని భట్టి అధికారులకు సూచించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా చేరడానికి పెట్టుబడులు రావాలని, ఉత్పత్తి రంగాలు అభివృద్ధి చెందితేనే ఆశించిన స్థాయిలో ఎకానమీ ఉంటుందని పేర్కొన్నారు. ఆ దిశగా విద్యుత్ తయారు చేసుకోవాలని ప్రణాళికలు చేస్తున్నామని, – విజయానికి 3 పరుగుల దూరం.. అంపైర్ల కఠన నిర్ణయం పదేళ్లుగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం భారీగా పెరుగుతోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 10 శాతం విద్యుత్ డిమాండ్ పెరిగిందని, 2014లో పవర్ డిమాండ్ లో 6,755 మెగావాట్లు ఉండేదని చెప్పారు. 2025లో 18,138 మెగావాట్లకు పెరిగిందని, 2034 నాటికి 39,229 మెగావాట్లకు, 2025 నుంచి ప్రతి ఏటా 8.50 శాతం పెరుగుతుందని అన్నారు. 2047 నాటికి ప్రతి ఏటా 10 శాతం పవర్ గ్రోత్ అవసరం ఉంటుందని, విద్యుత్ ఉంటేనే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. భవిష్యత్తులో హైదరాబాద్ గ్లోబల్ హబ్ కు మారబోతోందని, 2047 నాటికి లక్ష మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని గుర్తుచేశారు. విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెరగాలని, ప్రస్తుతం విద్యుత్ ఉత్పత్తి 24,760 మెగావాట్లు అని..విద్యుత్ స్టోరేజ్ పై ఇప్పటి వరకు ఎలాంటి ప్రణాళికలు చేయలేదని చెప్పారు. విద్యుత్ ను బ్యాటరీ స్టోరేజ్, పంప్ డ్ స్టోరేజ్ ల్లో అందుబాటులోకి తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని అన్నారు.

రాష్ట్రంలో 12 ప్రాంతాల్లో పంప్ డ్ స్టేరేజ్ పాయింట్లకు అవకాశం ఉందని, పంప్ డ్ స్టోరేజ్ కు తెలంగాణ అనుకూలమైన రాష్ట్రం అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.



## సీఎంను కలిసిన సినీ నటుడు శుభలేఖ సుధాకర్

హైదరాబాద్ : సినీ నటుడు శుభలేఖ సుధాకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు.

డిసెంబర్ 15 న రవీంద్రభారతి ఆవరణలో ప్రముఖ సినీ గాయకుడు, స్వర్గీయ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రావాలంటూ ఆయన సీఎంను ఆహ్వానించారు. విగ్రహ ఏర్పాటుకు అనుమతించినందుకు ఎస్పీ బాలసుబ్రమణ్యం కుటుంబం తరపున ముఖ్యమంత్రికి సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు.



## డిసెంబర్ 1 నుంచి సుప్రీంకోర్టు ప్యానెల్ ఇన్‌స్పెక్షన్

న్యూ డిల్లీ : కరూర్ తొక్కిసలాట ఘటనపై సుప్రీంకోర్టు ప్యానెల్ ఇన్‌స్పెక్షన్ మరో రెండు రోజుల్లో ప్రారంభం కానుంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి డిసెంబర్ 3వ తేదీ వరకు ఈ ఇన్‌స్పెక్షన్ కొనసాగనుంది. సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి నేతృత్వంలో ఏర్పాటైన ఈ త్రిసభ్య ప్యానెల్.. సీబీఐ దర్యాప్తు ను సమగ్రంగా పర్యవేక్షించనుంది. ఘటనపై కరూర్ జిల్లా అధికారులను అణువణువూ ఆరా తీయనుంది. తొక్కిసలాట సమయంలో ఏ నిమిషంలో ఏం జరిగిందనే వివరాలను రాబట్టి మ్యాపింగ్ చేయనుంది. స్థానిక అధికార యంత్రాంగం నుంచి వివరాలను రాబట్టడం కోసం సుప్రీంకోర్టు ప్యానెల్ ఇప్పటికే ప్రశ్నావళిని కూడా సిద్ధం చేసి పెట్టుకుంది. కాగా, గత నెల 12న ప్రముఖ నటుడు, టీవీకే పార్టీ చీఫ్ విజయ్ కరూర్‌లో నిర్వహించిన ర్యాలీకి జనం అంచనాలకు మించి హాజరుకావడంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ తొక్కిసలాటలో మొత్తం 41 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మంది గాయపడ్డారు.

## రష్యాలో వాట్సప్‌పై నిషేధం..?

మాస్కో: ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ ై నిషేధం విధించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రష్యా వెల్లడించింది. తమ దేశంలోని చట్టాలకు అనుగుణంగా వాట్సప్ పనిచేయడం లేదని, నేరాలను అరికట్టడంలో సహకరించడం లేదని రష్యా ప్రభుత్వం ఆరోపించింది. చట్టాలకు అనుగుణంగా సర్వీసులు లేకపోతే సంపూర్ణ నిషేధం విధిస్తామని హెచ్చరించింది. వాట్సప్‌కు ప్రత్యామ్నాయంగా యూజర్లు దేశీయ యాప్‌లను ఎంచుకోవాలని ప్రజలకు సూచించింది. ఈ విషయంపై వాట్సప్ మాతృసంస్థ మెటా స్పందిస్తూ.. యూజర్ల డేటా, కమ్యూనికేషన్‌ను సురక్షితంగా ఉంచే హక్కును ఉల్లంఘించేలా రష్యా చర్యలు తీసుకుంటుందని.. వాటిని తాము అడ్డుకుంటున్నందుకు మెసేజింగ్ యాప్‌పై నిషేధం విధించడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించింది. రష్యాలో అత్యంత ప్రజాదరణ పొందిన రెండు మెసేజింగ్ సేవలలో టెలిగ్రామ్, వాట్సప్ ఉన్నాయి. దేశంలో ఉగ్రవాద, మోసపూరిత కార్యకలాపాలను పరిశీలించేందుకు వీలుగా ఈ మెసెంజర్ యాప్‌లు ప్రజల డేటాను ప్రభుత్వం యాక్సెస్ చేసేందుకు సహకరించాలని రష్యా ప్రభుత్వం కొంతకాలంగా పట్టుబడుతోంది. ఇందులోభాగంగా వాట్సప్‌లో వినియోగదారులు కాల్స్ చేసుకోకుండా ఆగస్టులోనే నిషేధం విధించింది. ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ ఆప్షన్ లేని దేశీయ మెసేజింగ్ యాప్ 'మాక్స్'కు మారాలని ప్రజలకు సూచించింది. అయితే ప్రజల హక్కులు కాలరాయడానికి, దేశంలోని ఉక్రెయిన్ మద్దతుదారులను లక్ష్యంగా చేసుకోవడానికి పుతిన్ ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు.

## వరల్డ్ రికార్డు నెలకొల్పేలా డ్రోన్ షో..

### డిసెంబరు 9న నిర్వహణ – ప్రభుత్వ ఏర్పాట్లు

హైదరాబాద్ : భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 9న జరగబోయే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ముగింపు సందర్భంగా గిన్నిస్ వరల్డ్ రికార్డు నెలకొల్పేలా డ్రోన్ షోను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఒకేసారి మూడు వేల డ్రోన్లతో ఆకాశంలో.. తెలంగాణ రైజింగ్, కమ్, జాయిన్ ద రైజ్ అనే అక్షరాల సమాహారం ఆవిష్కరించేలా డ్రోన్ షో నిర్వహించనున్నారు. ఇప్పటి వరకు డ్రోన్లతో ఆకాశంలో అత్యంత పొడవైన వాక్యాన్ని ప్రదర్శించిన రికార్డు యునైటెడ్ అరబ్ ఎమిరెట్స్ అబుదాబీ పేరిట ఉంది. 2025 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా 2,131 డ్రోన్లతో హ్యాపీ న్యూ ఇయర్ అనే వాక్యాన్ని ప్రదర్శించి ఈ రికార్డును అందుకుంది. అంతకు మించిన సంఖ్యలో డ్రోన్లను ఉపయోగించి గ్లోబల్? సమ్మిట్? ముగింపు వేడుకల్లో అద్భుతమైన డ్రోన్? షో నిర్వహించనుంది. డ్రోన్? షోతో తెలంగాణ రైజింగ్ నినాదాన్ని గగనతలంలో ప్రదర్శించి ప్రపంచ రికార్డు అధిగమించేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది.

TELANGANA RISING GLOBAL SUMMIT

## దీక్షా దివస్ పేరుతో బిఆర్ఎస్ డ్రామాలను ప్రజలు విశ్వసించరు

హైదరాబాద్ : అధికారంలో ఉన్నప్పుడు ఒక్కరోజే దీక్షా దివస్ చేసేవాళ్లని.. అధికారం పోయిన తర్వాత ఇప్పుడు పది రోజుల పాటు దీక్షా దివస్ పేరుతో నాటకాలు ఆడుతున్నారని మంత్రి సీతక్క విమర్శించారు. ప్రజలకు పదేళ్లలో చేసిన అభివృద్ధి ఏంటో ఈ దీక్షా దివస్‌లో చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎంతో చేసిందన్నారు. ఈ విజయాలను ప్రజలకు వివరించేందుకు తాము 10 రోజులపాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. వీటిని అడ్డుకునే కుట్రతోనే దీక్షా దివస్ పేరుతో _ బిఆర్ఎస్ నాటకాలు ఆడుతోందని మండిపడ్డారు. "తెలంగాణ వచ్చాక వందల రెట్లు లబ్ధి పొందింది కేసీఆర్ కుటుంబమే. ఆ పార్టీ దగ్గర అధికారం మాత్రమే లేదు. కోట్లాది రూపాయలు



ఉన్నాయి. అధికారం ఉంటేనే ప్రజల్లో ఉంటాం.. లేకపోతే బయటకే రావొద్దని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. దీక్షా దివస్ పేరుతో బిఆర్ఎస్ చేస్తున్న డ్రామాలను తెలంగాణ ప్రజలు విశ్వసించరు" అని మంత్రి అన్నారు.

**నాంపల్లి కోర్టుకు హాజరైన సీతక్క**

కొవిడ్‌ను ఆరోగ్యశ్రీలో చేర్చాలంటూ 2021లో ఇందిరా పార్క్ వద్ద సీతక్క దీక్ష చేపట్టారు. దీంతో ఆమెపై అప్పటి ప్రభుత్వం కేసు నమోదు చేసింది. కేసు విచారణలో భాగంగా నాంపల్లిలోని ప్రజా ప్రతినిధుల కోర్టుకు సీతక్క హాజరయ్యారు.

## లేబర్ కోడ్‌లను అడ్డుకోండి

### మంత్రి వివేక్‌కు కార్మిక సంఘాల వినతి

హైదరాబాద్ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రాష్ట్రంలో అమలు చేయకుండా అడ్డుకోవాలని పలు కార్మిక సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాయి. ఈ మేరకు కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని శనివారం హైదరాబాద్ లో ఆయా సంఘాల నేతలు కలిసి వినతిపత్రం సమర్పించారు. లేబర్ కోడ్‌లను తెలంగాణలో అమలు చేయబోమంటూ రాష్ట్ర శాసనసభలో తీర్మానించి, కేంద్రానికి పంపాలంటూ వారు ఈ సందర్భంగా మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పార్టీ కుట్రలు, కుతంత్రాలు చేస్తోంది

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెసిఆర్

హైదరాబాద్ : చరిత్ర చెరిపేస్తే చెరిగిపోయేది కాదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెసిఆర్ తెలిపారు. తెలంగాణ కోసం చేసే ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకెళ్లింది మాజీ సిఎం కెసిఆర్ అని కొనియాడారు. తెలంగాణలో బిఆర్ఎస్ దీక్షా దివాస్ నిర్వహించారు. కెసిఆర్ తెలంగాణ దీక్షకు 16 ఏళ్లు గడిచినందుకు తెలంగాణ భవన్ లో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు.. తెలంగాణ కోసం పదవులు సైతం ఆయన వదిలేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కుట్రలు, కుతంత్రాలు చేస్తోందని విమర్శించారు. కౌరవులను కొట్టి మళ్లీ అధికారం లోకి వస్తామని, తెలంగాణ సంకెళ్లు తెంచిన నాయకుడు కెసిఆర్ అని తెలియజేశారు. ఉద్యమకాలంలో సిఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీని బలి దేవత అని తిట్టారని కెటిఆర్ పేర్కొన్నారు. కెసిఆర్ దీక్ష స్ఫూర్తితో పోరాడతామని, తెలంగాణకు మొదట్నుంచి కాంగ్రెస్ విలన్ అని మండిపడ్డారు. కెసిఆర్ ఏడాదిన్నరగా



బయటకు రావట్లేదని అంటున్నారని, గోడకు వేలాడదీసిన తుపాకీ కూడా సైలెంట్ గా ఉంటుందని అన్నారు. కానీ.. బయటకు వచ్చినప్పుడు ఎలా పేలుతుందో తెలుస్తుందని సూచించారు. ఇప్పుడున్న సిఎం రేవంత్ రెడ్డి కెసిఆర్ పేరు లేకుండా ఒక్క ప్రసంగం చేశారా? అని ప్రశ్నించారు. నాయకుడు ఎప్పటికైనా నాయకుడే.. అర్భకుడు ఎప్పటికైనా అర్భకుడే అని ఎద్దేవా చేశారు. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి వస్తే సంగతి తెలుస్తుందని, తెలంగాణ తల్లిని అవమానించే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని తీసి కాంగ్రెస్ తల్లిని పెట్టారని, తెలంగాణ తల్లి స్థానంలో రాహుల్ గాంధీ తండ్రిని పెట్టారని దుయ్యబట్టారు. కాళేశ్వరం కాంగ్రెస్ కు శాపం కావచ్చు.. తెలంగాణకు మాత్రం వరం అని.. మేడిగడ్డ ఆనకట్టకు బాంబులు పెట్టి పేల్చే ప్రయత్నం జరిగిందని కెటిఆర్ ధ్వజమెత్తారు.

## ఉద్యోగుల పెండింగ్ బిల్లులు రూ. 707.30 కోట్లు విడుదల

హైదరాబాద్ : ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగుల పెండింగ్ బిల్లులకు సంబంధించిన రూ. 707.30 కోట్లు విడుదల చేస్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆర్థిక శాఖ అధికారులు నవంబర్ నెలకు సంబంధించి రూ.707.30 కోట్ల పెండింగ్ బిల్లులను శనివారం విడుదల చేశారు. ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీలో భాగంగా ప్రతినెల రూ. 700 కోట్లకుపైగా నిధులను ప్రభుత్వం విడుదల చేస్తోంది. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నవంబర్ తో వరుసగా నాలుగు నెలలుగా ఉద్యోగుల బకాయిలను చెల్లిస్తూ వచ్చింది. ఇందులో గ్రాట్యుటీ, జీపీఎఫ్, సరెండర్ లీవ్స్, అడ్వాన్స్ లకు సంబంధించిన బిల్లులు ఉన్నాయి.

## ఎలాంటి గందరగోళం ఉండదు

### : సిద్ధరామయ్య

దిల్లీ: కర్ణాటక సీఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య , ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. అనంతరం సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ మధ్య గతంలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేవని.. ఇకముందు కూడా ఉండబోవని స్పష్టంచేశారు. కేసీ వేణుగోపాల్ సూచనల మేరకు తాము బ్రేక్‌ఫాస్ట్ భేటీలో పాల్గొన్నామని.. కానీ ఏ విషయం పైనా చర్చించలేదని తెలిపారు



. నెల రోజుల ముందు నుంచి అందరిలో ఉన్న గందరగోళానికి తెరదించేందుకే ఈ బ్రేక్‌ఫాస్ట్ భేటీ జరిగిందన్నారు. భాజపా-జేడీఎస్ తమపై అసత్య ప్రచారాలు చేస్తోందని సిద్ధరామయ్య దుయ్యబట్టారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తాను, డీకే ఉమ్మడిగా ఎదుర్కొంటామన్నారు. ప్రస్తుతం తమ పార్టీ 2028 ఎన్నికలు, స్థానిక ఎన్నికల పైనే ప్రధానంగా దృష్టిసారించినట్లు తెలిపారు. 2028లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. కలిసి పనిచేస్తాం: డీకే శివకుమార్కర్ణాటక ప్రజల మద్దతుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. వారికిచ్చిన వాగ్దానం ప్రకారం తాను సిద్ధరామయ్యతో కలిసి పని చేస్తానని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ పేర్కొన్నారు. తాము పార్టీకి విశ్వాసపాత్రులైన సైనికుల్లా పని చేస్తున్నామని.. హైకమాండ్ ఏం చెప్పినా.. దానిని అందరం అనుసరిస్తామని స్పష్టంచేశారు. ప్రస్తుతం పార్టీ పలు సమస్యలు ఎదుర్కొంటోందని.. 2028లో రానున్న కర్ణాటక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. నాయకత్వం విషయంలోనూ హైకమాండ్ నిర్ణయమే ఫైనల్ అని పేర్కొన్నారు. సీఎం సిద్ధరామయ్యతో జరిగిన భేటీలో రాబోయే అసెంబ్లీ సమావేశం సహా పలు విషయాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు. ఇంతకాలం పార్టీ పెద్దలు తనను వేచి ఉండాలని సూచించడంతో తాను ఎదురుచూస్తున్నానని.. ఇంకొంతకాలం కూడా వేచి ఉండడానికి సిద్ధమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి మార్పు గురించి ఊహాగానాలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. రెండున్నరేళ్ల తర్వాత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు సీఎం బాధ్యతలు అప్పగించేలా అప్పట్లో ఓ ఒప్పందం కుదిరిందని ప్రచారం జరుగుతోంది. పార్టీ దీనిని పదే పదే ఖండిస్తున్నా.. ఈ అంశం రాజకీయ చర్చకు కేంద్రంగా మారింది. ఈ నేపథ్యంలోనే పార్టీ హైకమాండ్ సూచనల మేరకు సిద్ధూ, డీకే నేడు ఒక్కచోట సమావేశమయ్యారు.

# రైతు హక్కులను రక్షించడానికి నూతన విత్తన చట్టంపై సలహాలు సూచనలు అందించాలి



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 29 (వుదయం జిల్లా ప్రతినిధి): ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులకు అనుగుణంగా రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడానికి, నకిలీ విత్తనాలపై నిషేధం విధించడానికి, విత్తనాల దిగుమతిని సరళీకరించడానికి మరియు రైతు హక్కులను రక్షించడానికి నూతన విత్తన చట్టం ముసాయిదా ప్రతిపాదించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నూతన విత్తన చట్టం 2025 ముసాయిదాపై వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పోలీస్, ఉద్యాన, విత్తన కంపెనీలు, ఇన్పుట్ డీలర్లు, రైతుల ఉత్పత్తి సంఘాలు అనుబంధ సంస్థలు, రైతులతో అభిప్రాయ సేకరణ చర్చా సదస్సుకు ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొన్నారు.నూతన విత్తన చట్టం–2025 రైతులు సలహాలు, సూచనలు అందించాలని ఆయన సూచించారు. భారత ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన విత్తన చట్టం 2025 ముసాయిదా పై చేయవలసిన మార్పులు, చేర్పులపై రైతులు, విత్తన డీలర్లు, ఇన్పుట్ డీలర్లు, రైతు సంఘాలు తమ అమూల్యమైన సూచనలు, సలహాలు అందించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాణిజ్య ప్రక్రియల సరళీకరణ, నిబంధనల ఉల్లంఘన జరిగినపుడు కఠినమైన శిక్షలు ఉంటాయని తెలిపారు. నాణ్యత నియంత్రణ చర్యలు వంటి అంశాలను ఈ చట్టంలో స్పష్టంగా ఆయన పొందుపరిచినట్లు వివరించారు. పార్లమెంటులో ఈ చట్టాన్ని ఆమోదించడానికి ముందు, రైతులు, ఎన్‌జీఓలు, రైతు సంఘాలు, లబ్ధిదారుల అభిప్రాయాలను సమగ్రంగా సేకరించి, వాటిని ముసాయిదాలో పొందుపరిచి ఆమోదం తర్వాతే ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు. ఈ ప్రతిపాదిత చట్టంలో మొత్తం 10 అధ్యాయాలు, 48 విభాగాలు ఉన్నా యి అని కలెక్టర్ వివరించారు. 1966 విత్తన చట్టంలోని లోపాలను సవరించి, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా నూతన చట్టం రూపొందించబడినట్లు చెప్పారు. ఇలాంటి కీలక చట్టంపై ప్రతి రైతు తమ అభిప్రాయాలు, సూచనలు తప్పక తెలియజేయాలని కోరుతూ, అందుకున్న సూచనలను ప్రభుత్వంకు సమగ్ర నివేదికగా పంపనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఎస్పీ నరేష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, ఉద్యాన వన అధికారి సునీల్ కుమార్, మహదేవపూర్ వ్యవసాయ శాఖ ఏడీఏ శ్రీపాల్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 2వ విడత ఎన్నికల నిర్వహణకు నేడు నోటిఫికేషన్ జారీ చేయాలి..
## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్




జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 29(వుదయం జిల్లా ప్రతినిధి):గ్రామపంచాయతీ 2వ విడత ఎన్నికలు నిర్వహణకు 30వ తేది ఆదివారం ఉదయం 10.30 గంటల లోపు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు ఆదివారం 2వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు నోటిఫికేషన్, అనంతరం 30వ తేది నుండి డిసెంబర్ 2వ తేదీ వరకు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరణ ఉంటుందని ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. 2వ విడతలో చిట్యాల మండలంలో 26 గ్రామ పంచాయతిలకు, 218 వార్డులకు, టేకుమట్ల మండలంలో 25 పంచాయతిలకు, 198 వార్డులకు, భూపాలపల్లి మండలంలో 26 గ్రామ పంచాయతీలకు, 216 వార్డులకు, అదేవిధంగా పలిమెల మండలంలో 8 గ్రామ పంచాయతిలకు 62 వార్డులకు మొత్తం నాలుగు మండలాలలోని 85 గ్రామ పంచాయతీలకు,694 వార్డులలో ఎన్నికలు నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంగం మార్గదర్శకాల. మేరకు నోటిఫికేషన్, నామినేషన్లు స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. నోటిఫికేషన్ గ్రామ పంచాయతీ కార్యాలయం, గ్రామంలోని ప్రధాన కూడళ్ళలో ఏర్పాటు చేయాలని, అలాగే ఓటరు జాభితా నోటీస్ బోర్డులో పెట్టాలని సూచించారు. నామినేషన్ల దాఖలు ప్రక్రియ ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేసేందుకు నియమించిన ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టి, ఎంసిసి టీములు పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. జిల్లాలో రాజకీయ పార్టీలకు సంబంధించిన పోస్టర్లు, ఫ్లెక్సీ లు తొలగించి 24, 48, 72 గంటల నివేదికకు ఎంపీడీవోలు ధ్రువీకరణతో నివేదిక అందచేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై ప్రజలు పిర్యాదు చేసేందుకు వీలుగా కలెక్టరేట్ నందు 24 గంటలు పనిచేసేలా 9030632608 సహాయక కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద నామినేషన్ ఫారాలు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని సూచించారు.

# ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను ట్యాబ్ లో నమోదు చేయాలి: జిల్లా కలెక్టర్





నుమకొండ, నవంబర్ 29 (వుదయం జిల్లా ప్రతినిధి) : ధాన్యం విక్రయించిన రైతు వివరాలను వెంటనే ట్యాబ్ లో నమోదు చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని మల్లికుదుర్ల, వేలేరు లలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు ఎంతమంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేశారని, ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను ట్యాబ్ లో ఎందుకు ఎంట్రీ చేయలేదని కలెక్టర్ నిర్వాహకులను అడిగారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఎన్ని గన్నీ సంచులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడారు. ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను కలెక్టర్ అడిగారు. కొనుగోలు కేంద్రాలలో రికార్డుల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ధాన్యం కాంటా పూర్తయిన వెంటనే ట్యాబ్ లో రైతు వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ధాన్యం విక్రయించిన రైతులకు 48 గంటల్లో చెల్లింపు ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గన్నీ సంచులను భద్రపరచుకోవాలని సూచించారు. ధాన్యం కాంటాలు పూర్తికాగానే సంబంధిత మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ధాన్యం విక్రయించిన రైతుల వివరాలను ఏరోజుకు ఆ రోజుకే నమోదు చేయాలని కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. విద్యార్థులు ఆంగ్ల భాషను మెరుగుపరచుకోవాలి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఆంగ్ల భాషను మరింత మెరుగు పర్చుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం వేలేరులోని ప్రాథమిక, జడ్పీ ఉన్నత పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా 6, 7 తరగతులను, ప్రాథమిక పాఠశాలలోని మూడో తరగతిని కలెక్టర్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఆంగ్ల భాషలో బోధన సాగుతుందా అని, పాఠ్యాంశాలు అర్థమవుతున్నాయా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మిడ్లెన్ టెస్ట్ జరగగా పరీక్షా పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులను ఆంగ్ల భాషలోని రైమ్స్, పదాలను గురించి అడిగారు. ఉపాధ్యాయులను ఇంగ్లీష్ ఎన్ రీచ్ మెంట్ ప్రోగ్రాం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంగ్ల భాషను విద్యార్థులు తప్పనిసరిగా నేర్చుకోవాలని సూచించారు. అక్కడే ఉన్న అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారుల సంఖ్యను, అందిస్తున్న పౌష్టిక ఆహారం వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేలేరు తహసిల్దార్ కార్యాలయాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా సాదా బైనామా దరఖాస్తులు, సాధారణ ఫైళ్లు, పిఓటి, భూభారతి దరఖాస్తులు, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు గురించి తహసిల్దార్ కోమి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులను పరిశీలించారు. దరఖాస్తుల పరిష్కార చర్యలను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ మేన శ్రీను, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఎంఈఓ చంద్రమౌళి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పాకాల తూముల కాలువల ఆధునికరణ శాశ్వత పనులకు సీఎం శంకుస్థాపన



ఖానాపురం, నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): ప్రపంచంలోనే కాలుష్య రైతు సరస్సులో పేరు ప్రఖ్యాతలు గాయించిన పాకాల సరస్సు తూముల లీకేజీని కాలువల ఆధునికరణ శాశ్వత పనులను ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నిర్మాణ పనులను చేపడుతున్నట్లు మండల రైతులకు ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు అభ్యర్థులకు నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీదుర్గా ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల కార్యకర్తల సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థుల సన్నహాక సమావేశానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖ మూరి హరిబాబు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి పాల్గొని మాట్లాడుతూ, ఖానాపురం మండలంలోని ఇరవై ఒక్క గ్రామ పంచాయతీల పరిధిలోని 21 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యుల స్థానాలను అత్యధిక మెజార్టీతో కైవసం వార్డు సభ్యుల అభ్యర్థుల ఎంపిక విధానం చేసుకోవాలని ఎమ్మె ల్యే తెలుపుతూ, పాకాల సరస్సు తూముల లీకేజీ కాలువల శాశ్వత పరిష్కారం, ఇంటిగ్రేటెడ్ స్కూల్ బిల్డింగ్ నిర్మాణ పనులను సీఎం చేతుల మీదుగా చేపడుతున్నట్లు పాకాల రైతులకు నాయకులకు కార్యకర్తలకు తెలుపుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే తెలుపుతూ, డిసెంబర్ 5న ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నర్సం పేట పర్యటన సందర్భంగా మండలం నుంచి అత్యధికంగా సీఎం సమావేశానికి తరలిరావాలని నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, పిసిసి సభ్యుడు పెండెం రామానంద్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యద్ల జగన్మోహన్ రెడ్డి, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు మండల ఎన్నికల ఇంచార్జ్ ఓర్సు తిరుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మండవ ప్రసాదరావు, నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె ముస్తాపా, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య భానుప్రసాద్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి కోరే రాములు, మండల కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు పల్నాటి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆరే సంపత్ కుమార్, పిండి కుమార్, కావటి రమేష్, లింగిడి వెంకటేశ్వర్లు, బొమ్మగాని నవీన్ గౌడ్, నువవతో మోహన్ నాయక్, ఎస్ కె కమాలుద్దీన్, భాషబోయిన రవి, బ్లాక్ సభ్యుడు గిరగని నరసయ్య నాయకులు కార్యకర్తలు సర్పంచ్ వార్డు సభ్యుల అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం
## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 29 (వుదయం జిల్లా ప్రతినిధి):గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో స్టేజ్–2 రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ముఖ్య సూచనలు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో లాజిస్టిక్స్, మాన్‌పవర్ వినియోగం, నామినేషన్ స్వీకరణ నుండి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశలో రిటర్నింగ్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నామినేషన్లు స్వీకరించే దశ నుండి గెలుపొందిన అభ్యర్థుల జాభితా ప్రకటన వరకు నిర్వర్తించే ప్రతి పని అత్యంత బాధ్యతాయుతమైందని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా కొనసాగించేందుకు స్టేజ్–2 అధికారులు పర్యవేక్షణ, సమన్వయం, భద్రత, పోలింగ్ సిబ్బంది శిక్షణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, తిరిగి స్వీకరణ వంటి ప్రక్రియలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం ప్రతి పంచాయతీకి అవసరమైన స్టేజ్–2 సిబ్బంది ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.తదుపరి మాస్టర్ ట్రైనర్లు కూసనపు కిరణ్‌కుమార్, రాజేంద్ర ప్రసాద్ స్టేజ్–2 అధికారుల విధులు, బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగహన కల్పించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి, ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, ఎంపీడీవోలు, స్టేజ్–2 అధికారులు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొరిపిరాల గ్రామ సర్పంచ్ గా పెద్దగోని నాగరాజు



రాయపర్తి నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని మొరిపిరాల గ్రామ సర్పంచ్ గా పెదగొని నాగరాజు ని గ్రామస్తులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గ్రామములో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తూ గ్రామములో మంచి పేరు సంపాదించుకున్న పెద్దగోని నాగరాజు గ్రామానికి కారోబార గా సేవ కార్యక్రమాలు కృతజ్ఞతగా గ్రామస్తులంతా ఏకమై పార్టీల కతీతంగా నిర్ణయం తీసుకొని గ్రామ సర్పంచ్ గా తో పాటు ఎనిమిది వార్డ్ మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# దివ్యాంగులకు ఉల్లాసం, ఆత్మస్థైర్యం కల్పించడం కోసం క్రీడా పోటీలు







వరంగల్, నవంబర్ 29 (వుదయం జిల్లా ప్రతినిధి) : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా వరంగల్ జిల్లాలోని ఓ సిటీ స్టేడియం నందు ఈరోజు జిల్లాస్థాయి ఆటల పోటీలు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆటల పోటీలను జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి రాజమణి, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ అనిల్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి రాజమణి మాట్లాడుతూ దివ్యాంగులకు ఉల్లాసం, ఆత్మస్థైర్యం కల్పించడం కోసం ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని వచ్చిన దివ్యాంగులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గెలిచిన దివ్యాంగులకు డిసెంబర్ 3 న బహుమతుల ప్రధానం చేస్తామని తెలిపారు. జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ ఆఫీసర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వచ్చి క్రీడల్లో పాల్గొనాలని క్రీడలు మనకు మానసిక ప్రశాంతతను ఉల్లాసాన్ని ఇస్తాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అలాగే జిల్లా దివ్యాంగుల కమిటీ సభ్యులు మాట్లాడుతూ క్రీడల్లో అందరూ ఉత్సాహంగా పాల్గొనాలని వారికి ఆల్ ది బెస్ట్ చెప్పడం జరిగింది. ఇట్టి ఆటల పోటీలలో వరంగల్ జిల్లా నలుమూలల నుండి దివ్యాంగులు, దివ్యంగా విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వీరికి జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో వివిధ రకాలైన ఆటల పోటీలు చెస్, క్యారమ్, రన్నింగ్, జావెలిన్ త్రో, షాట్ పుట్ వంటి క్రీడలు నిర్వహించారు. జిల్లా మెడికల్ అండ్ హెల్త్ శాఖ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల కమిటీ సభ్యులు చక్రపాణి, రాజేందర్, వీరన్న, నర్సక్క, సునీత, రవీందర్, సతీష్, పిన్నింటి రవీందర్, భరత్ లు జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ సిబ్బంది కోచ్ లు సుమన్ నాగరాజు కుమార్ లింగమూర్తి మరియు 300 మంది దివ్యాంగులు, దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు దృఢ సంకల్పంతో ముందుకు సాగాలి:
## అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



హనుమకొండ, నవంబర్ 29 (వుదయం ప్రతినిధి) :దివ్యాంగులు దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు, అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రోజున జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జిల్లా స్థాయిలో దివ్యాంగుల ఆటల పోటీలను హనుమకొండ జిల్లా మహిళలు పిల్లలు దివ్యాంగులు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు సంకల్పసిద్ధులని వారికున్న ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహిస్తే వారు ఎంచుకున్న రంగంలో రాణిస్తారని అన్నారు. దివ్యాంగులను కాపాడుకొనే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని, ఆ దిశలో కృషి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో క్యారమ్, చెస్, రన్నింగ్, షార్ట్ పుట్, జావెలిన్ త్రో తదితర పోటీలు నిర్వహించుటకు అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.కార్యక్రమంలో ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ కే అనితా రెడ్డి, డిప్యూటీ డీఎంఅండ్హెచ్వో డాక్టర్ టి మదన్ మోహన్ రావు, డాక్టర్ గీత, హనుమకొండ సిడిపివో ఎం విశ్వజ, బాలల పరిరక్షణ అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ఎఫ్ఆర్వో రవి కృష్ణ, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ ఎస్ భాస్కర్, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్ సుమలత, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది సుమలత, రజిత, శ్వేత, తేజశ్వి, రాజేష్, అరుణ, కళ్యాణి, రాజ్యలక్ష్మి, మానస, దివ్యాంగుల సంఘ ప్రతినిధులు బిల్ల మహేందర్, గాడిపల్లి ప్రశాంత్, టిటిడి ఆశ్రమ పాఠశాల, బన్ను, లిటిల్ ఫ్లవర్, మల్లికాంబ మనోవికాస కేంద్రం, ప్రభుత్వ దివ్యాంగ బాలుర బాలికల వసతి గృహ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. పాకాల తూముల కాలువల అధినికరణ శాశ్వత పనులకు సీఎం శంకుస్థాపన.మండలంలోని అన్ని సర్పంచ్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలి.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా..

మంథని, నవంబర్ 29 (వుదయం ప్రతినిధి)తాడిచెర్ల గ్రామపంచాయతీ సర్పంచిగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని తాడిచెర్ల కాపురం గ్రామాల జనుకో భూ నిర్వాసిత హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసరపు రవి అన్నారు. తనను గెలిపిస్తే డేంజర్ జోన్ లోని ఇండ్ల సమస్యకు సర్పంచిగా గెలిచిన తర్వాత స్థానికులందరికీ ఇళ్లకు నష్టపరిహారం మరియు పునరావాసం, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ గ్రామంలో నివసిస్తున్న వారితో పాటు ఈ ఊరు ఆడబిడ్డలకు కూడా వచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి వారికి న్యాయపరమైన పరిహారం ఇప్పిస్తానని తెలిపారు. జెన్ కో భూములు కోల్పోయిన గ్రామస్తులకు జీవనోపాధికి దూరమయ్యారని వారు జెనుకో సంస్థ ఇచ్చే ప్లాట్ లలో గృహాలు నిర్మించుకునేందుకు జెనుకో నుండి ప్రత్యేకమైన ప్యాకేజీని ఇప్పిస్తానని స్పష్టమైన హామీని ఇచ్చారు. 2013 తర్వాత భూములు కోల్పోయిన వారందరికీ జెనుకోలో ఉద్యోగాలు వచ్చేలా ప్రయత్నం చేస్తానని రానిపక్షంలో ఏఎమ్మార్ కంపెనీలో పని చేసే వారికి జెనుకో సంస్థ లాగా జీతాలు ఉద్యోగస్తులకు ఇప్పిస్తానని పేర్కొన్నారు. గ్రామంలోని పంట పొలాలకు వెళ్లే రైతులకు దారి సరిగ్గా లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటిని సి.ఎస్.ఆర్ నిధులు తీసుకువచ్చి బాగు చేస్తానని తాడిచెర్ల గ్రామ ప్రజలకు హామీని ఇచ్చారు. గ్రామంలో నివసిస్తున్న ప్రజలందరికీ లైఫ్ ఇన్సూరెన్స్ మరియు హెల్త్ ఇన్సూరెన్సులు ద్వారా ఆరోగ్య భద్రత కల్పిస్తానని పేర్కొన్నారు. గ్రామంలో రెండు ఫంక్షన్ హాల్ , 2 మినరల్ వాటర్ ప్లాంట్లను నిర్మిస్తానని హామీని ఇచ్చారు. తాడిచెర్ల గ్రామం ప్రజలందరూ తమ తన గెలుపులో భాగస్వాములై ఊరు అభివృద్ధికి తమ వంతు సహాయం చేయాల్సిందిగా కోరారు. తాను గెలిచాక ఊరును అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు ఉన్నాయని ప్రతినెల గ్రామపంచాయతీకి ఆదాయాన్ని పెంచే మార్గాలు చూపిస్తామని తెలిపారు. డబ్బును చూసి ఓటేస్తే ఊరు అభివృద్ధి కాదని మనిషిని చూసి ఓటేస్తే ఊరు అభివృద్ధి చెందుతుందని అన్నారు. చదువుకొని ఉన్న యువకుడునైనా నన్ను గెలిపిస్తే ఊరు అభివృద్ధికి జనాల బాబు కోసం మరిన్ని మంచి పనులు చేయడానికి నా వద్ద ప్రణాళికలు ఉన్నాయని స్పష్టంగా పేర్కొన్నారు.

# భారత్‌కు పుతిన్



దిల్లీ: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనకు సిద్ధమవుతున్న వేళ మాస్కో ఒక కీలక నిర్ణయం తీసుకుంది. భారత్‌తో కుదుర్చుకున్న సైనిక సహకార ఒప్పందాన్ని రష్యా పార్లమెంట్‌లో ఆమోదించేందుకు రంగం సిద్ధమైంది. పుతిన్ పర్యటనకు కొన్ని రోజుల ముందే ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ ఏడాది ప్రారంభంలో రక్షణ రంగంలో సహకారాన్ని పెంపొందించే లక్ష్యంతో ఇరు దేశాల మధ్య ఈ ఒప్పందం కుదిరింది. మాస్కోలో జరిగిన కార్యక్రమంలో రష్యా రక్షణ మంత్రి అలెగ్జాండర్ ఫోమిన్, ఆ దేశంలో భారత రాయబారి వినయ్ కుమార్‌లు ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఇప్పుడు దీనికి చట్టబద్ధత కల్పిస్తూ రష్యా పార్లమెంట్ ఆమోదముద్ర వేయనుంది. దీంతో ఇరు దేశాల మధ్య సైనిక బంధం మరింత బలోపేతం కానుంది.ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు డిసెంబర్ 4, 5 తేదీల్లో పుతిన్ భారత్‌లో పర్యటించనున్నట్లు రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ అధికారికంగా ప్రకటించింది. ఈ పర్యటనలో భాగంగా పుతిన్, ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయన గౌరవార్థం ప్రత్యేక విందు ఏర్పాటు చేయనున్నారు. ఈ భేటీ సందర్భంగా ఇరు దేశాల మధ్య మరిన్ని కీలక ఒప్పందాలు జరిగే అవకాశం ఉందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# గ్రీన్‌కార్డు హోల్డర్స్‌ను ఇంటర్వ్యూలకు పిలిచి అదుపులోకి!



వాషింగ్టన్: అమెరికాలో వైట్ హౌస్ సమీపంలో జరిగిన కాల్పుల ఘటన అనంతరం అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. 19 దేశాలకు చెందిన గ్రీన్ కార్డ్ హోల్డర్స్‌ను మరోసారి సమీక్షించాలని ప్రకటించారు. శ్వేతసౌధం సమీపంలో జరిగిన కాల్పుల్లో గాయపడిన మహిళా నేషనల్‌గార్డ్ సారా బెక్‌స్ట్రోమ్ మరణించిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. మరొకరు ప్రాణాల కోసం పోరాడుతున్నారని వెల్లడించారు. అతని పరిస్థితి విషమంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఈ కాల్పుల అనంతరం అఫ్గానిస్తాన్‌కు చెందిన నిందితుడిని భద్రతాదళాలు అదుపులోకి తీసుకున్నాయి. ఈ నేపథ్యంలోనే అఫ్గాన్‌తో సహా మరో 18 దేశాలకు చెందిన గ్రీన్ కార్డ్ హోల్డర్స్‌ను సమీక్షించనున్నట్టు యూఎస్ సిటిజన్‌షిప్, ఇమిగ్రేషన్ సర్వీసెస్ డైరెక్టర్ జోసెఫ్ ఎడ్లో వెల్లడించారు.అధ్యక్షుడి ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టినట్టు తెలిపారు. తక్షణమే అమలు చేయాలని ఆదేశించారు. 'ఈ కాల్పుల ఘటన, గత నాలుగేండ్లుగా బైడెన్ ప్రభుత్వం కీలక భద్రతా తనిఖీలను బలహీనపరిచిందనే వాస్తవాన్ని స్పష్టంగా చూపిస్తుంది. ప్రమాదకర దేశాల నుంచి వలసదారులను త్వరితగతిన అమెరికాలో స్థిరపరచ డానికి వారు ప్రాధాన్యత ఇచ్చారు. కానీ ట్రంప్ ప్రభుత్వం దీనికి విరుద్ధమై న విధానాన్ని తీసుకుంటుంది' అని జోసెఫ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. గతంలో యూఎస్‌కు వచ్చే 12 దేశాల పౌరుల రాకపై ట్రంప్ నిషేధం విధిస్తూ ఉత్తర్వులపై సంతకం చేశారు. అందులో అఫ్గానిస్తాన్, ఇరాన్, యెమెన్, మయన్మార్, చాద్, కాంగో, ఈక్వెటోరియల్ గినియా, ఎరిత్రియా, హైతీ, లిబియా, సోమాలియా, సూడాన్ దేశాలు ఉన్నాయి. వీటితో పాటు మరో ఏడు దేశాల ప్రయాణికులపైనా పాక్షికంగా నిషేధం విధించారు. అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ పరిపాలన సమయంలో ఆయా దేశాల నుంచి వచ్చిన వారిపై తాజాగా ట్రంప్ పరిపాలన సిబ్బంది సమీక్ష నిర్వహించనున్నట్టు సమాచారం.వీసాదారులు అరెస్ట్!ఇదిలా ఉండగా, వీసాదారులను గ్రీన్ కార్డు ఇంటర్వ్యూలు అని పిలిచి భద్రతాధికారులు అరెస్టులు చేస్తున్నట్టు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. పలు ఘటనల గురించి కథనాల్లో పేర్కొన్నాయి. శాన్‌డియాగోలోని యూఎస్ సిటిజన్‌షిప్, ఇమిగ్రేషన్ సర్వీసెస్ కార్యాలయంలో గ్రీన్ కార్డు ఇంటర్వ్యూ కోసం వచ్చిన ఓ వ్యక్తితో పాటు వారి అమెరికన్ భాగస్వామిని కూడా అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. వీసా గడువు ముగిసినా కూడా ఇంకా దేశంలోనే ఉన్నవారినే లక్ష్యంగా చేసుకొని ఈ అరెస్టులు జరుగుతున్నాయని ఇమిగ్రేషన్ న్యాయవాది సమన్ నస్సేరి పేర్కొన్నారు. ఐసీఈ, యూఎస్‌సీఐఎస్‌లు ఒక విధానాన్ని అమలు చేస్తున్నాయిని తెలిపారు. వీటి కార్యాలయాల్లో వీసా గడువు ముగిసిన వారిని అదుపులోకి తీసుకుంటున్నాయని చెప్పారు.గ్రీన్‌కార్డు ఇంటర్వ్యూల కోసం అని పిలిపించి, ఐసీఈ అరెస్టులు చేస్తోందని అన్నారు. గత వారం ఇలాగే ఇంటర్వ్యూల కోసం వచ్చిన తన ఐదుగురు క్లయింట్‌లను అదుపులోకి తీసుకున్నట్టు పేర్కొన్నారు. వారికి ఎలాంటి నేర చరిత్ర లేదని, గతంలోను ఎలాంటి అరెస్టులు జరగలేదని స్పష్టంచేశారు. వీసా గడువు ముగిసిన తర్వాత కూడా వారు ఇంకా దేశంలోనే ఉన్నారనే కారణంతో ఈ అరెస్టులు చేశారన్నారు. వారంతా యూఎస్ పౌరులను వివాహం చేసుకున్నవారేనని వెల్లడించారు. మరో ఇమిగ్రేషన్ న్యాయవాది హబీబ్ హస్బిని కూడా తన వద్దకు ఇలాంటి కేసులు చాలా వచ్చాయన్నారు. శాన్‌డియాగోలోని యూఎస్‌సీఐసీ కార్యాలయం నుంచి ఇలాంటి నిర్బంధ కేసులు వస్తున్నట్టు తెలిపారు. గ్రీన్‌కార్డు ఇంటర్వ్యూల కోసం వెళ్లే అభ్యర్థులకు హబీబ్ సూచనలు జారీ చేశారు. అయితే అరెస్టులను ఐసీఈ సమర్థించుకున్నట్టు తెలుస్తోంది.మరో బాంబు పేల్చిన ట్రంప్‌పేద దేశాల (థర్డ్ వరల్డ్ దేశాలు) నుంచి అగ్రరాజ్యానికి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శుక్రవారం సంచలన ప్రకటన చేశారు. తద్వారా అమెరికాలోని అక్రమ ప్రవేశాలను అడ్డుకోవడానికి వీలు కల్పిస్తామని అన్నారు. అమెరికా అధ్యక్ష భవనం శ్వేతసౌధం సమీపంలో కాల్పుల ఘటన నేపథ్యంలో ట్రంప్ ఈ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఫెడరల్ బెనిఫిట్స్, సబ్సిడీలు నిలిపేస్తాంజో బైడెన్ ఆటోపెన్‌తో సంతకం చేసిన లక్షల మంది అక్రమ అడ్మిషన్లను రద్దు చేయనున్నామని ట్రంప్ ప్రకటించారు. అమెరికాకు ఆస్తి కాని లేదా మన దేశాన్ని ప్రేమించని వ్యక్తులను ఇక్కడి నుంచి పంపించేస్తామని వెల్లడించారు. అమెరికాయేతర పౌరులందరికీ ఫెడరల్ ప్రయోజనాలు, సబ్సిడీలను నిలిపివేస్తామని స్పష్టం చేశారు. దేశ ప్రశాంతతకు భంగం కలిగించే, అమెరికా భద్రతకు ముప్పుగా మారే వారిని బహిష్కరిస్తామని పేర్కొన్నారు. రివర్స్ మైగ్రేషన్ వలస విధానంతోనే ఈ లక్ష్యాలను సాధించగలమని అభిప్రాయపడ్డారు.థర్డ్ వరల్డ్ కంట్రీస్ నుంచి శాశ్వతంగా వలసలు నిలిపివేత'అమెరికా సాంకేతికంగా ముందుకెళ్తున్నప్పటికీ యూఎస్ ఇమిగ్రేషన్ విధానం ఆ ప్రయోజనాలను, చాలామంది జీవన పరిస్థితులను దెబ్బతీస్తోందని ట్రంప్ తెలిపారు. అందుకే అమెరికా వ్యవస్థ పూర్తిగా కోలుకునేందుకు వీలుగా థర్డ్ వరల్డ్ దేశాల నుంచి వలసలను శాశ్వతంగా నిలిపివేస్తున్నామని ప్రకటించారు. చట్టవిరుద్ధంగా అగ్రరాజ్యంలోకి ప్రవేశించినవారిని తగ్గించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. శరణార్థుల భారం అమెరికాలో సామాజిక అస్తవ్యస్తతకు ప్రధాన కారణమని ఆరోపించారు. అమెరికాలో జన గణన ప్రకారం విదేశీ జనాభా 53 మిలియన్లు. వీరిలో ఎక్కువ మంది సంక్షేమం కోసం విఫలమైన దేశాల్లోని జైళ్లు, ముఠాలు, మాదకద్రవ్యాల కార్టెల్‌ల నుంచి వచ్చారు. గ్రీన్ కార్డ్ తో 30,000 అమెరికన్ డాలర్లు సంపాదించే వలసదారుడి ఫ్యామిలీ ఏటా 50,000 అమెరికన్ డాలర్ల ఫెడరల్ ప్రయోజనాలు, సబ్సిడీలను పొందుతోంది. సామాజిక అస్తవ్యవస్తతకు ప్రధాన కారణం'' అని ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో పేర్కొన్నారు.

# థాయ్ లాండ్‌లో వరద బీభత్సం



తైపే : థాయ్ లాండ్‌లో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాలకు వరదల పోటెత్తడంతో మరణించి నవారి సంఖ్య 145కి చేరింది. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. భారీ వర్షాల కారణంగా సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోంది. అనేక ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో థాయ్ లాండ్ ప్రభుత్వం సాయుధ దళాలను సహాయక చర్యల కోసం కోసం రంగంలోకి దించింది. ఈ మేరకు థాయ్ లాండ్ ప్రభుత్వ అధికారి ఒకరు తెలిపారు.''దక్షిణ థాయ్ లాండ్‌లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో భారీ వరదలు పోటెత్తి 145 మంది మరణించారు. ఆ ప్రాంతంలోని పెద్ద పెద్ద నగరాల్లో నిరంతరాయంగా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. ఈ కారణంగా సహాయక చర్యలకు విఘాతం కలుగుతోంది. ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను ఆర్మీ అధికారులు సురక్షిత ప్రదే శాలకు తరలిస్తున్నారు''అని థారు ప్రభుత్వ అధికారి ఒకరు వెల్లడించారు.

# లక్షలాది ప్రాణాలను కాపాడిన 'మీజిల్స్' టీకా



తట్టు (మీజిల్స్)పై పోరాటంలో గణనీయమైన పురోగతి సాధించినట్లు ప్రపంచ ఆరోగ్య సం* వెల్లడించింది. వ్యాక్సిన్ విస్తృత పంపిణీతో గడిచిన 24 ఏళ్లలో మీజిల్స్ మరణాల్లో 88 శాతం తగ్గుదల కనిపించిందని తాజా నివేదికలో పేర్కొంది. ఈ టీకా ద్వారా రెండున్నర దశాబ్దాల్లో 59 మిలియన్ చిన్నారుల ప్రాణాలు రక్షించినట్లయ్యిందని తెలిపింది. ప్రజారోగ్య చరిత్రలో అత్యంత విజయవంతమైన కార్యక్రమాల్లో ఒకటిగా నిలిచిందని డబ్ల్యూహెచ్‌వో తెలిపింది.మీజిల్స్ మరణాల సంఖ్య ఇటీవల భారీగా తగ్గింది. 2000లో 7,77,000 మరణాలు నమోదు కాగా, గతేడాది 95,000 మంది చిన్నారులు చనిపోయారు. ప్రపంచ వ్యాప్తంగా మరణాల సంఖ్య తగ్గుతున్నప్పటికీ కేసులు పెరుగుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. 2000లో 3.8 కోట్ల కేసులు నమోదు కాగా 2024లో 1.1 కోట్ల కేసులు నమోదయ్యాయి. కరోనాకు ముందు ఏడాదిలో (2019)తో పోలిస్తే గతేడాది ఈ కేసులు 8లక్షలు అదనంగా రికార్డయ్యాయి.తూర్పు మధ్యధరా ప్రాంతంలో అత్యధికంగా 86 శాతం పెరగగా, యురోపియన్ ప్రాంతంలో 47 శాతం, ఆగ్నేయాసియాలో 42 శాతం పెరిగాయి. ఇదే సమయంలో ఆఫ్రికా దేశాల్లో కేసులు (40శాతం), మరణాలు (50శాతం) తగ్గడం గమనార్హం. ఇక్కడ విస్తృతంగా వ్యాక్సిన్ పంపిణీ చేయడం వల్లే పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఇటీవల అనేక ప్రాంతాల్లో కేసులు పెరుగుతున్నప్పటికీ, పోషకాహారం, మెరుగైన వైద్యం అందుబాటులో ఉండడంతో మరణాల సంఖ్య తక్కువగానే ఉంటోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. ''ప్రపంచంలో వేగంగా వ్యాపించే వైరస్ మీజిల్స్. ఇది సరిహద్దులను లెక్క చేయదు. ప్రతి చిన్నారికి వ్యాక్సిన్ అందిస్తే, వ్యాప్తికి అడ్డుకట్ట వేయడంతోపాటు ఎంతో మంది చిన్నారుల ప్రాణాలను కాపాడుకోవచ్చు. తద్వారా అన్ని దేశాల నుంచి ఈ వ్యాధిని తరిమికొట్టవచ్చు'' అని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ డా.టెడ్రోస్ అధనోమ్ పేర్కొన్నారు. డబ్ల్యూహెచ్‌వో నిబంధనల ప్రకారం.. రెండు డోసుల్లో ఈ టీకా తీసుకుంటే వైరస్ వ్యాప్తిని 95 శాతం అడ్డుకోవచ్చు.

# చిక్కుల్లో జెలెన్‌స్కీ

## చమురు రంగంలో 10 కోట్ల డాలర్ల అవినీతిపై దర్యాప్తు

కీవ్: ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ ప్రధాన కార్యనిర్వాహక అధికారి ఆంద్రీ యెర్మాక్ గృహం, కార్యాలయాలను అవినీతి నిరోధక సంస్థల అధికారులు శుక్రవారం ఉదయం సోదా చేశారు. చమురు రంగంలో 10 కోట్ల డాలర్ల అవినీతి జరిగిందనే ఆరోపణలను పురస్కరించుకుని ఈ దాడులు జరిగాయి. రష్యాతో యుద్ధం కొనసాగుతూ, అమెరికా ఒత్తిడిపై శాంతికి ఒప్పుకోవలసిన అగత్యం ముంచుకొస్తున్న సమయంలో అవినీతి నిరోధక శాఖల అధికారుల దాడులు జరగడం జెలెన్‌స్కీ సర్కారుకు ఇబ్బందికరమే. అమెరికాతో చర్చల్లో యెర్మాక్ పాల్గొంటున్నారు. యెర్మాక్ నివాసం ఉండే అపార్ట్‌మెంట్ రాజధాని కీవ్‌లో జెలెన్‌స్కీ కార్యాలయ సముదాయంలోనే ఉంది. యెర్మాక్ నివాసంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు జరిపిన వేళ జెలెన్‌స్కీ ఆ కాంప్లెక్స్‌లో ఉన్నదీ లేనిదీ తెలియరాలేదు.కుడిభుజంగా పేరు ఒకప్పుడు జెలెన్‌స్కీకి వ్యాపార భాగస్వామి తైమూర్ మిండిచ్ చమురు కుంభకోణానికి సూత్రధారి అని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. తైమూర్ దేశం విడచిపరారైనా ఆయన పరోక్షంలోనే విచారణ జరగవచ్చు. చమురు కుంభకోణాన్ని పురస్కరించుకుని ఇద్దరు మంత్రులు రాజీనామా చేశారు కూడా. యెర్మాక్ సహాయకులు ఇద్దరు 2024లోనే రాజీనామా చేయగా, మరో సహాయకుడు ఇంకా విధుల్లో కొనసాగుతున్నారు. ఈ ముగ్గురిపై లంచగొండి ఆరోపణలపై దర్యాప్తు జరుగుతోంది. యెర్మాక్‌కు అవినీతిలో పాత్ర ఉందని ఆరోపణలు రాకపోయినా అతడికీ ఉద్వాసన చెప్పాలని ఒత్తిడి పెరుగుతోంది. ఐరోపా సమాఖ్య (ఈయూ)లో చేరాలనుకుంటున్న జెలెన్‌స్కీకి మొదటఅవినీతిని నిర్మూలించాలని ఈయూ షరతుపెడుతోంది. పూర్వాశ్రమంలో న్యాయవాది అయిన యెర్మాక్ 15 ఏళ్ల క్రితం టీవీ కార్యక్రమాల నిర్మాణంలో ప్రవేశించారు. అప్పట్లో టీవీ హాస్య నటుడిగా పేరున్న జెలెన్‌స్కీతో ఆయనకు సాన్నిహిత్యం ఏర్పడింది. జెలెన్‌స్కీ దేశాధ్యక్షుడైన తరవాత ఆయనకు కుడిభుజంగా వ్యవహరించసాగారు. ప్రధానమంత్రి, ఇతర మంత్రుల నియామకంలోనూ యెర్మాక్ పాత్ర ఉంది. రష్యాతో శాంతి కుదుర్చుకోవాలని అమెరికా నుంచి ఒత్తిడి పెరుగుతున్న వేళ యెర్మాక్ ఉదంతం జెలెన్ స్కీకి గుదిబండలా పరిణమిస్తోంది. రష్యా చమురు కొనుగోలుకు హంగరీకి మినహాయింపుబుడాపెస్ట్: రష్యా నుంచి చవకగా చమురు, సహజ వాయువు కొనడానికి హంగరీ ప్రధానమంత్రి విక్టర్ ఓర్బాన్ శుక్రవారం మాస్కోలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సమావేశమయ్యారు. రష్యా చమురు, గ్యాస్‌ను ఎవరూ కొనరాదంటూ ఆంక్షలు విధించిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అనుమతి తీసుకుని మరీ ఓర్బాన్ మాస్కో వెళ్లారు. నవంబరు నెలారంభంలో ఓర్బాన్ వాషింగ్టన్ వెళ్లి రష్యా చమురు దిగుమతికి ట్రంప్ నుంచి ఆమోదముద్ర వేయించుకున్నారు. రష్యా అందించే చవక ఇంధనం లేకపోతే తమ ఆర్థిక వ్యవస్థ దివాలా తీస్తుందని ఓర్బాన్ చెబుతున్నారు. 2027 చివరికల్లా రష్యా నుంచి శిలాజ ఇంధన కొనుగోళ్లను పూర్తిగా బంద్ చేయాలని ఐరోపా సమాఖ్య (ఈయూ) తీసుకున్న నిర్ణయాన్ని ఆయన వ్యతిరేకిస్తున్నారు. నాలుగేళ్ల క్రితం ఉక్రెయిన్ యుద్ధం మొదలైనప్పటి నుంచి ఈయూ నాయకులు మాస్కో వెళ్లడం బంద్ చేసినా, ఓర్బాన్ మాత్రం పుతిన్‌తో భేటీ అయ్యారు.

# సిరియాలో ఇజ్రాయెల్ దాడులు 13 మంది పౌరుల మృతి

దమాస్కస్: దక్షిణ సిరియాలో ఇజ్రాయెల్ దాడులు చేసింది. రాజధాని దమాస్కస్ శివార్లలోని ఓ గ్రామంలోకి ఇజ్రాయెలీ దళాలు ప్రవేశించి, 13 మంది పౌరులను కాల్చి చంపాయని సిరియా విదేశాంగ మంత్రిత్వశాఖ శుక్రవారం పేర్కొంది. ఇది దారుణమైన ఊచకోత అని మండిపడింది. మృతుల్లో మహిళలు, చిన్నారులు ఉన్నారని తెలిపింది. సిరియా అధికారిక వార్తాసంస్థ సానా ప్రకారం.. స్థానిక వ్యక్తులను నిర్బంధించాలన్న లక్ష్యంతో ఇజ్రాయెల్ బలగాలు బీట్ జిన్ అనే గ్రామంలోకి ప్రవేశించాయి. అడ్డుకోబోయిన గ్రామస్థులపై కాల్పులు జరిపాయి. ఈ కథనాన్ని ఇజ్రాయెల్ సైన్యం ఖండించింది. ''మా పౌరులను హతమార్చేందుకు జామా ఇస్లామియా అనే ఇస్లాం మత సంస్థకు చెందిన వ్యక్తులు కుట్ర పన్నుతున్నారన్న సమాచారంతో ఆ గ్రామంలోకి ప్రవేశించాం.

మాపై మిలిటెంట్లు కాల్పులు జరిపారు. దీంతో మా సైనికులకు గాయాలయ్యాయి. కాల్పులు జరపాల్సి వచ్చింది'' అని పేర్కొంది. తమ ఆపరేషన్ పూర్తయిందని, అనుమానితులందరినీ అదుపులోకి తీసుకున్నామని తెలిపింది. ''చనిపోయిన వారంతా సాధారణ పౌరులే. అందులో ఓ వ్యక్తికి నిన్ననే వివాహం జరిగింది'' అని ఏపీ వార్తాసంస్థకు స్థానిక గ్రామస్థుడు తెలిపారు.

# కట్నంతో వాణిజ్య లావాదేవీగా వివాహం

## తప్పు చేయకున్నా ప్రాణాలు పోవడం హేయం

దిల్లీ: ఎంతో పవిత్రమైన వివాహ వ్యవస్థ కాస్తా వరకట్న దురాచారం దృష్ట్యా వాణిజ్య లావాదేవీలా మారిపోయిందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. పరస్పర విశ్వాసం, సహవాసం, గౌరవాలపై నిర్మితమైన ఆదర్శమైన వ్యవస్థ ఇటీవలి కాలంలో ఇలా కావడం విచారకరమని జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్. ఆర్.మహదేవనల ధర్మాసనం పేర్కొంది. వివాహ బంధంలో అడుగిడిన నాలుగు నెలలకే భార్యకు విషమిచ్చి చంపిన భర్తకు ఓ హైకోర్టు మంజూరుచేసిన బెయిల్‌ను శుక్రవారం కొట్టివేస్తూ పలు వ్యాఖ్యలు చేసింది. భర్త విపరీత పోకడను, నేర తీవ్రతను, బాధితురాలి మరణ వాంగ్మూలాన్ని హైకోర్టు పరిగణించినట్లు లేదని ఆక్షేపించింది. ''వరకట్న చావు అనేది ఒక వ్యక్తిపై మాత్రమే కాకుండా యావత్ సమాజంపై జరిగిన నేరం. బహుమతులు, స్వచ్ఛంద కానుకల పేరుతో ఇచ్చే కట్నం సామాజిక హోదాను ప్రదర్శించుకునే ప్రయత్నం.. వస్తు వ్యామోహాన్ని తృప్తిపరిచే తాపత్రయం. వరకట్నం సాంఘిక దురాచారం. ఇది వివాహ పవిత్రతను భ్రష్టుపట్టిస్తోంది. మహిళల్ని అణచివేతకు గురిచేస్తోంది. అది మరింత క్రూరంగా మారినప్పుడు నవ వధువు అకాల మరణానికి కారణమవుతుంది. ఇది వ్యక్తిగత విషాదమే కాకుండా సమాజ ఉమ్మడి అంతరాత్మకు అవమానం. ఎలాంటి తప్పు చేయకపోయినా ఇతరుల గొంతెమ్మ కోరికలు తీర్చలేని ఏకైక కారణంతో అత్తవారింట కోడలిజీవితం బలైపోతోంది. మానవ గౌరవ మూలాలపై ఇది హేయమైన నేరం. సమానత్వంతో, గౌరవప్రదమైన జీవనాన్ని గడిపేందుకు రాజ్యాంగంలో 14, 21 అధికరణలు ఇస్తున్న హామీని ఇది తుంగలో తొక్కుతోంది. సమాజ కూర్పును క్షీణింపజేస్తోంది. నాగరిక సమాజ పునాదుల్ని బలహీనపరుస్తోంది. ఇలాంటివాటిని న్యాయ వ్యవస్థ ఉపేక్షించి వదిలేస్తే నేరాలు చేసేవారికి ధైర్యమిచ్చినట్లవుతుంది. న్యాయపాలనపై ప్రజా నమ్మకాన్ని సడలించినట్లవుతుంది. అందువల్ల చట్ట గౌరవాన్ని నిలబెట్టడానికి న్యాయవ్యవస్థ స్పందన దృఢంగా ఉండాలి. ఈ కేసులో న్యాయం చేయడమే కాకుండా వరకట్న దురాచార దురాగతాలను చట్టం, సమాజం భరించబోవని నిర్ద్వంద్వంగా సందేశం ఇవ్వాల్సిన అవసరం ఉంది. వరకట్న చావులు ఆందోళనకరంగా పెరుగుతున్న తరుణంలో న్యాయసమీక్ష కఠినంగా ఉండాలి. నిందితుడిని స్వేచ్ఛగా వదిలేస్తే 304బీ, 498ఏ సెక్షన్ల లక్ష్యమే నీరుగారిపోతుంది'' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.



# ఆ స్లీపర్ బస్సులు పక్కనపెట్టండి: రాష్ట్రాలకు మార్గదర్శకాలు జారీ



ఇటీవల దేశంలోని పలు ప్రాంతాల్లో వరుసగా జరుగుతున్న బస్సు ప్రమాదాలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రైవేటు బస్సుల్లో భద్రతపై జాతీయ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రభుత్వాలకు కీలక సూచనలు చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్లీపర్ బస్సుల ను పక్కన పెట్టేయాలని అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు మార్గదర్శకాలు జారీ చేసింది.దూర ప్రాంతాలకు వెళ్లే ప్రైవేటు స్లీపర్ బస్సుల్లో ఇటీవల ఘోర ప్రమాదాలు సంభవించడంతో అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, తనిఖీలు చేపట్టకపోవడం, అత్యవసర ద్వారాలను మూసేసి, అగ్నిప్రమాదం జరిగితే నియంత్రించే పరికరాలు లేకుండా, ఇష్టానుసారం బస్సులను మార్పులు చేర్పులు (ఆల్ట్రేషన్)తో నడపడం వంటి కారణాల వల్లే ఈ ప్రమాదాలు జరిగినట్లు నివేదికలు పేర్కొంటుండడంతో బస్సు ప్రయాణాలపై ప్రజల్లో ఆందోళన నెలకొంటుంది. కర్నూలు, సౌదీ బస్సు ప్రమాదాల నేపథ్యంలో ట్రావెల్స్ బస్సుల్లో ప్రయాణం ఎంతవరకు సురక్షితమనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి. దీంతో నిబంధనలు ఉల్లంఘించి, ప్రయాణికుల ప్రాణాలను పణంగా పెడుతున్న ట్రావెల్స్ సంస్థలపై అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పలువురు ఫిర్యాదు చేయడంతో మానవ హక్కుల కమిషన్ అన్ని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది.ప్రస్తుతం తిరుగుతున్న బస్సుల్లో 50 శాతం పైగా స్లీపర్ ఏసీ బస్సులే ఉంటున్నాయి. వీటి లోపల భాగం ఇరుగ్గా ఉంటోంది. అగ్ని ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే బయటకు వచ్చే అవకాశం తక్కువ.ప్రతి బస్సులోనూ అగ్ని ప్రమాదాలను నియంత్రించే రక్షణ వ్యవస్థ ఉండాలి. చాలా వాటిల్లో ఇలాంటివి ఉండటం లేదు.ట్రావెల్స్ సంస్థలు బస్సుల కండీషన్‌పై ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టకపోవడంఅత్యవసర ద్వారం ఉన్నచోట్ల కూడా సీట్లు ఏర్పాటు, అదనపు సీట్ల నిర్మాణంతో ప్రమాద సమయాల్లో ఇవి అంతగా ఉపయోగపడటం లేదు.స్లీపర్ బస్సుల అడుగు భాగంలో సరకు నిల్వకు ఏర్పాట్లు ఉంటాయి. వీటిలో అగ్ని ప్రమాదాలు జరిగితే నేరుగా ప్రయాణికులపై ప్రభావం చూపుతున్నాయి.

# దిత్వా'ఎఫెక్ట్..54 విమానాలు రద్దు

హైదరాబాద్: దిత్వా తుఫాన్ తమిళనాడులో బీభత్సం సృష్టిస్తోంది. రాష్ట్రంలో అనేక చోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. తుఫాన్ చెన్నై విమానాశ్రయం 54 విమానాలను రద్దు చేసింది. రాబోయే 48 గంటల్లో అత్యంత భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉన్న నేపథ్యంలో రద్దుచేశారు. ఇక తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో స్కూళ్లు, కాలేజీలు మూసేశారు.ఇక శ్రీలంకలో దిత్వా తుఫాన్ బీభత్సం సృష్టించింది. భారీ వరదలు, కొండచరియలు విరిగిపడడంతో ఇప్పటికే 69 మంది చనిపోయారు. మరో 34 మంది ఆచూకీ గల్లంతైంది.

## సంపాదకీయం

# ఎస్ఐఆర్ పై నిరాసనలు

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న విధానాలపై తీవ్ర అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయి. ఈమేరకు దాఖలైన పిటీషన్లపై రెండు రోజులపాటు సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ నిర్వహించి తదుపరి విచారణ డిసెంబర్ 2కు వాయిదా వేసింది. బీహార్ రాష్ట్రంలో ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత ఇప్పుడు 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సవరణ నిర్వహిస్తున్నారు. ఎన్నికల నిర్వహణ పేరుతో చట్టసభల విధులను ఎన్నికల కమిషన్ తనకు తాను చేపట్టినట్టుగా ఈ కసరత్తు సాగుతోందని, రాజ్యాంగ పరిమితులను దాటి నిర్హేతుకమైన నిబంధనలతో పౌరులపై తీవ్ర భారాన్ని ఎన్నికల కమిషన్ మోపుతోందన్న అభ్యంతరాలు తలెత్తుతున్నాయి. ఓటర్ల అర్హతను నిర్ణయించడానికి 11 పత్రాలు సమర్పించాలని ఎన్నికల కమిషన్ నిబంధన విధించింది. ఏ చట్ట ప్రకారం ఆ నిబంధన విధించారని పిటిషనర్లు నిలదీస్తున్నారు. అటువంటి చట్టాన్ని పార్లమెంట్, లేదా అసెంబ్లీలు మాత్రమే చేయాలని, వాటికి అతీతంగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందని విమర్శిస్తున్నారు. ఈ ప్రక్రియ ఫోటో ధ్రువీకరణ కోసం కాకుండా పౌరసత్వ తనిఖీ కోసం చేపట్టినట్టు కనిపిస్తోందని ఆక్షేపిస్తున్నారు. బూత్‌స్థాయి అధికారులుగా ఉపాధ్యాయులను నియమిస్తున్నారు. వారి ద్వారానే పౌరసత్వాన్ని నిర్ధారించడం, ఆ తరువాత ఓటరుగా చేర్చాలో లేదో ఈ విధంగా పౌరసత్వాన్ని నిర్ధారించే హక్కు, లేదా రాజ్యాంగపరమైన విధి బూత్‌లెవెల్ ఆఫీసర్లుకు కట్టబెట్టడం తీవ్ర చర్చనీయాంశంగా సాగుతోంది. మరోవైపు గత ఓటర్ల జాబితాలతో ఇప్పటి నమోదు ఫారాలను పోల్చిచూస్తున్నారు. అప్పటి జాబితాల్లో ఓటరు ఏవైనా పొరపాట్లు చేస్తే ఆ కారణాలతో అతని సంతానానికి ఇప్పుడు ఓటు తిరస్కరించడం ఏమిటని పిటిషనర్లు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు పౌరసత్వానికి ఆధార్‌కార్డు మాత్రమే ప్రామాణికం కాదని సుప్రీం కోర్టు స్పష్టం చేయడం కూడా సమస్యగా మారింది. చొరబాటుదారులు కానీ, ఇక్కడ పనిచేస్తున్న విదేశీయులు కానీ రేషన్ కోసం ఆధార్ కార్డు సంపాదిస్తే వారు మన పౌరులేనని ధ్రువీకరించాలా అని సుప్రీం కోర్టు ప్రశ్నించడం సమంజమే. కానీ చాలా ప్రాంతాల్లో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆధార్ కార్డు ఒక్కటే ప్రామాణికంగా ఓటర్లు భావిస్తుంటారు. వారు తమ పౌరసత్వాన్ని నిరూపించుకునే మరే అధికారిక పత్రాలు వారి వద్ద ఉండవు. చాలామంది నిరక్షరాస్యులు కావడంతో ఈ నిబంధనలు వారికి తెలియడం లేదు. ఇవన్నీ క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాల తయారీకి ప్రతిబంధకాలవుతున్నాయి. ఓటరు నమోదు ఫారం 6 లో పేర్కొన్న వివరాలు సరైనవో, కావో నిర్ధారించుకునే అధికారం ఇసికి ఉందని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. కానీ ఆ నిర్ధారణే సరిగ్గా జరగడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. బీహార్‌లో ఏ విధంగా అనేక లోపాలతో ఈ ప్రక్రియ సాగిందో ఇప్పుడు మిగతా రాష్ట్రాల్లోనే అదే తీరులో సాగుతుండటం గమనార్హం. ఈ ప్రక్రియ ఫోటో ధ్రువీకరణ కోసం కాకుండా పౌరసత్వ తనిఖీ కోసం చేపట్టినట్టు కనిపిస్తోందని ఆక్షేపిస్తున్నారు. బూత్‌స్థాయి అధికారులుగా ఉపాధ్యాయులను నియమిస్తున్నారు. వారి ద్వారానే పౌరసత్వాన్ని నిర్ధారించడం, ఆ తరువాత ఓటరుగా చేర్చాలో లేదో ఈ విధంగా పౌరసత్వాన్ని నిర్ధారించే హక్కు, లేదా రాజ్యాంగపరమైన విధి బూత్‌లెవెల్ ఆఫీసర్లుకు కట్టబెట్టడం తీవ్ర చర్చనీయాంశంగా సాగుతోంది. మరోవైపు గత ఓటర్ల జాబితాలతో ఇప్పటి నమోదు ఫారాలను పోల్చిచూస్తున్నారు. అప్పటి జాబితాల్లో ఓటరు ఏవైనా పొరపాట్లు చేస్తే ఆ కారణాలతో అతని సంతానానికి ఇప్పుడు ఓటు తిరస్కరించడం ఏమిటని పిటిషనర్లు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు పౌరసత్వానికి ఆధార్‌కార్డు మాత్రమే ప్రామాణికం కాదని సుప్రీం కోర్టు స్పష్టం చేయడం కూడా సమస్యగా మారింది. చొరబాటుదారులు కానీ, ఇక్కడ పనిచేస్తున్న విదేశీయులు కానీ రేషన్ కోసం ఆధార్ కార్డు సంపాదిస్తే వారు మన పౌరులేనని ధ్రువీకరించాలా అని సుప్రీం కోర్టు ప్రశ్నించడం సమంజమే. కానీ చాలా ప్రాంతాల్లో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆధార్ కార్డు ఒక్కటే ప్రామాణికంగా ఓటర్లు భావిస్తుంటారు. వారు తమ పౌరసత్వాన్ని నిరూపించుకునే మరే అధికారిక పత్రాలు వారి వద్ద ఉండవు. చాలామంది నిరక్షరాస్యులు కావడంతో ఈ నిబంధనలు వారికి తెలియడం లేదు. ఇవన్నీ క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితాల తయారీకి ప్రతిబంధకాలవుతున్నాయి. ఓటరు నమోదు ఫారం 6 లో పేర్కొన్న వివరాలు సరైనవో, కావో నిర్ధారించుకునే అధికారం ఇసికి ఉందని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. కానీ ఆ నిర్ధారణే సరిగ్గా జరగడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయి. బ్లాక్ లెవెల్ ఆఫీసర్లు (బిఎల్ఒ) అందజేసిన ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లు నింపిన తరువాత ఆ వివరాలను 2002 2005 ఓటర్ల జాబితాలతో పోల్చిచూడడంలోనే చిక్కులు ఏర్పడుతున్నాయి. బీహార్ డేటా అక్కడి ఎన్నికల ఫలితాలను నాటకీయంగా మార్చలేకపోయినప్పటికీ ఓటర్ల లింగ నిష్పత్తిలో గణనీయమైన తగ్గుదల చూపింది. నిజమైన ఓటర్లు ఎన్యూమరేషన్ ఫారాల కోసం పెనుగులాడుతూనే ఉన్నారు. ఓటర్ల వివరాల నమోదుకు డాక్యుమెంటేషన్ ఈ 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో వచ్చే నెలలోగా పూర్తి చేయవలసి ఉంది. ఎన్నికల కమిషన్ చేయవలసిన ఈ బాధ్యతలన్నీ పౌరులపైనే నెట్టేయడం విమర్శలకు దారి తీస్తోంది. ఈ పరిస్థితి వల్ల చివరకు ఓటరు ప్రధాన హక్కులను తొలగించడమే అవుతుంది. ముఖ్యంగా వివాహితులైన మహిళలకు, వలసదారులకు ఇది అగ్నిపరీక్షే. స్థానిక నివాసిని గుర్తించడంలో కఠినంగా నిబంధనలు అమలు చేయాల్సిందేనని కోర్టు కూడా స్పష్టం చేయడంతో గుర్తింపు సమస్య జటిలంగా మారింది. దీన్ని గమనించి నిజమైన ఓటర్లను రక్షించే బాధ్యత పార్టీల ప్రతినిధులపైన, అధికారిక వాలంటీర్లపైన ఉందని కోర్టు సూచించింది. అసలు ఎన్యూమరేషన్ విధానం రాజ్యాంగ సమ్మతి పొందిందా లేదా? సవరించిన జాబితాల్లో తప్పులు సవరించారా లేక అలాగే కొనసాగుతున్నాయా అన్నది కోర్టు వరకు రావడం లేదు.

అలాగే ఎన్నికల కమిషన్ కూడా పట్టించుకోవడం లేదు. ఎన్నికల కమిషన్ సహనంతో ఇంటింటికీ వెళ్లి పరిశీలించే పకడ్బందీ విధానం అనుసరిస్తే కానీ పొరపాట్లు తొలగిపోవు. అలా చేస్తేనే సార్వత్రిక వయోజన ఓటు హక్కును కాపాడగలుగుతారు. అంతేకాకుండా సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నకిలీ ఓటర్లను కూడా గుర్తించవచ్చు. ఈ విధంగా ఓటర్ల ప్రాథమిక హక్కును కాపాడడానికి బదులు ఓటర్ల జాబితాలను శుద్ధి చేయడమే ప్రధాన బాధ్యతగా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోంది. 'సర్' ప్రక్రియ విస్తరిస్తున్న కొద్దీ విధానపరమైన పర్యవేక్షణకు మించి కోర్టు ఈ ప్రక్రియ రాజ్యాంగ బద్ధత పునాదులను పరిశీలించడం చాలా ముఖ్యం. అదే విధంగా గత కొన్నేళ్లుగా తాము ఓటర్ల జాబితాల్లోనే ఉన్నామని ఓటర్లే స్వయంగా నిరూపించుకోవాలన్న నిబంధన అనుసరించకుండా ఎన్నికల కమిషనే ఆ బాధ్యతను మళ్లీ తీసుకునేలా సుప్రీం కోర్టు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలి.

# విటీ లీక్స్ ట్రంప్ దిగజారుడు!

మరో మూడు నెలలు గడిస్తే ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ఐదవ సంవత్సరంలో ప్రవేశిస్తుంది. అమెరికా,దానితో చేతులు కలిపిన ఇతర నాటో దేశాలు అనుసరిస్తున్న వైఖరి వలన ఉక్రేనియన్లు ఇప్పటికే ఎన్నో ఇబ్బందులు పడ్డారు. రానున్న రోజుల్లో మరింతగా అక్కడి పరిస్థితి దిగజారటం తప్ప మెరుగయ్యే అవకాశాలు కనిపించటం లేదు. అమెరికా ముందుకు తెస్తున్న శాంతి చర్చల అజెండాను ఎవరూ అంగీకరించటం లేదు. ఎందుకంటే ట్రంప్ ఒక వ్యాపారిగా అమెరికా ప్రయోజనాలను చూస్తున్నాడు తప్ప పరిష్కారానికి పని చేయటం లేదు. ఇదిలా ఉండగా ట్రంప్ దూత స్టీవ్ విట్‌కాఫ్ అక్టోబరు 14వ తేదీన రష్యన్ ప్రతినిధులతో జరిపిన సంభాషణను లీక్ చేశారు. ట్రంప్ ఆగ్రహానికి గురైన బ్లూమ్‌బెర్గ్ దాన్ని ప్రచురించింది. ఈ ఉదంతాన్ని "విటీ" లీక్స్‌గా వర్ణిస్తున్నారు. ట్రంప్‌ను వ్యతిరేకించే వారి హస్తం దీని వెనుక ఉందని వేరే చెప్పనవసరం లేదు. ఎవరు అన్నది తేలక ట్రంప్ యంత్రాంగం కాళ్ల తొక్కుకుంటున్నది. చర్చలను వ్యతిరేకించే వారెవరో ఈ పనిచేశారు. సంభాషణలను ఎవరో వింటున్నారు, ఎవరో బయటపెడుతున్నారు, మేమైతే కాదు అని రష్యా ప్రతినిధులు స్పష్టం చేశారు. సాధారణంగా గూఢచార సంస్థలు ఇలాంటి ఫోన్ కాల్స్‌ను వింటుం టాయి, అవసరాన్నిబట్టి సంభాషణలను లీక్ చేస్తాయి. శాంతి ప్రతిపాదనలపట్ల సుముఖంగా లేని ఉక్రెయిన్ కూడా ఈ పని చేసి ఉండవచ్చని కూడా ఊహాగానాలు సాగుతున్నాయి. గాజా ఒప్పందంగురించి ట్రంప్‌ను పొగడాలని, అలాగే ఉక్రెయిన్ నేత జెలెన్స్కీ అమెరికాకు శాంతి ప్రతిపాదనతో వచ్చినపుడు తమ ట్రంప్‌ను పొగడ్తలతో ముంచెత్తేట్లుగా పుతిన్‌కు నచ్చ చెప్పాలని విట్‌కాఫ్ కోరినట్లు దానిలో ఉంది. దాన్లో తప్పే ముంది ఎదుటివారిని ఉబ్బించాలంటే అదొక ఉత్తమశ్రేణి ప్రక్రియ అని ట్రంప్ కుమారుడు సమర్థించాడు. పొగడ్తల కోసం ట్రంప్ ఎంతకైనా దిగజారతాడన్నది ఈ ఉదంతం వెల్లడించింది. బయటకు వచ్చిన సంభాషణ అంశాలపై అధ్యక్ష భవనం మౌనందాల్చింది. ప్రతిపాదనలన్నీ రష్యాకు అనుకూలంగా ఉన్నాయని, విట్‌కాఫ్ నమ్మదగిన వ్యక్తికాదు, చర్చలకు అతగాడు నాయకత్వం వహించటాన్ని అంగీక రించం, రష్యాకు అమ్ముడు పోయిన ఏజెంట్, అతడిని పదవి నుంచి తొలగించా లంటూ రిపబ్లికన్ ఎంపీలు ధ్వజమెత్తారు. అసలే తమను పక్కన పెడుతున్నాడని ట్రంప్ మీద గుర్రుగా ఉన్న ఐరోపా దేశాల్లో ట్రంప్ ప్రతిపాదనలు, తీరు ఆగ్రహాన్ని కలిగించాయి. అవి రష్యాకు లొంగిపోవటం తప్ప వేరు కాదని మండిపడుతున్నాయి. ప్రస్తుతం ఐరోపా దేశాల్లో ఉన్న రష్యా ఆస్తులను స్తంభింప చేశారు. వాటిని అమ్మి ఉక్రెయిన్ పునరుద్ధరణకు ఖర్చు చేయాలన్న ప్రతిపాదన ఉంది. వాటి నుంచి వంద బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తే ఐరోపా దేశాలు మరోవంద బిలియన్ డాలర్లు సమకూర్చాలని, ఈ మొత్తం వ్యవహారాన్ని అమెరికా పర్యవేక్షించాలని, వచ్చే లాభంలో సగం అమెరికాకు చెందేట్లు ప్రతిపాదన ఉంది. రష్యా ఆస్తులను అమెరికా కొట్టేయటం, లాభపడటం తప్ప తమకు ఒరిగేదేముందంటూ ఐరోపా ధనిక దేశాలు గట్టిగా వ్యతిరేకించటంతో 28అంశాల నుంచి తొలగించారని చెబుతున్నారు. ట్రంప్ అల్లుడు జారెడ్ కుషనర్, విట్‌కాఫ్ కలసి రూపొందించిన ఈ అంశాలను 19కి కుదించారు. చర్చల గురించి అమెరికా, ఉక్రెయిన్ ఆశాభావం వెల్లడిస్తున్నప్పటికీ రష్యా వైపు నుంచి ఎలాంటి సానుకూల స్పందన లేదు. మీడియాలో వచ్చిన వార్తల ప్రకారం ప్రస్తుతం రష్యా ఆధీనంలో ఉన్న డాన్‌బాస్ ఇతర ప్రాంతాలన్నింటినీ ఉక్రెయిన్ వదులుకోవాల్సి ఉంటుంది. నాటోలో సభ్యత్వం పొందేందుకు అవకాశం లేదు. ఉక్రెయిన్ భద్రతకు అమెరికా హామీగా ఉంటుంది, అయితే అందుకయ్యే ఖర్చును ఉక్రెయిన్ భరించాలి. ఇరుగుపొరుగు దేశాల మీద రష్యా సైనిక చర్యలకు పూనుకోకూడదు. ఉక్రెయిన్ మిలిటరీపై పరిమితి విధించాలి. లక్షకంటే ఎక్కువ ఉండకూడదని రష్యా చెబుతున్నట్లు, ఆరు లక్షలని అమెరికా, కాదు ఎనిమిది లక్షలని ఉక్రెయిన్, ఐరోపా దేశాలు చెబుతున్నట్లు వార్తలు వచ్చాయి. సంప్రదింపుల నుంచి తమను మినహాయిస్తున్నట్లు భావిస్తున్న ఐరోపా ఈ3 దేశాలుగా పిలుస్తున్న బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ ఒప్పందాన్ని వ్యతిరేకిస్తున్నాయి. నాటోలో చేరే స్వేచ్ఛఉక్రెయిన్‌కు ఉండాలని చెబుతున్నాయి. ఒప్పందానికి పుతిన్ సిద్ధంగా ఉన్నారా లేదా అన్నది సహజంగానే తలెత్తే ప్రశ్న. మిలిటరీ చర్యను కొనసాగించటం పుతిన్‌కూ ఇబ్బందే కనుక తమకు అనుకూలంగా ఉండే ఒప్పందాన్ని అంగీకరిస్తాడని వేరే చెప్పనవసరం లేదు. రష్యాకు అనుకూల అంశాలను పశ్చిమదేశాలు ఎలాగూ అంగీకరించవు గనుక తానెందుకు ముందుగా బయటపడాలని భావిస్తున్నట్లు కనిపిస్తున్నది. ఉక్రెయిన్ సంక్షోభంలో పూర్తిగా దిగిన రష్యాకు కొత్తగా వేసే చలేమీ లేదు. గౌరవప్రదంగా ఎలా బయట పడాలన్నదే అమెరికా, ఐరోపా ముందున్న సమస్య. వర్తమానంలో ఇలాంటి విపత్కర పరిస్థితిలో సామ్రాజ్యవాద దేశాలు ఏ అంశంలోనూ ఇరుక్కోలేదంటే అతిశయోక్తి కాదు!

# రెండేళ్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వ సాఫల్య వైఫల్యాలు



తెలంగాణ రాష్ట్ర రాజకీయం 2023 ఎన్నికలతో మరో మలుపు తిరిగింది. దశాబ్దకాలం ఒక్క పార్టీ ఆధిపత్యాన్ని ముగిస్తూ, 'ప్రజల పాలన%–%ప్రజలతోనే' అని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్త శకానికి శ్రీకారం చుట్టింది. ఎన్నికల వేళ వెలువరించిన ఆరు ముఖ్య హామీలు, రాష్ట్ర పరిపాలనపై "పూర్తి పారదర్శకత" వాగ్దానం, పాత అవినీతి వ్యవస్థలను కూల్చి కొత్త పరిపాలనా సంస్కృతి నెలకొల్పుతామన్న సంకల్పంఈ అన్నింటి మధ్య ప్రజల్లో అపారమైన ఆశలు పెరిగాయి. రెండు సంవత్సరాలు గడిచిన ఈ సమయంలో ప్రభుత్వం వాగ్దానాలు ఎంతవరకు నెరవేర్చింది, ప్రజల జీవన ప్రమాణాల్లో ఎలాంటి మార్పులు చోటు చేసుకున్నాయి, ఆర్థిక వ్యవస్థ ఎంతవరకు నిలబడింది, పరిపాలనా యంత్రాంగం ప్రభుత్వ దిశకు ఎంతవరకు అనుగుణంగా నడిచింది, మంత్రివర్గం%–%అధికార యంత్రాంగం మధ్య సంబంధాలు ఎలా ఉన్నాయి, రాజకీయ వాతావరణం ప్రభుత్వం పనితీరుకు ఎలా ప్రభావం చూపింది అనే ప్రశ్నలు ఇప్పుడు రాష్ట్ర ప్రజా చర్చల కేంద్రంగా మారాయి. వాస్తవానికి 2023 డిసెంబర్‌లో తెలంగాణ ప్రజలు రాజకీయ మార్పు కోసం కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించగా, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం ఆశలు%–%ఆకాంక్షల తుఫానులో అధికార బాధ్యతలు చేపట్టింది. పది ఏళ్ల తర్వాత మారిన పాలన తీరు ఎలా ఉంటుందన్న ఉత్కంఠ, అమలు చేయవలసిన హామీల భారంతో మొదటి రోజే ప్రభుత్వం తన వేగాన్ని ప్రదర్శించాల్సిన అవసరం వచ్చింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు సేవలను అమలు చేయడం ప్రజల్లో విస్తృత స్పందనను తెచ్చింది. ఒకేసారి మహిళా భద్రత, ఆర్థిక స్వయం శక్తి, వృత్తి%–%విద్యావకాశాలపై ఈ పథకం ప్రభావం గురించి రాష్ట్రవ్యాప్తంగా చర్చ మొదలైంది. రాబోయే నెలల్లో ఈ పథకాన్ని మరింత మెరుగుపరచేందుకు చర్యలు చేపట్టామని ప్రభుత్వం ప్రకటించినా, రవాణా సంస్థలపై పెరిగిన ఆర్థిక భారం బడ్జెట్‌పై ఒత్తిడిని ఉంచింది. ఇదే సమయంలో ఆరోగ్య రంగంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని పెంచడం వలన వైద్య సేవలు మరింత అందుబాటులోకి వచ్చాయని ప్రజా వర్గాలు అనుకున్నా, కార్పొరేట్ హాస్పిటళ్ల వాటా పెరిగి ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి వేగం తగ్గిందని నిపుణులు పేర్కొన్నారు. వైద్య సిబ్బంది కొరత, పరికరాల నిర్వహణ సమస్యలు, దూర ప్రాంతాల్లో వైద్య సేవల లోపం ఇంకా సవాలుగా మిగిలాయి. రైతుల విషయంలో ప్రభుత్వం వ్యవసాయ రుణ మాఫీని అమలు చేస్తామని పునరుద్ఘాటించి, దశలవారీగా చర్యలు ప్రారంభించినా, మొత్తం రుణభారం, వడ్డీ పెరుగుదల, మార్కెట్ ధరల్లో అనిశ్చితి, ఇనుమడించిన వర్షాభావం వంటి అంశాలు రైతు సంక్షోభాన్ని పూర్తిగా తగ్గించలేదు. కొనుగోలు కేంద్రాల వద్ద గందరగోళం, చెల్లింపుల ఆలస్యం, ధాన్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలించే విధానాలపై ప్రభుత్వం%–%రైతుల మధ్య పలు సందర్భాల్లో ఉద్రిక్తత ఏర్పడింది. విద్యా రంగంలో పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారింది. పలు పాలనా నిర్ణయాలు ఆలస్యం కావడం, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో వేల కోట్ల బకాయిలు పేరుకుపోవడం, ప్రైవేట్ కాలేజీల్లో అకాడమిక్ కార్యకలాపాల నిలుపు, విద్యార్థుల నిరసనలు విద్యా వాతావరణాన్ని అస్థిరం చేశాయి. ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా సిబ్బంది కొరత, మౌలిక వసతుల ఆలస్యం, ఉన్నత విద్యాసంస్థల్లో ఉద్యోగాల స్తోమత లేకపోవడం వల్ల యువతలో నిరాశ పెరిగింది. ఉద్యోగాల విషయంలో ప్రభుత్వం పలు నోటిఫికేషన్లు విడుదల చేసినప్పటికీ, గ్రూప్ పరీక్షల పునరావృత సమస్యలు, ప్రశ్నాపత్రాల లీకులు, కోర్టు కేసులు, ఎంపిక ప్రక్రియల ఆలస్యం వల్ల నిరుద్యోగ యువతలో అసంతృప్తి మరింత గాఢమైంది. నిరుద్యోగ భృతిపై ఎన్నికల హామీ ఇప్పటికీ అమలు దిశలో స్పష్టతను సాధించక పోవడం కూడా ప్రభుత్వంపై విమర్శలకు కారణమైంది. ఆర్థిక రంగంలో పూర్వ ప్రభుత్వపు భారీ అప్పులు, పెద్ద ప్రాజెక్టుల నిర్వహణ భారం, కొత్త సంక్షేమ పథకాల ఖర్చులు, కౌలు రైతులకు మద్దతు చర్యలు రాష్ట్రానికి భారంగా మారాయి. ఆదాయ వనరులు పెంచడంలో ప్రభుత్వం కలిగి ఉన్న ప్రణాళికలు స్పష్టంగా ప్రకటించక పోవడం వల్ల ఆర్థిక స్థితిపై ప్రతిపక్ష విమర్శలు ఉధృతమయ్యాయి. పాలనా వ్యవస్థలో అధికారులు%–%మంత్రుల మధ్య సమన్వయం లోపించడం, ఫైళ్ల నిల్వ, అనేక విభాగాల్లో నిర్ణయాల ఆలస్యం, అకస్మాత్తుగా తీసుకునే ప్రకటనలు, అమలులో కనబడే వ్యవస్థ లోపాలు ప్రభుత్వంపై ప్రత్యేక దృష్టి ఆకర్షించాయి. ముఖ్యంగా అవినీతి ఆరోపణలపై ప్రభుత్వం పదేపదే స్పందించినా, వివిధ శాఖల్లో నియామకాలు%–%టెండర్లపై వస్తున్న విమర్శలు అధికార ప్రతిష్ఠను దెబ్బతీసాయి. భద్రతా వ్యవస్థ, శాంతిభద్రతల నిర్వహణలో పోలీసులు నిష్పక్షపాత ధోరణిని కోల్పోయారని ప్రతిపక్షం తరచూ విమర్శించింది. మత%–%జాతి ఆధారిత ఉద్రిక్తతలు పెరిగాయని కొందరు విశ్లేషకుల అభిప్రాయం. పట్టణాభివృద్ధి, ట్రాఫిక్ నిర్వహణ, నీటి సరఫరా, మురుగు వ్యవస్థల సంస్కరణలపై దిశా నిర్దేశం లేకపోవడం కూడా హైదరాబాద్ వంటి నగరాల్లో ప్రజలను ఇబ్బందుల్లో ఉంచింది. అదే సమయంలో ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాలు ప్రశంసలు పొందాయి. పల్లె పట్టణాల్లో అభివృద్ధి పనులకు అనేక నిధులు కేటాయించడం, పాడి పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేసే చర్యలు, డిజిటల్ సేవల విస్తరణ, యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక యూనివర్సిటీలు వంటి నిర్ణయాలు ప్రభుత్వానికి పాజిటివ్‌గా మారాయి. ముఖ్యంగా సంక్షేమం అభివృద్ధి అనే ద్వంద్వ ధోరణిలో ప్రభుత్వం తన గుర్తింపును నెలకొల్పేందుకు చేసిన ప్రయత్నాలు కనిపించాయి. మొత్తంగా రెండు సంవత్సరాల పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి స్పష్టమైన విజయాలు, ప్రాముఖ్యమైన లోపాలు రెండూ కలిసిన మిశ్రమ పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలు అమలు దశకు చేరక పోవడం వల్ల ప్రజలలో ఆశావహ భావనతో పాటు ఆందోళన కూడా పెరిగింది. పరిపాలనా శైలి, ఆర్థిక నిర్వహణ, వ్యవసాయ%–%విద్యా%–%ఉద్యోగ వ్యవస్థల సంస్కరణ, నగరాభివృద్ధిఇవన్నీ రాబోయే సంవత్సరంలో ఈ ప్రభుత్వానికి ప్రధాన పరీక్షలు. ప్రజల అంచనాలు మరింత పెరిగిన తరుణంలో ప్రభుత్వం తన పనితీరును బలోపేతం చేసుకోవాల్సిన అవసరం అత్యవసరమైంది.

రెండేళ్ల పాలన రాష్ట్రానికి దిశా నిర్దేశం చేసినా, ఆ దిశలో సుస్థిరమైన అడుగులు వేయాల్సిన బాధ్యత మాత్రం ఇప్పుడు మరింత భారంగా అధికారంపై నిలిచింది.



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## రసాయన ఆయుధాలు జీవ వైవిధ్య వినాశనాలు

మొదటి ప్రపంచ యుద్ధంలో విచక్షణారహితంగా వినియోగించిన రసాయన ఆయుధాల విధ్వంసం కారణంగా లక్షకు పైగా మరణాలు, మిలియన్ల ప్రజలు గాయపడడం జరిగింది. ఇలాంటి రసాయన ఆయుధాల వినియోగాన్ని పలు దేశాలు వ్యతిరేకించడంతో రెండవ ప్రపంచ యుద్ధంలో అతి పెద్ద ముప్పు తప్పినట్లు అయ్యింది. రసాయన ఆయుధాలు వ్యక్తులను, జీవులను గుర్తించవు. అన్ని జీవజాతులపై రసాయన ఆయుధాల దుష్ప్రభావం పడడం, వాతావరణ కాలుష్యం ఎక్కువ కాలం ప్రభావితం కావడం జరుగుతుంది. 1993లో జరిగిన రసాయన ఆయుధాల సదస్సు జరగడంతో 1997లో ఒక అంగీకారానికి రావడం, మానవాళి మనుగడ కోసం ఏక పక్షంగా రసాయన ఆయుధాల ఉపయోగాన్ని వ్యతిరేకించడం జరిగింది. నాటి నుంచి నేటి వరకు రసాయన ఆయుధాల వాడకాన్ని తగ్గించడం లేదా నిషేధించడం జరగడంతో ప్రస్తుత సంక్షోభాల్లో అపార ప్రాణనష్టం తప్పినట్లు అయ్యింది.

రసాయన యుద్ధ బాధితుల జ్ఞాపకార్థ దినం రసాయన ఆయుధాల వాడకంతో జరిగిన ప్రాణనష్టంతో పాటు జీవకోటి, పర్యావరణంపై దుష్ప్రభావం జరగడాన్ని గుర్తించిన అంతర్జాతీయ సమాజం ప్రతి ఏట 29 నవంబర్ రోజు "రసాయన ఆయుధ బాధితుల (లేదా మరణించిన వారి) జ్ఞాపకార్థ దినం (డే ఆఫ్ రిమంబ్రెన్స్ ఫర్ ఆల్ ది విక్టిమ్స్ ఆఫ్ కెమికల్ వార్‌ఫేర్)" పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచ శాంతి, భద్రత, అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు రసాయన ఆయుధాల వినియోగాన్ని నిషేధించడం, వాటి పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుంది. రసాయన ఆయుధాల దుష్ప్రభావాలను గమనించిన ఐరాస కూడా ఈ దినోత్సవాన్ని గుర్తించడం జరిగింది.

రసాయన ఆయుధాల వర్గీకరణ:

జీవ వ్యవస్థ పై రసాయన ఆయుధాల ప్రభావాన్ని ఆధారంగా చేసుకొని నర్వ్ ఏజెంట్లు, బ్లిస్టర్ ఏజెంట్లు, ఛోకింగ్ ఏజెంట్లు, బ్లడ్ ఏజెంట్లు లాంటివి ఉన్నాయి. అతి ముఖ్యమైన రసాయన ఆయుధాల్లో సరీన్, సోమన్, తబున్, మస్టర్డ్ గ్యాస్, లివిసైట్, నైట్రోజన్ మస్టర్డ్, ఫాస్‌జీన్, క్లోరిన్, హైడ్రోజన్ సైనైడ్, సయనొజన్ క్లోరైడ్, అడమ్‌సైడ్ లాంటి అనేక రసాయనాలు వస్తాయి. విచక్షణాజ్ఞానం లేని రసాయన ఆయుధాలు మానవాళి సమూల వినాశనానికి హేతువులుగా మారుతున్న తరుణంలో వాటి వినియోగాన్ని నిషేధించడంతో పాటు పక్కాగా అమలు చేయడం మన కనీస కర్తవ్యం అని తెలుసుకుందాం. సంక్షోభాలకు చోటులేని ప్రపంచాన్ని నిర్మించడంతో పాటు పలు సంక్షోభాల్లో రసాయన ఆయుధాలను వాడటం నేరమని నియమాలు పెడదాం.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# భారతీయ ఒక రూపాయి నోటు చరిత్ర

భారత దేశంలో ఒక్క రూపాయి నోటు ముద్రణ ఎప్పుడు జరిగిందో తెలుసా? వందేళ్ల క్రితం బ్రిటిష్ ఇండియాలో మొదటిసారి రూపాయి నోటును ప్రవేశపెట్టారు. నవంబర్ 30, 1917న తొలి రూపాయి నోటును బ్రిటిష్ పాలకులు విడుదల చేశారని రికార్డులు చెబుతున్నాయి. 1917 నుంచి 2017 మధ్య 125 రకాల విభిన్న నోట్లను ప్రాచుర్యంలోకి వచ్చాయి. దీని డిజైన్‌ను కూడా 28సార్లు మార్చారు. సంస్కృత పదమైన రూప్యకం నుండి రూపాయి వచ్చింది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో రూపాయిని రూపాయి, రూపీ, రుపయ్యా అని పలుకుతారు. అస్సామీ, బెంగాలీ భాషల్లో మాత్రం రూపాయిని టాకా అని పిలుస్తారు. రూపాయికి వంద పైసలు. బ్రిటిషు వారి కాలంలో రూపాయికి 16 అణాలు. 1957లో రూపాయికి 100 పైసలుగా నిర్ధారించి, ఈ పైసలను నయా (హిందీలో "కొత్త") పైసలుగా పిలిచారు. భారతీయ కరెన్సీలో తొలిసారిగా వచ్చిన నోటు ఇదే. ఇంగ్లాండ్‌లో ఈ నోటును తొలిసారిగా ముద్రించారు. వాస్తవానికి1877లో షిర్కార్ పేరిట కశ్మీర్లో రూపాయి నోటు జారీ చేశారు. తొట్ట తొలి రూపాయి నోటును 30 /11 / 1917న మార్కెట్లోకి ప్రవేశపెట్టారు. దానిపై "%× జూతీశీఎఱంవ్ శీ జుఖుఎ%" అని రాశారు. అప్పటి బ్రిటిష్ పాలకుడు ఐదో కింగ్ జార్జ్ ఫొటో నోటుపై ఒక వైపున ఉండేది. తొలి రూపాయి నోటుపై ఎంఎంఎస్ గుబ్బే, ఏసీ మాక్‌వాట్టర్స్, హెచ్ డెన్నింగ్ అనే ముగ్గురు బ్రిటన్ ఆర్థిక కార్యదర్శుల సంతకాలు ఉండేవి. తెలుగు, ఉర్దూ సహా మొత్తం 8 భాషల్లో 'ఒక రూపాయి' అని నోటుకు మరోవైపు ముద్రించేవారు. నిజాం రాజ్యంలో 1919లో రూపాయి నోటును విడుదల చేశారు. తర్వాత 1943, 1946 లోనూ వీటిని నైజాం మార్కెట్లో ప్రవేశపెట్టారు. స్వాతంత్ర్యం తర్వాత తొలి రూపాయి నోటును 1948లో జారీ చేశారు. దానిపై మలయాళం మినహా 8 భారతీయ భాషల్లో వన్ రూపీ అని రాశారు. ఈ నోటు పరిమాణం, రంగు కూడా అంతకు ముందు నోట్ల కంటే విభిన్నంగా ఉండేవి. 1956లో కేరళ రాష్ట్రం ఏర్పాటయ్యాక రూపాయి నోటు మీద మలయాళం భాషను కూడా చేర్చారు. 1948 నుంచి 60 రకాల రూపాయి నోట్లు, వేర్వేరు సీరియల్ నంబర్లతో దర్శనం ఇచ్చాయి. 1949 వరకూ పాకిస్థాన్‌లోనూ రూపాయి నోటు చలామణిలో ఉండేది. నాటి ఆర్థిక కార్యదర్శి కేఆర్కే మీనన్ సంతకం చేసిన ఈ నోటు మీద బ్లాక్ ప్రింట్ వేసి పాక్‌లో చలామణి చేసేవారు. తర్వాత 1949లో వీటిని రద్దు చేశారు. 1949లో కొత్త డిజైన్ ప్రవేశపెట్టారు. దీనిపై అశోకుడి సార్‌నాథ్ స్తూపంపై ఉన్న నాలుగు సింహాల గుర్తును ముద్రించారు. దీన్నే మరుసటి ఏడాది భారత అధికారిక చిహ్నంగా ప్రకటించారు. 1969లో గాంధీ స్మారకంగా రూపాయి నోటు మీద ఆయన చిత్రాన్ని ఉంచారు. 1970 వరకూ భారత కరెన్సీని దుబాయ్, బహ్రెయిన్, మస్కట్, ఒమన్ లాంటి పర్షియన్, గల్ఫ్ దేశాల్లో ఉపయోగించేవారు. భారతదేశంలో అధికారక మారక ద్రవ్యంగా ఉపయోగించే వివిధ ద్రవ్య నోట్లలో ఒక రూపాయి నోటుకి ఒక ప్రత్యేకత ఉంది. భారతదేశంలో ఉపయోగించే ఒక రూపాయి నోటు మీద తప్ప, మిగతా అన్ని ద్రవ్య మారక నోట్లపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని ముద్రించబడి ఉంటే ఒక రూపాయి నోటుపై మాత్రం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అని ముద్రించబడి ఉంటుంది. అలాగే రూపాయి నోటు మీద తప్ప, మిగతా నోట్లపై రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంతకం ఉంటే ఒక రూపాయి నోటు పై సెక్రటరీ, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ సంతకం ఉంటుంది. రెండు రూపాయలు లేదా అంతకన్నా ఎక్కువ విలువగల కరెన్సీ నోట్లు భారత రిజర్వ్ బ్యాంక్ ఆధీనంలోకి రాగా ఒక రూపాయి నోట్లు భారత ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధీనంలో ఉంటాయి. రూపాయి నోటుపై ఒక రూపాయి అని తెలియజేసేలా రూపాయి నోటుకు ఒక వైపున (వెనుకవైపున) ఒక లేబుల్ గా భారతీయ భాషలలోని ముఖ్యమైన భాషలలో "ఒక రూపాయ" అని ముద్రించబడి ఉంటుంది. రూపాయి నోటు ముద్రితమైన తొలినాళ్ళలో "ఒక రూపాయ" అని వివిధ భాషలలో తెలియజేసే ఈ లేబుల్ పై తక్కువ భాషలలో ముద్రితమవగా, 1994 లో ముద్రణ నిలిపి వేసే నాటికి 13 భాషలకు చేరుకుంది.

రూపాయి నోట్ పై 1994 నాటికి ప్రత్యేక లేబుల్ పై ఒక రూపాయ అని చూపించే భాషలు 13, అయితే ఈ లేబుల్ లో అంతర్జాతీయ భాష అయిన ఇంగ్లీషు కనిపించదు, దీనిలో భారతీయ భాషలు మాత్రమే ఉంటాయి. కానీ మొత్తం మీద చూస్తే ఇంగ్లీషు అక్షరాలలో వ్రాసిన "%ాచీజు =ఖ–ాజుజు%" అనే అక్షరాలే హైలెట్ గా ఉంటాయి.

రూపాయి నోటు యొక్క భాషల పలక మీద "ఒక రూపాయ" అని వ్రాయబడిన (వ్రాయబడుతున్న) భారతీయ భాషలు – 1.అస్సామీ, 2.బెంగాలీ, 3.గుజరాతీ, 4.కన్నడ, 5.కాశ్మీరీ, 6.కొంకణి, 7.మలయాళం, 8.మరాఠీ, 9.నేపాలీ, 10.ఒరియా, 11.పంజాబీ, 12.సంస్కృతం, 13.తమిళం, 14.తెలుగు, 15.ఉర్దూ (ఈ భాషలు ఇంగ్లీషు అక్షరమాల అనుసరించి అక్షర క్రమంలో కూర్చబడినవి, వీటిలో కొంకణి, నేపాలీ భాషలు కొత్తగా చేర్చ బడ్డాయి.

## హెయిల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్, పోస్టినా ఫౌండేషన్ ఆద్వర్యం లో కుట్టు శిక్షన కేంద్రం ప్రారంభం



రంగా రెడ్డి ,నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): హెయిల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్, పోస్టినా ఫౌండేషన్ ఆద్వర్యం లో కుట్టు శిక్షన కేంద్రం ప్రారంభం మైంది. ఈ కేంద్రాన్ని లో హెయిల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్, పోస్టినా ఫౌండేషన్ నేషనల్ ఆల్ ఇండియా, రెండు సంస్థలు ఫౌండర్, చైర్మన్,సీఈవో, డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతి, పిల్లర్ మాత పౌండేషన్ ఫౌండర్ చైర్మన్ సీఈవో పొలంకి జగదీష్ కుమార్, అమృత వర్షిని ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ మా ఆర్గనైజర్ డాక్టర్ స్వరవ పిట్ల కొండలరావు, తెలంగాణ శోభన్ బాబు సేవా సమితి కన్వీనర్ బాణాల ప్రేమలత, రోషిని వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ షరీఫ్ ఉన్నిసా, మన కళాక్షేత్రం ఫౌండేషన్ ఫౌండర్ మాదాలనాగూర్, ఉప్పరపల్లి ఏరియాలో ఐదు సంస్థలు కలిపి విమెన్ వెల్ఫేర్ కింద కుట్టు నేర్పించడం జరుగుతుందని ఫౌండర్, చైర్మన్,సీఈవో, డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతి తెలిపారు. దీనితో పాటు హెయిల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్, బ్యూటిషన్ కోర్స్, మగ్గం నేత నేర్పించడం, మెహేంది కోర్స్, జ్యూట్ బ్యాగులు నేర్పించడం, ఉచిత కోర్సులు మా సమస్యలు అన్నిటితో కలిసి మా చారిటీ లో ఉన్న సభ్యులతో మేము మొదలు పెట్టడం జరిగినది చాలా వైభవముగా 35 మంది పిల్లలతో ట్రైనింగ్ సెంటర్ పెట్టాము, మా చారిటీకి ట్రైనర్ సంతోష్ నగర్ ప్రెసిడెంట్ షరీఫ్ ఉన్నిసా ఆధర్యంలో కుట్టు సెంటర్ నేర్పించడం జరుగుతున్నది, మా ఆర్గనైజర్ కొండలరావు, నాగోల్ ప్రెసిడెంట్ రాణి, చంపాపేట ప్రెసిడెంట్ ప్రేమలత అండ్ పి ఎ, చెనగరపు కళ, ఎల్బీనగర్ వైస్ ప్రెసిడెంట్ రత్నకుమారి, పోలంకి జగదీష్ కుమార్, బి నాగరాజు, ఎం ఆనంద మురళి, వి జోశ్విన్ జనరల్ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

## 76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతులు అందజేసిన మాదిరి ప్రిథ్వీరాజ్



సంగారెడ్డి జిల్లా, పటాన్చేరు టౌన్ ,నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): పటాన్చెరువు పట్టణంలో ఈ నెల 26వ తేదీన నిర్వహించిన 76వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా, విద్యార్థుల్లో రాజ్యాంగం పట్ల అవగాహన పెంపొందించే ఉద్దేశ్యంతో ఫౌండేషన్ కో–ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ గారి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించబడ్డాయి.సుమారు 18 పాఠశాలలకు చెందిన రెండువేల పైచిలుకు విద్యార్థులు పాల్గొనగా, అందులో 8, 9, 10వ తరగతులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 180మంది విజేతలకు ఈ రోజు పటాన్చెరువు జేపీ లయన్స్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో బహుమతులు ప్రదానం చేశారు. అదే సందర్భంగా రాజ్యాంగం, మన హక్కులు, బాధ్యతలపై అవగాహన సదస్సు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యువజన సంఘాల సమితి అధ్యక్షుడు కూన వేణు గారు, సంగారెడ్డి జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీరాములు లా ఆర్డర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వినాయక రెడ్డి గారు, షెడ్యూల్ కులాల పరిరక్షణ సమితి నాయకులు రుద్రారం శంకర్ గారు, సిపిఐ నాయకులు ప్రకాశ్ రావు గారు, పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రి ఆర్.ఎం.ఓ ప్రవీణ గారు, రిటైర్డ్ హెడ్మాస్టర్ అడ్వకేట్ మామిళ్ల కిషన్ కుమార్ గారు, ఉపాధ్యాయులు సాయి తేజ గారు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ నియోజకవర్గ సభ్యులు చంద్రశేఖర్ , అడ్వకేట్ విజయ్ కుమార్ గారు, మహేష్ గారు, రిటైర్డ్ ఆర్మీ ఎన్.ఎస్.జి కమాండో మున్నా గారితో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుంచి.. నామినేషన్ల స్వీకరణ

### ఎంపీడీవో వేణుమాధవ్



పెద్దవంగర, నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): గ్రామ పంచాయతీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీవో వేణుమాధవ్ తెలిపారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన వివరాలను వెల్లడించారు. రెండో విడత ఎన్నికల్లో భాగంగా మండలంలో నామినేషన్ ప్రక్రియ నేటి నుంచి స్వీకరిస్తామని తెలిపారు. మండల వ్యాప్తంగా 26 సర్పంచ్, 192 వార్డు స్థానాలకు ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. మండలంలో డిసెంబర్ 2 వరకు నామినేషన్లను స్వీకరిస్తామని., డిసెంబర్ 6 వరకు నామినేషన్ల ఉపసంహరణ, డిసెంబర్ 14 న ఉదయం 7 గంటల నుండి, మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్నికలు జరుగుతున్నాయని, అదే రోజు మధ్యాహ్నం నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి చేసి, ఎన్నికల ఫలితాలను వెల్లడిస్తామని తెలిపారు. ఎన్నికల కోసం రెండు, మూడు, నాలుగు గ్రామ పంచాయతీలను కలిపి ఒక క్లస్టర్ ( పోలింగ్ కేంద్రం) చొప్పున పెద్దవంగర, చిన్నవంగర, చిట్యాల, బొమ్మకల్, వడ్డెకొత్తపల్లి, కొరిపల్లి, గంట్లకుంట, పోచంపల్లి, అవుతాపురం గ్రామ పంచాయతీ కేంద్రాల్లో మొత్తం 9 క్లస్టర్లు, ప్రతి క్లస్టర్ కు ఒక ఆర్ఓ ను ఏర్పాటు చేశారు. ఆయా క్లస్టర్ కేంద్రాల్లోనే ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సర్పంచ్, వార్డు స్థానాల అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. ఇందుకోసం పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, ఇప్పటికే ఎన్నికల సామాగ్రిని నామినేషన్ కేంద్రాలకు తరలించినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని, అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై చిలువేరు ప్రమోద్ కుమార్ గౌడ్ కోరారు.

# కాజీపేటలోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను తనిఖీ

### గౌరవ కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): కాజీపేటలోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ఈరోజు అనగా నవంబర్ 29 , 2025న సందర్శించారు . దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవబీ దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ శ్రీ బిజయ్ కుమార్ రత్‌బీ సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్‌బీ ఆర్.వి.ఎన్.ఎల్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ పి.వి సాయిప్రసాద్‌బీ దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి శ్రీ ఎ.శ్రీధర్ మరియు ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. గౌరవ కేంద్ర మంత్రి రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ నిర్మాణంలోనున్న ప్రదేశాలను సందర్శించి , కొనసాగుతున్న నిర్మాణ పనుల పురోగతిని ఆయన సమీక్షించారు మరియు పని ప్రదేశాలలో తీసుకుంటున్న భద్రతా చర్యలను కూడా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గౌరవ కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి మీడియా ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం త్వరలో సాకారమవ్వబోతోందని అన్నారు. గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2023లో కాజీపేటలో రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని, పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 521 కోట్ల వ్యయంతో రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌విఎన్‌ఎల్) నిర్మాణం చేపట్టిందని ఆయన తెలియజేశారు. రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ లో ప్రధాన షాప్, టెస్ట్ షాప్, పెయింట్ షాప్, స్టోర్ వార్డ్, అడ్మినిస్ట్రేషన్ బ్లాక్, రెస్ట్ హౌస్, సెక్యూరిటీ, టాయిలెట్ బ్లాక్‌లు, సరిహద్దు గోడ, ఆర్.యు.బి, అంతర్గత రైల్వే ట్రాక్, రోడ్లు, ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్ మరియు క్యాంటీన్‌లను నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. అంతేకాకుండా, 1 మెగావాట్ల పైకప్పు సోలార్ ప్లాంట్, పగటిపూట సహజంగా గాలి వెలుతురు అందే విధంగా ఏర్పాటు, ఎల్.ఇ.డి లైటింగ్, మురుగునీటి శుద్ధి కర్మాగారం, వ్యర్థ జలాల రీసైక్లింగ్ ప్లాంట్, ఇంకుడుగుంతల ఏర్పాటు ద్వారా నీటి పొదుపు మొదలైన పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు.

గౌరవ కేంద్ర మంత్రి ఇప్పటికీ 75 శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయని, వచ్చే ఏడాది నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలియజేశారు. ఆర్.ఎం.యులో 16 కోచ్ల మెము రేక్‌లను తయారు చేయాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. రాబోయే రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు లో ఈ ప్రాంతంలోని యువతకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. గౌరవ ప్రధానమంత్రి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాలు అపూర్వమైన అభివృద్ధిని సాధిస్తున్నాయని, అది వందే భారత్ రైళ్లు, విద్యుదీకరణ, కొత్త రైళ్లు, అమృత్ స్టేష న్లు, కవచ్ మొదలైనవి ఉన్నాయని గౌరవ కేంద్ర మంత్రి పేర్కొన్నారు.ముందుగా, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ స్వాగతోపన్యాసం చేశారు. ఆర్.వి.ఎన్.ఎల్. చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ పి.వి.సాయిప్రసాద్ ఈ ప్రాజెక్ట్ యొక్క ముఖ్యాంశాలను మీడియాకు వివరించారు.ముందుగా ఈరోజు ఉదయాన శ్రీ జి. కిషన్ రెడ్డి వరంగల్ రైల్వే స్టేషన్‌ను పరిశీలించారు. రైలు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం మరియు ప్రయాణీకుల అనుభూతిని పెంపొందించడం అనే లక్ష్యంగా వరంగల్ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేసినట్లు మరియు ప్రయాణీకుల సౌకర్యాలు మరియు వసతులను ఆయన సమీక్షించారు. ఈ సమీక్షలో వారితోపాటు దక్షిణ మధ్య రైల్వే సీనియర్ అధికారులు హాజరయ్యారు

# బీసీల కోసం నిజమైన పోరాటం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### మంత్రి అడ్లూరి. లక్ష్మణ్ కుమార్



ధర్మపురి నవంబర్ 29(వుదయం విలేకరి):బీసీల కోసం నిజమైన పోరాటం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని,ధర్మపురిలో ప్రజా ప్రభుత్వం చేసిన మార్పులు ప్రజలు స్పష్టంగా చూస్తున్నారని మంత్రి అడ్లూరి. లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలో మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండల కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ బీసీల కోసం నిజమై న పోరాటం చేస్తోంది కాంగ్రెస్ ప్రభు త్వం మాత్రమే అని అన్నారు.కేటీ ఆర్ మీద విమర్శలు చేస్తూ,బీసీ హక్కులను రాజకీయ ప్రయోజనా ల కోసం ఉ పయోగిం చుకుంటూ కన్నీరు కార్చే ప్రయత్నమే చేస్తున్నా రని అన్నారు.అసెంబ్లీలో అన్ని పార్టీల ఏకాభిప్రాయంతో బీసీలకు 42% రిజర్వేషన్లను ఇచ్చే చారిత్రా త్మక నిర్ణయం ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి తీసుకున్నప్పటికీ,ఆ తీర్మా నం సమయంలో ప్రతిపక్ష నేతగా కేసీఆర్ హాజరు కాకపోవడం ప్రజ లు గమనించాలని మంత్రి సూచిం చారు.బీసీల కోసం మాటలు చెప్పడం సులువు,కానీ అసెంబ్లీలో హాజరై మద్దతు ఇవ్వడం నిజమైన బాధ్యత అని ఆ బాధ్యతను బీఆర్ఎస్ నిర్వర్తించలేదు అని తీవ్రంగా విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ బడుగు,బలహీన,వెనుకబ డిన వర్గాల అభివృద్ధికే కట్టుబడి ఉందని,మా నాయకుడు అన్ని వర్గాలను కలుపుకొని నడిపే వ్యక్తి అని,జగిత్యాల జిల్లా అధ్యక్షుడిగా ఒక బీసీ నాయకుడిని నియమించ డం కూడా మా సామాజిక న్యాయం తత్వానికి నిదర్శనం అని తెలిపారు.నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని ఆయన వివరించారు.రోడ్లు, డ్రైనేజీలు,నీటి సదుపాయాలు, సంక్షేమ కార్యక్రమాలు అన్ని రంగాల్లో ప్రజలు స్పష్టమైన మార్పును చూస్తున్నారని చెప్పారు.డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు,గ్యాస్ పథకాలు, మహిళల ఆర్థిక సబలీకరణ,రైతు లకు భరోసా వంటి అన్ని హామీలు అమలు దిశగా ముందుకు సాగు తున్నాయి అని తెలిపారు.బీసీల అభివృద్ధి మాటల్లో కాక,పనుల్లో ఉండాలి.బలహీన వర్గాలను రాజకీయంగా,ఆర్థికంగా బలోపేతం చేయడానికి తీసుకుంటున్న మా నిర్ణయాలకు ప్రజల మద్దతు వస్తోం దని,ఈ పోరాటం కొనసాగుతూనే ఉంటుంది అని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సంఘ నబట్ల.దినేష్,బాల గౌడ్,చివిరిశెట్టి రాజేష్,సింహారాజు.ప్రసాద్,కుంట. సుధాకర్,రాందేని.మొగిలి,కార్యక ర్తలు పాల్గొన్నారు.

# వివిధ పార్టీల నుంచి ఎమ్మెల్యే సమక్షంలో పలువురు చేరిక.

### మండల యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు.



ఖానాపురం, నవంబర్ 29 (వుదయం ప్రతినిధి):మండలంలోని రాగంపేట గ్రామంలోని వివిధ పార్టీల నుంచి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరినట్లు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే దొంతి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు నూనె నరసయ్య, కొయ్యడి ఉప్పలయ్య, కొయ్యడి వినోద్, నాలం యాకయ్య, జక్కుల అశోక్, బొమ్మరబోయిన అశోక్, నాలం వెంకన్న, నాలం శీను, నాలం పెద్దరాజు, కుందనపెల్లి కృష్ణ, కత్తి స్వామి, కొయ్యడి శీను, కత్తుల స్వామి, వుండి మహేష్ తోపాటు తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎస్కె లాల్ సాహెబ్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, బ్లాక్ సభ్యుడు గిరగాని నరసయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు కావటి రమేష్, మాజీ ఉపసర్పంచ్ మీసం రవీందర్, ఉపాధ్యక్షులు కృష్ణయ్య, యూత్ అధ్యక్షుడు డి ప్రవీణ్, నాయకులు మామిడాల ప్రసాద్, పల్లెపాటి సీతారాములు, వడ్డే మల్లయ్య, బొమ్మరబోయిన మహేష్, బొమ్మరబోయిన ప్రవీణ్, కుందనపల్లి జానయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం నన్ను గెలిపించండి

### గ్రామ ప్రజలను కోరిన కాంగ్రెస్ అభ్యర్థి కుకునూరు కృష్ణ



జగదేవపూర్, 29 (వుదయం ప్రతినిధి) :సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం దౌలాపూర్ గ్రామ అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తిని సర్పంచిగా ఎన్నుకోవాలని కుకునూరు కృష్ణ అన్నారు. దౌలాపూర్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఉన్న తనను ఆదరించి ఎన్నుకోవాలని తెలిపారు. ఇప్పటికే గ్రామంలో తాను రూపాయలు 1.20 లక్షలు వెచ్చించి తన సొంత డబ్బుతో పైపులైన్ వేయించానని, అదేవిధంగా అడవిలో వాహనాలకు రోడ్డుకు అడ్డంగా ఉన్న కొమ్మలను తీయించానని ఆయన గుర్తు చేశారు. గ్రామంలో ఉన్న ప్రజల అవసరాలు తెలిసిన మనిషిగా పనిచేస్తానని వాగ్దానం చేశారు. రేవంత్ రెడ్డి సర్కారులో గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రుణమాఫీ, ఉచిత కరెంటు, మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం లాంటి కార్యక్రమాలను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని ఆయన సూచించారు. గ్రామ ప్రజలు తన వెంట ఉన్నారని తనకు విజయం తప్పకుండా వరిస్తుందని తెలిపారు. గ్రామంలోని ప్రజలు తనను సొంత తమ్ముళ్ల భావిస్తున్నారని వారి కోరిక మేరకు కచ్చితంగా సర్పంచ్ అవుతానని జోష్యం చెప్పారు.

## ధర్మపురిలో పలు ఆలయాల సందర్శన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ధర్మపురి నవంబర్ 29(వుదయం విలేకరి): రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ శనివారం ధర్మపురి పట్టణంలో పలు ఆలయాలను సందర్శించారు. మొదట పట్టణ కేంద్రంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయానికి చేరుకున్న మంత్రి, ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.ఆలయ అభివృద్ధి పనులను కూడా అధికారులు, కన్వీనర్లతో సమీక్షించారు. అనంతరం అయ్యప్ప స్వామి ఆలయంలో గురుస్వామి పెండ్యాల.బాలకృష్ణ ఆధ్వర్యంలో ఆలయ 19వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన మహా పడిపూజలో పాల్గొన్నారు.భక్తుల తో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి,ఆలయ ఉత్సవా ల నిర్వహణపై నిర్వాహకులను అభినందించారు. ఉత్సవాలు సజావుగా జరిగేలా ప్రభుత్వం సమస్త సహాయ సహకారాలు అందిస్తుందని విశ్వసనీయులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన కె. హరిత ఐఏఎస్



గజ్వేల్, 29 నవంబర్ (వుదయం ప్రతినిధి) : 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు – 2025 ప్రక్రియలో భాగంగా శనివారం వర్గల్ మండలంలోని గౌరారం క్లస్టర్ మరియు గజ్వేల్ మండలం రీమ్మనుగూడ క్లస్టర్ లో నామినేషన్ ప్రక్రియను జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు కె. హరిత ఐఏఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వర్గల్ మండలం గౌరారం క్లస్టర్ లో గౌరారం, సింగయి పల్లి, చౌదరిపల్లి, చాంద్ కాన్ మక్తా, అవుసులోపల్లి గ్రామాలు గజ్వేల్ మండలం రీమ్మనుగూడ క్లస్టర్ లో రీమ్మనుగూడ, బూరుగుపల్లి, కొడకండ్ల గ్రామాల నామినేషన్ లు స్వీకరిస్తున్నారని సిబ్బంది తెలపగా స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అన్ని సౌకర్యాలు ఉన్నాయా, హెల్ప్ మరియు ఆయా అర్ ఓ పనితీరును పరిశీలించారు.

జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఎలాంటి పిర్యాదులు చేయాలన్న 6305956344 ఫోన్ నంబర్ సంప్రదించాలని సాధారణ పరిశీలకులు తెలిపారు.

## ఘనంగ దీక్ష దివాస్



పెద్దవంగర, నవంబర్ 29 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో దీక్ష దివాస్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య ఆధ్వర్యంలో కేసీఆర్ ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చేపట్టిన ఉద్యమాల త్యాగ ఫలమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి తెలంగాణను అన్ని రంగాల్లో ముందుంచిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందన్నారు. ప్రజా సంక్షేమ కోసం ఎన్నో అభివృద్ధి పథకాలను అమలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామచంద్రయ్య శర్మ, సునీల్ రెడ్డి, సంజయ్, సుధీర్, సమ్మయ్య, రఘు, జ్ఞానేశ్వర్ చారి, అశోక్, వెంకట్ రెడ్డి, రమేష్, యాకన్న, అనుదీప్, అశోక్, వెల్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## మునిసిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ సత్య రఘుపాల్



నారాయణపేట టౌన్ నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సత్య రాఘుపాల్ అన్నారు.శనివారం పట్టణానికి చెందిన పోలేమోని సతీష్ కు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బిజెపి నాయకులు రఘువీర్ యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రఘుపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపి. సూచించారు. పేదవారికి ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ఎంపి అరుణమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శీల చంద్రశేఖర్ రెడ్డి,బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య,ఎస్సీ మోర్చ జిల్లా నాయకులు సైద ప్ప తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే తయారీ యూనిట్ ను పరిశీలించిన కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి



హనుమకొండ, నవంబర్ 29 (వుదయం జిల్లా ప్రతినిధి): కాజీపేటలోని రైల్వే తయారీ యూనిట్ను కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి పరిశీలించారు. కాజీపేట లోని రైల్వే తయారీ యూనిట్ను నేడు, నవంబర్ 29, 2025న కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, ఇతర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులతో కలిసి సందర్శించారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ శ్రీ బిజయ్ కుమార్ రథ్లీ సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్. గోపాలకృష్ణన్లీ ఆర్విఎన్ఎల్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ పి.వి. సాయిప్రసాద్లీ దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ఎ. శ్రీధర్ మరియు ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. రైల్వే తయారీ యూనిట్లో జరుగుతున్న నిర్మాణ పనులను కేంద్ర మంత్రి పరిశీలించారు. పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. నిర్మాణ స్థలంలో భద్రతా అంశాలను పరిశీలించారు. 75% పనులు పూర్తయ్యాయని, ఈ ప్రాజెక్టును వచ్చే ఏడాది నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని గౌరవనీయ కేంద్ర మంత్రి తెలియజేశారు. ఆర్ ఎం యూలో 16 కోచ్ మేము రేక్లను తయారు చేయాలని ప్రతిపాదించినట్లు ఆయన తెలిపారు. రాజోయే రైల్వే తయారీ యూనిట్లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ఈ ప్రాంతంలోని యువతకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధిని కల్పిస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో రైల్వే మౌలిక సదుపాయాలు అపూర్వమైన అభివృద్ధిని సాధిస్తున్నాయని గౌరవనీయ కేంద్ర మంత్రి పేర్కొన్నారు, అవి వందే భారత్ రైళ్లు, విద్యుదీకరణ, కొత్త రైళ్లు, అమృత్ స్టేషన్లు, మొదలైనవి ముందుగా, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ స్వాగత ప్రసంగం చేశారు. ఈ ప్రాజెక్టు ముఖ్యాంశాలను ఆర్వీఎన్ఎల్ చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ పివి. సాయిప్రసాద్ మీడియాకు వివరించారు. ఉదయం జి. కిషన్ రెడ్డి వరంగల్ రైల్వే స్టేషన్ను కూడా పరిశీలించారు, అక్కడ రైలు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం మరియు ప్రయాణీకుల అనుభవాన్ని పెంచడం లక్ష్యంగా స్టేషన్లో అందించిన ప్రయాణీకుల సౌకర్యాలు మరియు సౌకర్యాలను ఆయన సమీక్షించారు. దక్షిణ మధ్య రైల్వే సీనియర్ అధికారులు హాజరయ్యారు.

# బిజెపి బీఆర్ఎస్ లోపకారి ఒప్పందంతోనే 42 శాతం రిజర్వేషన్లకు బ్రేక్

## - కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అత్తర్




మహబూబ్ నగర్ నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): రాష్ట్రంలో వెనకబడిన బీసీ కులాలకు రాజకీయాలలో 42 శాతం బి రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కమిషన్ ద్వారా తీసుకొచ్చిన జీవోను టిఆర్ఎస్, బిజెపి లోపాకారి ఒప్పందంతోనే కోర్టు బ్రేక్ వేసిందని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ ఆరోపించారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో బీసీ కమిషన్ ద్వారా సమగ్ర కుల సర్వే చేసి, అసెంబ్లీలో చర్చించి ,అన్ని పార్టీల ఆమోదం తోటే గవర్నర్ కు పంపినట్లు గుర్తు చేశారు. బీసీలను రాజకీయంగా అడ్డుకునే కుట్రలో భాగంగానే టిఆర్ఎస్ బిజెపి పార్టీలు లోపకారి ఒప్పందం చేసుకొని కోర్టులో కేసు వేయించి బ్రేక్ వేసినట్లు వారు వెల్లడించారు. ఈ రాష్ట్రంలో గ్రామపంచాయతీలకు 2019లో 22.78 శాతంగా ఉంటే 2025లో 21.39 శాంతంగా రిజర్వేషన్లు ఉన్నాయని తెలిపారు. ఇటీవలి కాలంలో ఎక్కువ గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలో కలవడం, కొత్తగా 223 గ్రామ పంచాయతీలు ఏర్పడడంతో 0.50 శాతం తగ్గితే, జగిత్యాల, హనుమకొండ జిల్లాలో 27 శాతం పైగా బీసీలకు లబ్ధి చేరిన విషయం ప్రతిపక్ష పార్టీలకు తెలియదా అని వారు ప్రశ్నించారు. పార్లమెంటు ఎన్నికలు మొదలుకొని మొన్న జరిగిన జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల వరకు ఓటమితో కృంగిపోతున్న కేటీఆర్ బీసీలకు 17 శాతం ఇచ్చారని ఏ రకంగా అబద్ధాల చెబుతారో ఈ రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకుంటున్నారని తెలిపారు. ముందుగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు వాళ్ళ ఆస్తుల పంచాయితీ, పార్టీలో కుంపట్లు సరి చేసుకున్న తర్వాత రాష్ట్ర ప్రజల బాగోగుల గురించి మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. ఈ రాష్ట్రంలో గ్రామపంచాయతీల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వమిచ్చే నిధులపై ఆధారపడి ఉంటుందని అందుకోసమే సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈర కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం బిజెపి ప్రభుత్వం మెడలు వంచైనా సరే 42 శాతం రిజర్వేషన్లు సాధించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, అందుకు అందర్నీ కలుపుకొని పోరాటం చేస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ అభివృద్ధి చెందాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థులకు ఓట్లు వేయాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జిల్లా పార్టీ అధ్యక్షుడి నియామకం కోసం జాతీయ పార్టీ నియమించిన పరిశీలికలు ఆశావాహుల నుండి 14 దరఖాస్తులు తీసుకున్నారని తెలిపారు. ఢిల్లీకి పంపిన 3 పేర్లలో నా పేరు చేర్చినందుకు ప్రత్యేకంగా అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు కొత్తగా అధ్యక్షుడిగా ఎన్నికైన సంజీవ్ ముదిరాజ్ తో కలిసి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు రాముల యాదవ్ ఎస్ తదితరులు పాల్గొన్నారు.

# టి ఆర్ పి పార్టీ లొ చేరిన టీడీపీ రాష్ట్ర నాయకులు




భూపాలపల్లి నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి పార్టీ జిల్లా అధ్యక్షులు రవి పటేల్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఎం ఎల్ సి సమక్షంలో క్యూ న్యూస్ ఆఫీసులో తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర నాయకులు వరంగల్ పార్లమెంట్ కాంటెస్ట్ ఎంపీ అభ్యర్థి ఎస్పీకే సాగర్ మరియు వారి బృందం జిల్లా నాయకులు పార్టీ లో చేరడం జరిగింది తీన్మార్ మల్లన్న సగరువంగా సాగర్ ని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి పార్టీ బలోపేతానికి గ్రామస్థాయి నుండి క్షేత్రస్థాయి వరకు పనిచేయాలని 2028 రాజ్యాధికార పార్టీ అధికారమే దెయ్యంగా పనిచేయాలని సాగర్ కి సూచన చేయడం జరిగింది రాష్ట నాయకులు ఎస్పీకే సాగర్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ బలోపేతానికి మరియు తీన్మార్ మల్లన్న ను సీఎం నీ చేయడమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పని చేస్తానని ఎస్ పీ కే సాగర్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మామిడి శ్రీకాంత్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీలత శ్రీధర్ గంధం రాకేష్ కళ్యాణ్ శ్రీధర్ రమ్య తదితరులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# కెసిఆర్ నాయకత్వ పట్టుదల దేశానికి చాటి చెప్పింది

## - 4 కోట్ల తెలంగాణ ప్రజల గుండె ప్రభంజనం కేసీఆర్
## - బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి




నారాయణపేట టౌన్ నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం భారత చరిత్రలో ఒక విశిష్టమైన ఘట్టం, కెసిఆర్ నాయకత్వ పట్టుదల దేశానికి చాటి చెప్పిందని బిఆర్ఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా సింగారం చౌరస్తా లోని పార్టీ కార్యాలయంలో శనివారం దీక్ష దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు అయిన ఆయన మాట్లాడుతూ ఆరు దశాబ్దాల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేయడంలో కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) పోషించిన పాత్ర తిరుగులేనిది అన్నారు. 2001లో ఉద్యమాన్ని పునర్నిర్మించడం నుండి 2014లో రాష్ట్రాన్ని సాధించడం వరకు ఆయన ప్రయాణం నిరంతర పోరాటానికి, వ్యూహ చతురతకు నిదర్శనం అన్నారు.తెలంగాణ ప్రాంతీయ ఆకాంక్షలకు ఒక బలమైన రాజకీయ వేదికను ఏర్పాటు చేసి, ఉద్యమానికి పునరుజ్జీవం కల్పించారు. ఆ సమయంలో చాలా మంది ఆయన్ని ఒక్కడే ఉన్న పార్టీ అని ఎగతాళి చేశారు. కానీ కేసీఆర్ నేను ఒక్కడినే కానీ ఒక్కడితో 4 కోట్ల మంది తెలంగాణ తనతో ఉన్నారని సవాలు విసిరి పోరాటం కొనసాగించి నేడు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసీఆర్ కి దక్కిందని అన్నారు.2009లో నవంబర్ 29న తెలంగాణ వచ్చేవరకు దీక్ష విరమించను అని ప్రకటించి కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఉద్యమానికి అత్యంత కీలకమైన మలుపుగా నవంబర్ 29 ని దీక్ష దివాసుగా ప్రకటించి నేడు వేడుకలు జరుపుకుంటున్నట్లు ఆయన గుర్తు చేశారు. ఈ దీక్ష ఉద్యమాన్ని జాతీయ స్థాయిలో చర్చకు తీసుకొచ్చింది. కేసీఆర్ ఆరోగ్యం క్షీణించడంతో కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి పెరిగింది. ఈ దీక్ష ఫలితంగానే కేంద్ర హోంమంత్రి పి. చిదంబరం గారు 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు చారిత్రక ప్రకటన చేశారు.తెలంగాణ చరిత్రలో ఉద్యమ నాయకుడిగా, రాష్ట్ర సాధకుడిగా కేసీఆర్ స్థానం సుస్థిరం అని ఎస్ రాజేందర్ రెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమంలో మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్ మోహన్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా మాజీ టిఆర్ఎస్ అధ్యక్షులు విటల్ రావు ఆర్య, నారాయణపేట పట్టణ అధ్యక్షులు విజయ సాగర్,చెన్నారెడ్డి, నారాయణపేట మాజీ ఎంపీపీ అమ్మ కోళ్ల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు వివిధ గ్రామాల నుండి వచ్చిన టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు అయ్యారు.

# భూపాలపల్లి జిల్లా జడ్జి ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 29(వుదయం జిల్లా ప్రతినిధి): భూపాలపల్లి జిల్లా జడ్జి సిహెచ్ రమేష్ బాబు ను భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ శనివారం పువ్వుల మొక్కను అందజేసి మర్యాదపూర్వకంగా కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా చట్టం శాసన వ్యవస్థ సమన్వయం, శాంతి భద్రతల నిర్వహణ, కేసుల వేగవంతమైన పరిశీలన వంటి అంశాలపై పరస్పర చర్చలు జరిపారు.జిల్లాలో న్యాయ వ్యవస్థ మరియు పోలీసు వ్యవస్థ మధ్య మరింత సమన్వయం పెంపొందించేందుకు చేపడుతున్న చర్యలపై కూడా ఎస్పీ జిల్లా జడ్జి కు వివరాలు అందించారు.జిల్లాలో శాంతి భద్రతల స్థితిగతులు, నేరాల నియంత్రణ, పౌరులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమాలపై కూడా ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. పోలీసు న్యాయ వ్యవస్థల మధ్య సమన్వయం అత్యంత కీలకమని ఇరువురు అభిప్రాయపడ్డారు.

# వేంసూర్ ఎస్ ఎస్ టి చెక్ పోస్టును సందర్శించిన ఏఎస్పీ వసుంధర యాదవ్



సత్తుపల్లి నవంబర్ 28 (వుదయం ప్రతినిధి): కల్లూరు ఏ ఎస్ పి వసుంధర యాదవ్ శుక్రవారం డివిజన్లోని వేంసూరు ఎస్ ఎస్ టి చెక్ పోస్ట్ను సందర్శించి, బృందం పనితీరును పరిశీలించారు. ఆమె వాహనాల తనిఖీలు, సిబ్బంది నియామకం, వీడియోగ్రఫీ మరియు ప్రవర్తనా నియమావళికి కట్టుబడి ఉండటాన్ని సమీక్షించారు. అన్ని తనిఖీలలో అప్రమత్తతను పాటించాలని, పారదర్శకతను నిర్ధారించాలని మరియు ఎన్నికలకు సంబంధించిన ఏవైనా ఉల్లంఘనలకు తక్షణమే స్పందించాలని ఆమె ఎస్ ఎస్ టి బృందానికి సూచించారు. కార్యక్రమంలో సిఐ ముత్తులింగం వేంసూర్ ఎస్సై కవిత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హెల్మెట్లు, సీట్ బెల్టుల డ్రైవర్లకు రక్షణ కవచాలు: ఎస్సై కవిత



సత్తుపల్లి నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): హెల్మెట్లు,సీట్ బెల్టుల వినియోగంతో డ్రైవర్లకు రక్షణ కవచాలుగా పనిచేస్తాయని వేంసూర్ ఎస్సై కవిత అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ భాగంగా వేంసూరు మండలం మర్లపాడులో వాహనాల తనిఖీలో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి పట్టుబడిన పలువురు వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ముఖ్యంగా వేగ పరిమితులను పాటించడం, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఫోన్లను ఉపయోగించకపోవడం వంటి నియమాలతో ప్రమాదాల అవకాశాలను పూర్తిస్థాయిలో తగ్గిస్తాయని అన్నారు. తరచుగా పరధ్యానంలో వాహనాలు నడుపుతూ.. ప్రమాదాలకు గురి అవుతున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం అనేది వ్యక్తిగత భద్రతకు సంబంధించిన విషయం మాత్రమే కాకుండా సమాజానికి దోహదపడే మార్గమని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ సాధించుకున్నం

## - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



జయశంకర్ భూపాలపల్లి(మంథని) నవంబర్ 29(వుదయం జిల్లా ప్రతినిధి): ఆనాడు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మొదటిపెట్టిన దీక్షాదివస్ చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. దీక్షాదివస్ సందర్భంగా మంథని పట్టణంలోని ప్రభుత్వ సామాజిక వైద్యశాలలోని రోగులకు బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అంకురార్పణ, ఆవిర్భావానికి, అభివృద్ధికి దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలువడానికి దీక్షాదివస్ కారణమని, ఆనాడే బీజం పడిందన్నారు. దీక్షాదివస్తోనే రాష్ట్రంలోని ఉద్యమకారులు, సబ్బండవర్గాలు ఒక్కటై ముందుకు సాగామని, కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ సాధించుకున్నామని ఆయన తెలిపారు. ఆనాడు తెలంగాణాను వ్యతిరేకించినోళ్లు ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో గొప్ప పదవులు అనుభవిస్తున్నారని, అందుకు కారణం తెలంగాణ సృష్టికర్త, తెలంగాణ గాంధీగా ఉన్న కేసీఆర్ కారణమని చెప్పచ్చున్నారు. తెలంగాణ లేకపోతే ఈనాడు రాష్ట్రంలో కాంగ్రెస్ అనేది ఉండేది కాదనే విషయాన్ని గుర్తించాలన్నారు. ప్రతి ఏటా దీక్షా దివస్ను ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# మధిర మండలంలో రెండో రోజు 27 నామినేషన్లు దాఖలు.



మధిర,నవంబర్ 28 (వుదయం ప్రతినిధి): మధిర మండలంలో వివిధ గ్రామ పంచాయతీలకు రెండో రోజు శుక్రవారం 27 నామినేషన్లు దాఖలైనట్లు అసిస్టెంట్ ఎన్నికల అధికారి బి వెంకటేశ్వర్లు తెలిపారు. వివిధ గ్రామపంచాయతీలో దాఖలైన నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. మల్లారం 2, సిరిపురం 3, ఆత్కూర్ 4, వెంకటాపురం 1, దెందుకూరు 2, మహాదేవపురం 1, తొండల గోపవరం 1, మాటూరు1, కాజీపురం 2, బయ్యారం 2 చిలుకూరు 2 రాయపట్నం 2, నక్కలగరుబు 1, ఖమ్మంపాడు 1, కు నాగవరప్పాడు 2 చొప్పున గ్రామపంచాయతీల సర్పంచులకు నామినేషన్ దాఖలు అయ్యాయి. మొదటిరోజు దాఖలైన 19 నామినేషన్లుతో కలిపి మధిర మండలంలో మొత్తం 46 నామినేషన్లు దాఖలు అయ్యాయి. వార్డులకు మొత్తం 57 నామినేషన్లు దాఖలు అయ్యాయి. నామినేషన్ దాఖల చేసినవారిలో ఆత్కూరు నుండి మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు దివంగత నేత ధారా బాలరాజ్ సతీమణి ధార సరస్వతి బాలరాజు కాంగ్రెస్ పార్టీ మద్దతుతో నామినేషన్ దాఖలు చేశారు. మల్లారం పంచాయతీ నుండి సిపిఎం మాజీ సర్పంచ్ మందరపు ఉపేంద్ర సతీమణి మందడపు లక్ష్మీ నామినేషన్ దాఖలు చేశారు. రాయపట్నం గ్రామపంచాయతీకి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మార్నీడు పుల్లారావు నామినేషన్ దాఖలు చేశారు. దెందుకూరు గ్రామపంచాయతీ నుండి పగిడిపల్లి శ్రీనివాసరావు నామినేషన్ దాఖలు చేశారు.నాగవరప్పాడు గ్రామపంచాయతీ నుండి భీమనబోయిన ఈశ్వరమ్మ నామినేషన్ దాఖలు చేశారు.

# ఏన్కూరు పోలీస్ స్టేషన్లో అల్లర్ల నియంత్రణ డ్రిల్ కార్యక్రమం




ఏన్కూర్ నవంబర్ 29 (వుదయం ప్రతినిధి ): కల్లూరు డివిజన్లోని అన్ని ఎస్ హెచ్ ఓ లకు కల్లూరు ఏఎస్పి వసుంధర యాదవ్ ఐపిఎస్ సూచించిన విధంగా అల్లర్ల నియంత్రణ డ్రిల్ కార్యక్రమంను ఏన్కూరు పోలీస్ స్టేషన్లో ఎస్సై సంధ్య శనివారం నిర్వహించారు. ప్రతి పోలీస్ స్టేషన్లో పూర్తి సిబ్బంది భాగస్వామ్యం నిర్ధారించబడిందని.షీల్డ్ నిర్మాణాలను, అడ్వాన్స్-రిట్రీట్ కదలికలను, లాఠీని ఉపయోగించడం మరియు గుంపును చెదరగొట్టే వ్యూహాలను అభ్యసించారు. ఈ డ్రిల్ ఎల్ మరియు వో పరిస్థితులలో యూనిట్ సంసిద్ధతను, జట్టు సమన్వయాన్ని మరియు వేగవంతమైన ప్రతిస్పందనను బలోపేతం చేయడానికి సహాయపడుతుందని ఎస్ఐ సంధ్య తెలిపారు. కార్యక్రమంలో ఏన్కూర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# దీక్ష దివాస్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి నవంబర్ 29(వుదయం ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా పార్టీ భవన్‌లో దీక్ష దివాస్ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోరికంటి చందర్ గారు అధ్యక్షతవహించగా, ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు హాజరయ్యారు. ముందుగా నాయకులు తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు సమర్పించి, వారి అమర త్యాగాలను స్మరించారు. అనంతరం తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేసి గౌరవ నివాళులు అర్పించారు. తరువాత బిఆర్ఎస్ జిల్లా పార్టీ భవన్ వద్ద దీక్ష దివాస్ కార్యక్రమాన్ని ప్రారంభించి, తెలంగాణ రాష్ట్ర నిర్మాణ మహాయజ్ఞ సారథి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సంద ర్భంగా మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ దీక్షా దివాస్ అనేది తెలంగాణ చరిత్రలో ఒక మహోన్నత దినం. తెలంగాణ ఉద్యమానికి నాంది పలికిన కేసీఆర్ గారి దీక్షతోనే ప్రజల మనసుల్లో ఆశాకిరణం వెలిగింది. కరీంనగర్ నుంచి సిద్దిపేట వెళ్తున్న మార్గంలో అరెస్ట్ చేసి జైలుకు పంపించినా ఆయన ధైర్యం తగ్గలేదు. చచ్చుడా తెలంగాణ తెచ్చుడా అనే నినాదంతో ఆయన చేసిన పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాకారమైంది" అని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత దశాబ్దకాలం పాటు తెలంగాణను దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపిన ప్రజానాయకుడు కేసీఆర్. రైతుల కష్టాలు తీర్చడానికి, వారి జీవితాల్లో వెలుగు నింపడానికి రైతు బంధు, రైతు భీమా వంటి చారిత్రక పథకాలు అందించిన నాయకుడు కేసీఆర్ గారే" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్ రఘువీర్ సింగ్ గారు, ఓదెల మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్, కాల్వ శ్రీరాంపూర్ మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, ఎలిగేడు మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు, మాజీ ఎంపీపీ సంపత్, సింగల్ విండో చైర్మన్ సందీప్ రావు, పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజకుమార్, మండల అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, ఐరెడ్డి వెంకట్ రెడ్డి,జిల్లా trsv యూత్ ప్రెసిడెంట్ కొయ్యడ సతీష్ గౌడ్, బోయిని రాజమల్లయ్య, సుర శ్యామ్,మైలారం నారాయణ, సలేంద్ర రాములు యాదవ్, తీగల సదయ్య, ముత్యాల రాజయ్య, మేడగుని శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్ మోబిన్, పెంచల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, కార్తీక్, బిక్షపతి, స్వామి, సరేష్ ,బికమ్ ప్రశాంత్, శ్రీనివాస్, ఖాదర్ ఖాన్, వెన్నం రవీందర్, వడ్డపల్లి తిరుపత్, కాశీపక వాసు, లవన్, మధు, ప్రసాద్, సతీష్.

## దిక్షా-దివాస్ సందర్భంగా కేసిఆర్ చిత్రపటానికి క్షిరాభిషేకం



ధర్మపురి నవంబర్ 29(వుదయం విలేకరి): మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో కేసిఆర్ దిక్షా-దివాస్ నవంబర్ 29ని పురస్కరించుకుని కేసిఆర్ చిత్రపటానికి క్షిరాభిషేకం చేసి నవంబర్ 29 దీక్షా ఫలితంగా డిసెంబర్ 9 ప్రకటన,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, తెలంగాణ ఉద్యమంలో కేసిఆర్ పోరాటాన్ని, నాటి ఉద్యమ స్మృతులను నెమరు వేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కార్యనిర్వాహక కార్యదర్శి బిసగొని శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి ఆశోక్ రావు, తిమ్మాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మకంటి గంగారాం, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బోజ్జ మహేష్, మాజి వార్డు సభ్యులు పిట్ట ప్రేమ్ సాగర్.

# డిసెంబర్ 31లోపే ఆసుపత్రి రిన్నోవేషన్ పనులు పూర్తి చేయాలి.. జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, రామగుండం, నవంబర్-29(వుదయం ప్రతినిధి) డిసెంబర్ 31 లోపే ఆసుపత్రి రిన్నోవేషన్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం గోదావరిఖని (రామగుండం) ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గోదావరిఖని (రామగుండం) జనరల్ ఆసుపత్రిలో చేపట్టిన రినోవేషన్ పనులు డిసెంబర్ 31 నాటికి పూర్తి కావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి వద్ద నిర్మాణం పూర్తి చేసుకున్న క్రిటికల్ కేర్ భవనంలో అవసరమైన పరికరాలను త్వరగా తెప్పించుకొని సేవలు ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ , బ్లడ్ బ్యాంక్, సదరం బ్లాకు ను పరిశీలించారు. ఆసుపత్రి పాత భవనం వెనక సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని అన్నారు. అనంతరం రామగుండం మండలం మల్యాలపల్లి లోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల హాజరు వివరాలు మధ్యాహ్న భోజనం నాణ్యత ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు అన్ని సబ్జెక్టులలో అవగాహన పెంపొందించాలని ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా. అరుణ, ఆర్.ఎం.ఓ డాక్టర్ కృపా బాయ్, ఇంచార్జ్ ఆర్.ఏం.ఓ. డాక్టర్ రాజు, టి.ఎస్.ఎం.ఐ.డి.సి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వనరులపై కాంగ్రెస్ విధ్వంసం
## మానేరు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు అంబటి కరుణాకర్ రెడ్డి




పెద్దపల్లి, నవంబర్ 29(వుదయం ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం,కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలాల మధ్య మానేరు నదిపై రూ.24 కోట్లతో నిర్మించిన గుంపుల-శంభునిపల్లి చెక్ డ్యామ్ ధ్వంసం కావడంపై జరుగుతున్న రాజకీయ ఆరోపణలను కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మానుకోవాలని, దీనిపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మానేరు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు అంబటి కరుణాకర్ రెడ్డితో కలిసి మాట్లా డుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదలైన ప్రకృతి వనరుల విధ్వంస రచనను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తోందని, ముఖ్యంగా ఇసుక దోపిడీ మరింత పెరిగిందని ఆ రోపించారు. బీఆ ర్ఎ స్ హయాంలో అక్రమ ఇసుకదందాకు వ్యతిరేకంగా ఎన్జీటీలో పోరాటంచేయగా,న్యాయస్థానం సంబంధిత అధికారులకు రూ.50 కోట్ల జరిమానా విధించిందని గుర్తు చేశారు. ఈ కేసు ప్రస్తుతం సుప్రీంకోర్టులో పెం డింగ్‌లో ఉంది. ప్రస్తుత పెద్దపల్లి ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యే ఇద్దరూ తోడుదొంగలని, మానేరు పేరు చెప్పి రూ.కోట్లు కొల్లగొట్టారని విమర్శించారు.చెక్ డ్యామ్ కూలిపోవడంపై స్థానిక ఎన్నికల లబ్ధి కోసం నాయ కులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు తప్ప రైతులకు మేలు చేసే ఆలోచన లేదన్నారు.చెక్ డ్యామ్‌కు నష్టం జరిగిందని ఇరిగేషన్ డీఈ నవంబర్ 22న జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో రూ.3 కోట్ల ఆస్తి నష్టంపై ఫిర్యాదు చేశారని సురేష్ రెడ్డి తెలిపారు.నవంబర్ 23న తీసిన ఫోటోలలో,చెక్ డ్యామ్ పక్కన జిలెటిన్ స్టిక్స్ పెట్టి పేల్చినట్లుగా స్పష్టంగా కనిపిస్తున్నాయని ఆధారాలను చూపించారు.చెక్ డ్యామ్ కూలింది పేలుడు వల్లనా లేక గత ప్రభుత్వంలో జరిగిన నాణ్యత లోపం వల్లనా అనేదానిపై ప్రభుత్వం వెంటనే నిపుణుల కమిటీని వేసి,సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.చెక్ డ్యాము పేల్చివేతపై న్యాయ విచారణ జరిపించడానికి ఎమ్మెల్యే విజయరమణారావు ఎందుకు వెనకాడుతున్నారని ప్రశ్నించారు. జిలెటిన్ స్టిక్స్ వినియోగించి పేల్చారని ఇరిగేషన్ అధికారులు, నాణ్యతా లోపమని ప్రస్తుత ఎమ్మెల్యే,కాంగ్రెస్ నేతలే కూల్చారని బీఆర్ఎస్ నేతలు ఒకరిపై ఒకరు ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.చెక్ డ్యాము పేల్చివేయడం వల్ల వాగులో చుక్కనీరు లేకుండా పోయిందని, భూగర్భ జలాలు 2-3 మీటర్ల లోతుకు వెళ్ళిపోయాయని,రబీ పంట కోసం నాటు వేసుకున్న రైతులకు నీటి భద్రతపై ఆందోళన నెలకొందని,రైతుల కంట కన్నీరు తూడిచేదెవరని నిలదీశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కట్టిన ఐదు చెక్ డ్యామ్‌లలో మూడు కొట్టుకుపోయాయని గుర్తు చేశారు.గుంపుల వద్ద చెక్ డ్యాం పేల్చివేసిన వారినెవ్వరినీ వదిలిపెట్టబోమని, న్యాయస్థానంలో దోషులుగా నిలబెడతామని సురేష్ రెడ్డి హెచ్చరించారు.ఓదెల మండలం మడక వద్ద రూ.13.5 కోట్లతో కట్టిన చెక్ డామ్‌తో సహా కూలిపోయిన చెక్ డామ్‌లను పునర్నిర్మించాలని,నిర్వహణకు మరియు నిఘా కోసం ప్రత్యేక వ్యవస్థ ఉండాలని డిమాండ్ చేశారు.వందలకోట్లు పెట్టి నిర్మిస్తున్న చెక్ డ్యాములపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం పట్ల తీవ్ర అసహనం తెలిపారు.జిల్లా స్థాయి సాండ్ కమిటీ చైర్మన్ అయిన కలెక్టర్ పూర్తి బాధ్యులు అవుతారని హెచ్చరిస్తూ,రాజకీయాలకు అతీతంగా,ప్రజా ధనం వృథా కాకుండా,ఈ ప్రాంత రైతుల పక్షాన ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

# పట్టణ అభివృద్ధికి శరవేగంగా అడుగులు: మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ధర్మపురి నవంబర్ 29 (వుదయం విలేకరి): పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తుందని,కొన్నిఅభివృద్ధి పనులు ప్రగతి దశలో ఉన్నాయని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విద్య వైద్య రంగానికి నూతన వసతులు కలిపిస్తామని,ధర్మపురి డంపింగ్ యార్డు తరలింపునకు చర్యలు వేగవంతం చేస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.శనివారంధర్మపురి మండల కేంద్రంలోని గోదావరి ఒడ్డున ఉన్న డంపింగ్ యార్డు సమస్యను స్థానిక నాయకులు వివరించడంతో, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వెంటనే స్పందించారు. ఈ మేరకు సంబంధిత అధికారులతో పాటు, హైదరాబాదు నుండి ప్రత్యేక రీసైక్లింగ్ నిపుణులను పిలిపించి డంపింగ్ యార్డు పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డును పూర్తిగా తరలించే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆధునిక రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఎన్నికల నియమావళి ముగిసిన వెంటనే శాఖాధికారులు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి,అమలు కార్యక్రమాలను ఖరారు చేస్తామని స్పష్టం చేశారు.రానున్న గోదావరి పుష్క రాలను దృష్టిలో ఉంచుకొని ప్రభు త్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంద ని మంత్రి పేర్కొన్నారు.పుష్కరాల ఏర్పాట్లు హడావిడిగా కాకుండా ప్రత్యేక నిధులు కేటాయించి సమగ్రంగా పూర్తి చేస్తాం అని తెలిపారు. అదేవిధంగా శివరేజి ప్లాంట్ ఏర్పాటు పనులు కూడా ప్రగతి దశలో ఉన్నాయని చెప్పారు.డంపింగ్ యార్డు తరలింపు, రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు కోసం ఎంత నిధులు అవసరమైనా ప్రభుత్వం వెనుకాడదని మంత్రి స్పష్టం చేశారు.అభివృద్ధి కార్యక్రమాలలోభాగంగాధర్మపురిలో విద్యా, వైద్య రంగాలకు నూతన వసతులు కల్పిస్తామని తెలిపారు.

ధర్మపురి లో డిగ్రీ కళాశాల మంజూరు కాగా, జూన్ నెల నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయని,మండ లంలో పోస్ట్ మార్టం యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు,నైట్ కళాశాల ప్రారంభానికి కూడా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు,యువత తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్లలోని వ్యర్థాలను వర్మీ కంపోస్ట్ తయారీకి వినియోగించాలి: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్



ధర్మపురి నవంబర్ 29 (వుదయం విలేకరి): ఇళ్లలోని వ్యర్థాలను వర్మీ కంపోస్ట్ తయారీకి ఉపయోగించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ అన్నారు. శనివారం ధర్మపురి పట్టణం లోని డంపింగ్ యార్డును సందర్శించా రు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో ఉత్పత్తి అవుతున్న చెత్తను సకాలంలో డంపింగ్ యార్డ్ కు తరలించాలని సూచించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విధానాలను కచ్చితంగా అమలు చేయాలని అధికా రులను ఆదేశించారు.ప్రతి ఇంటి నుంచి స్వచ్ఛ ఆటోల కార్మికులు తడి పొడిచెత్త తో పాటు ఇతర వ్యర్థాలను వేరు చేసి తరలించాలని ఆదేశించారు.మంగళ వారం,శుక్ర వారం రెండు రోజులు పొడిచెత్తను ఇళ్ల నుంచి సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలన్నారు. ప్రతి రోజు వార్డు ఆఫీసర్లు,జవాన్లు తప్పకుం డా వార్డులను పర్యవేక్షణ చేపట్టాలని శుభ్రత చర్యలను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. సమైక్య సంఘా ల లీడర్లు,ఆర్పీలు ఈ అంశాన్ని ప్రత్యేక ఏజెండాగా చేర్చి మహిళలకు అవగాహన కల్పించాలన్నారు.ఇంటి నుంచి వేరు చేసిన తడిచెత్తను వర్మీ కంపోస్టు తయారీలో వినియోగించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ తో పాటు జీవ ఎరువుల తయారీకి దోహదం అవుతుందని సూచించా రు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు,మున్సిపల్ మేనేజర్ గంగాధర్, సానుటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వాగ్దానాల ఉల్లంఘనపై జర్నలిస్టుల ఆగ్రహం
## జర్నలిస్టుల మహాధర్నా కరపత్రాల ఆవిష్కరణ



పెద్దపల్లి, నవంబర్ 29: (వుదయం ప్రతినిధి)తెలంగాణ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 3న హైదరాబాదులో జరగనున్న చలో హైదరాబాద్ మహాధర్నాను విజయవంతం చేయాలని టీయూడబ్ల్యూజే-ఐజేయూ పెద్దపల్లి జిల్లా కమిటీ పిలుపునిచ్చింది.ఈ నేపథ్యంలో, శనివారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద జర్నలిస్టులు ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు అనంతరం మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే-ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, జిల్లా అధ్యక్షులు మల్లావర్జుల వంశీ విద్యానంద్,జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ దాసు అశోక్ మాట్లాడుతూ, రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులు రాష్ట్రం ఏర్పడ్డాక తమ సమస్యల విషయంలో ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందని విమర్శించారు. రాష్ట్రం లోని జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా డిసెంబర్ 3న హైదరాబాదులోని మాసాబ్ ట్యాంక్ రాష్ట్ర సమాచార కమీషనర్ కార్యాలయంవద్ద ఉదయం 10గంటలకు జరిగే మహాధర్నాకు జాతీయ, రాష్ట్ర,జిల్లా, మండల కమిటీల నాయకులు, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతంచేయాలని వారు కోరారు. ఇప్పటికైనా ప్రభు త్వం సానుకూలంగా స్పందించకపోతే, ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి, క్రియాశీలక పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకౌన్సిల్ సభ్యులు కోల లక్ష్మణ్ గౌడ్, టికె.శ్రీనివాస్,రాష్ట్ర మఫిషియల్ కమిటీ సభ్యులు సామల హరికృష్ణ,పెద్దపల్లి మండల అధ్యక్షుడు వీరమల్ల విద్యాసాగర్ రావు,ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్ తో పాటు జిల్లా,మండల కమిటీల నాయకులు, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఏకగ్రీవం వల్ల ఎవరికి లాభం

గద్వాల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి)జోగులంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం పుటాన్‌దొడ్డి గ్రామం సామాజిక కార్యకర్త మందజగన్నాథం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు ఎందుకు పెడుతున్నట్టు దీనికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇవ్వాలి ఎందుకంటే గ్రామపంచాయతీ ఎన్నికలు అనేది గవర్నమెంట్ నిర్ణయించినప్పటికీ ప్రజలు ఏ నాయకునికి ఏ వ్యక్తికి ఓటు వేస్తే గ్రామం అభివృద్ధి చెందుతుంది అనేది ప్రజలకు తెలుసు. అలాంటి దాని గ్రామాల్లో ఉన్న బడా నాయకులు లక్షల లక్షలు వేలంపాట ద్వారా గ్రామాన్ని కొనేస్తున్నారు మరి అలాంటప్పుడు గ్రామంలో ఉన్న ప్రజలు ఎవరికి ఓటేయాలి అంటే ఇక్కడ అర్థం ఏంది? ఓటు ఆ గ్రామానికి లేదు అని అర్థం అంతే కదా వేలంపాట ద్వారా గ్రామాన్ని కొన్న తర్వాత గ్రామ ప్రజలు ఎవరికి ఓటు వేయాలి అవసరం లేదు అలాంటప్పుడు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గ్రామాలలో ఎక్కడ కూడా అవినీతి జరగకుండా వేలం పాట జరగకుండా ఏకగ్రీవం జరగకుండా సామాన్య ప్రజలు ఎన్నుకున్న వారికి ఓటు వేస్తారు అనే విధానం బట్టి ఎన్నికలు జరిగించడానికి సంసిద్ధమయింది.మరి అలాంటప్పుడు మరి గవర్నమెంట్ ను కూడా ధిక్కరిస్తున్నట్టనే కదా. మరి అలాంటప్పుడు అధికారులు ఏం చేస్తున్నట్టు ఇప్పుడు డబ్బున్న బడా నాయకులు వేలం పాటలు పాడి గ్రామం కొనేస్తారు ఆడబ్బు ఎక్కడ చెల్లుతుంది ఆ డబ్బు ఎవరికి చెందుతుంది ఆ డబ్బు ద్వారా ఏంపని చేస్తారు ఆ డబ్బు ద్వారా ఏం అభివృద్ధి చెందుతుంది అనేది కూడా స్పష్టంగా గ్రామ ప్రజలకు తెలియాలి. డైరెక్ట్ గా ప్రభుత్వమే మీ గ్రామంలో ఎలాంటి ఓటు జరగదు ఏకాగ్రం ఫలాని వ్యక్తిని మేమే ఎన్నుకున్నామని చెప్పండి.మీరే ఎన్నుకొని ఆ డబ్బు గ్రామపంచాయతీకి ఇచ్చి ఆ గ్రామ పంచాయతీకి ఏం పనులు చేస్తారో మీ ద్వారానే చెప్పండి. డబ్బున్న నాయకులు వేలం పాటలు పాడి ఈ విధంగా చేస్తూ ఉంటే సామాన్య ప్రజలు సామాన్య అణగారిన వ్యక్తులు ఎవరు కూడా సర్పంచులకు దిగకూడదా డబ్బున్న నాయకుడే దిగితే మరి లేనోడిని పరిస్థితి ఏంది అంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగాన్ని అట్టడుగుతున్నట్టునే కదా అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగంలో ప్రతి వ్యక్తికి ఓటు అనే ఆయుధాన్ని ప్రజలకు ఇచ్చాడు ఆ ఆయుధాన్ని బడా నాయకులు దొరునియోగం చేస్తూ డబ్బు ఆశ చూపించి కొందరిని బడా నాయకులను వెంటబెట్టుకొని ఆ వ్యక్తుల ద్వారా గ్రామాన్ని ప్రజలను మభ్యపెడుతూ డబ్బు చూపించి ఆశ చూపించి వారిని ఏదోవిధంగా చేస్తూ గ్రామాన్ని దుర్వినియోగం చేయడానికి పునుకుంటున్నారు.గ్రామం కొరకు గ్రామ అభివృద్ధి కొరకు సర్పంచ్ చేయాలని ఆశ కలిగిన ఆశ భావనులు వారి ఆశయ ములను తొక్కేస్తున్నారు డబ్బున్నవారే సర్పంచ్లు అయితే మిగతావారు గ్రామానికి అవసరం లేదా ఒకసారి ప్రభుత్వం కూడా ఆలోచన చేయాలి. ఇలా డబ్బున్న వ్యక్తులే గ్రామాల్లో బరిలోకి దిగితే మరి మిగతావారు ఎందుకు సామాన్య ప్రజల యొక్క పరిస్థితి ఏమిటి? నాయకులే డబ్బున్న వారిని గ్రామాల్లో పెడితే మరి డబ్బు లేని పరిస్థితి ఏంటి? అంటే దీనిబట్టు చూస్తే ఉన్నవాడు ఉన్నట్టుగానే ఉండాలా లేని వాడు లేనట్టుగానే ఉండాలా అనే అర్థమవుతుంది ప్రభుత్వ అధికారులు కూడా ఇంత దుర్యోగమైనటువంటి గ్రామాలలో జరుగుతుంటే చూస్తూ చూడనట్టుగా వెళ్ళిపోతున్నారు.అంతే కదా గ్రామాన్ని అభివృద్ధి చేయండి గ్రామాన్ని చేయండి. జరగనై ఉండగా గ్రామాల్లో కొందరు బడా నాయకులు డబ్బు ఉన్నవారు కొందరు పెద్దలను వారికి అనుకూలతగా చేసుకొని గ్రామాల్లో ప్రజలను మభ్యపెడుతూ ఏకగ్రీవం చేసుకునే విధంగా వస్తున్నారు.కాని కెవలం గ్రామ స్థాయిలోనే ఉందాఎక గ్రీవలు లేక ఎంపీటీసీ ఎంపీల దాక ప్రభుత్వం ఎన్నికల అధికారులు ఎకమై వేలంపాటల ద్వారా వచ్చే ఆధాయం ప్రభుత్వలు అభివృద్ధి పనులకు వాడుకోవచ్చుకదా ప్రజల ప్రణలు కాపాడుకోవచ్చు అల్కాహల్ మందు అనే మహామ్మ రిని పూర్తిగా నీషేదించవచ్చు కదా ప్రభుత్వ ఆధికారులు ఎన్నికల ఆధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలు మేదవీ వర్గలు ఆలోచించండి మహాప్రభోఉమ్మడి రాష్ట్రంలో తాగు సాగు కరెంటుకు ఇబ్బంది ఉండేవి.

# డిసెంబరు 3న హుస్నాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
## సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్ ( వుదయం) నవంబర్ 29 హుస్నాబాద్: డిసెంబరు 3వ తేదీన హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమం శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ సభ ఏర్పాట్లను పరిశీలించారు. శనివారం ఆయన స్థానిక నాయకులతో కలిసి అక్కన్నపేట రోడ్డు వద్ద ఏర్పాటు చేయనున్న బహిరంగ సభ స్థలానికి చేరుకుని పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు పలు సూచనలు చేశారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, సభకు హాజరయ్యే వేలాది మంది ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.వాహనాల పార్కింగ్ కోసం తగినంత స్థలం కేటాయించి, పార్కింగ్ సౌకర్యాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. సభ ఏర్పాట్లను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకరులతో మాట్లాడారు... ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా, ఈ రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, భవిష్యత్తులో చేయబోయే పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుస్నాబాద్ సభలో ప్రజలకు వివరిస్తారని తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గానికి సంబంధించి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు జరుగుతాయని వెల్లడించారు.ఈ పర్యటన హుస్నాబాద్ ప్రాంత ప్రజల ఆకాంక్షలు, ఇతర సమస్యలను నెరవేర్చే దిశగా ఉంటాయని అన్నారు. హుస్నాబాద్ ప్రాంతం నాలుగు జిల్లాలకు కేంద్రంగా ఉందని... ఈ ప్రాంతాన్ని విద్య, వైద్యం, పారిశ్రామికీకరణ, ఉపాధి కల్పన, సాగునీటి రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం అని మంత్రి వివరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు కేబినెట్ మంత్రులంతా హాజరవుతారని, నియోజకవర్గ ప్రజలంతా పెద్ద సంఖ్యలో సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.




# బిజినెస్



## అమెజాన్‌లో 30వేల ఇ-కామర్స్ దిగ్గజం




అమెజాన్ మరోసారి భారీ స్థాయి లో ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమవుతోంది. కంపెనీలో సుమారు 30,000 మంది కార్పొరేట్ ఉద్యోగుల కోత ఉండొచ్చ ని సమాచారం. ఇది మొత్తం 3.5 లక్షల కార్పొరేట్ సిబ్బందిలో దాదాపు 10%వాటాను కల్గి ఉంటుంది. 2022 ఈ చర్య హెచ్‌ఆర్ (పీపుల్ ఎక్స్‌పీరియన్స్ అండ్ టెక్నాలజీ), డివైసెస్ అండ్ సర్వీసెస్, ఆపరేషన్స్ విభాగాలపై కరోనా మహమ్మారి సమయంలో అధిక నియామకాలు జరిగాయని, దీంతో ఇప్పుడు వాటిని సమతుల్యం చేసే పనిలో ఉన్నామని కంపెనీ తెలిపింది. ప్రస్తుతం అమెజాన్‌లో మొత్తం 15.5 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. మరిన్ని కనుగొనండి ఆధ్యాత్మిక కంటెంట్ వ్యాపార వార్తల సేవలు రాజకీయ నాయకుల ఆత్మకథలు జిల్లా వార్తలు సేవ కెరీర్ గైడెన్స్ రాజకీయ విశ్లేషణ పుస్తకాలు రాష్ట్ర వార్తలు సేవ స్థానిక ఎన్నికల సమాచారం సేవలు తెలంగాణ వార్తలు స్థానిక ఈవెంట్ టిక్కెట్లు ఉద్యోగుల తొలగింపు ప్రభావం ఉండే గ్రూప్ మేనేజర్ల కు తెలియజేయగా, మంగళవారం నుండి ఉద్యోగులకు ఇమెయి ల్ నోటీసులు పంపడం ప్రారంభించారు. కంపెనీ సిఇఒ ఆండీ జాస్సీ మాట్లాడుతూ, ఎఐ సాధనాల వినియోగం పెరుగుతుండటంతో పునరావ౦త పనుల్లో మరిన్ని ఉద్యోగాల కోతలు సంభవించే అవకాశం ఉందని అన్నారు. అదే సమయంలో అమెజాన్ తక్కువ మంది కార్మికులతో గిడ్డంగులను నిర్మించాలనే ప్రణాళికలో ఉంది. 2027 నాటికి 75 శాతం కార్యకలాపాలను ఆటోమేట్ చేయాలని సంస్థ లక్ష్యంగా చేసుకుంది. రోబోలు ప్రతి ఉత్పత్తిపై సుమారు రూ.2.5 వరకు ఆదా చేయగలవని అంచనా. దీంతో కంపెనీ 2025–2027 మధ్య రూ. 1 లక్ష కోట్లు వరకు ఆదా చేసేందుకు అవకాశముందని నివేదికలు చెబుతున్నాయి.

## మళ్లీ భారీగా పెరుగుతున్న వెండి, బంగారం ధరలు..



బంగారం కొనుగోలుదారులకు బ్యాడ్ న్యూస్.. ఇటీవల వెండి, పసిడి ధరలు తగ్గినట్లే తగ్గి మళ్లీ పరుగులు పెడుతున్నాయి.తాజాగా బంగారం, వెండి ధరలు మరోసారి భారీగా పెరిగాయి. దీంతో తులం గోల్డ్ ధర లక్ష 30 వేల రూపాయలకు చేరుకోగా.. వెండి రెండు లక్షల రూపాయలకు చేరువైంది. శనివారం హైదరాబాద్ మార్కెట్ లో 24 క్యారెట్ల 10 గ్రాములు బంగారం ధరపై రూ.1,360 పెరగగా.. 22 క్యారెట్ల 10 గ్రాములు గోల్డ్ ధరపై రూ.1,250 పెరిగింది. ఇక, వెండి ధరపై ఏకంగా 9 వేల రూపాయలు పెరిగింది. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే.. హైదరాబాద్ నగరంలో 24 క్యారెట్ల 10 గ్రాములు బంగారం ధర రూ.1,29,820కి చేరుకోగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,19,000కు పెరిగింది. ఇక, కేజీ వెండి ధర రూ.1,92000కు దూసుకెళ్లింది. విజయవాడలోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

## అమెరికా, ఈయూలతో చురుగ్గా చర్చలు వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్



దిల్లీ: అమెరికా, ఐరోపా సమాఖ్య (ఈయూ) వంటి పలు వాణిజ్య భాగస్వాములతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల (ఎఫ్‌టీఏ)పై భారత్ చురుగ్గా చర్చలు జరుపుతోందని వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూశ్ గోయల్ తెలిపారు. 'భారత్ తన విశ్వసనీయ వాణిజ్య భాగస్వాములతో ఈ ఒప్పందాల కోసం పనిచేస్తోంది. తద్వారా ఆర్థిక బంధాలను బలోపేతం చేసుకుంటుంద'ని అన్నారు. సుమారు 50 దేశాలు, దేశ బ౦ందాలతో ఎఫ్‌టీఏ కోసం భారత్ చర్చలు జరుపుతోందని అన్నారు. డొనాల్డ్ ట్రంప్ నేత౦త్వంలోని అమెరికా ప్రభుత్వం భారత వస్తువులపై 50% దిగుమతి సుంకాన్ని విధించిన సంగతి తెలిసిందే. గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్(జీసీసీ) కూడా మనదేశంతో వాణిజ్య ఒప్పంద చర్చలపై ఆసక్తిగా ఉందని మంత్రి అన్నారు. యూఏఈతో ఇప్పటికే ఒక విస్త౦త స్థాయి వాణిజ్య ఒప్పందాన్ని భారత్ అమలు చేస్తుండగా, ఒమన్‌తో చర్చలు పూర్తి కావొస్తున్నాయి. బహ్రెయిన్, ఖతర్‌తో చర్చల్లోకి అడుగుపెట్టాం. 'ఆరు దేశాల గ్రూపు (జీసీసీ) కూడా చర్చల్లో ఉంది. న్యూజిలాండ్‌తోనూ మాట్లాడుతున్నాం. అమెరికా, 27 దేశాల ఈయూతోనూ చురుగ్గా చర్చల్లో పాల్గొంటున్నామ'ని ఫిక్కీ వార్షిక సాధారణ సమావేశంలో మంత్రి చెప్పారు.డిసెంబరు చివరకు అమెరికా–భారత్ ఒప్పందంవాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్భారత్–అమెరికా మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని (బీటీఏ) ఈ ఏడాది చివరిలోగా ఖరారు చేసుకోగలమని భారత్ భావిస్తోంది. ఇందుకు సంబంధించిన చర్చలు ముందస్తు దశలో ఉన్నాయని వాణిజ్య కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ ఫిక్కీ సమావేశంలో తెలిపారు. 'చర్చలు ముందుకెళుతున్నాయి. ఈ క్యాలెండర్ సంవత్సరంలోనే ఒక పరిష్కారానికి రావొచ్చని ఇరు దేశాలు చాలా ఆశావహంగా ఉన్నాయ'ని అన్నారు. చివరి నిమిషంలో అడ్డంకులు ఏర్పడొచ్చనీ హెచ్చరించారు. 'ఏ వాణిజ్య చర్చలూ తుది గడువులోగా జరిగినట్లు దాఖలాలు లేవు. ఏదో ఒక అంశంపై పరిష్కారం కుదరకపోవడమే అందుకు కారణమవుతుంద'ని అన్నారు.

## సూచీలకు అతిస్వల్ప నష్టాలు

తీవ్ర ఒడుదొడుకుల మధ్య సాగిన ట్రేడింగ్‌లో సూచీలు అతిస్వల్ప నష్టాలతో ముగిశాయి. జులై– సెప్టెంబరు త్రైమాసిక జీడీపీ గణాంకాల నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తతతో వ్యవహరించడం ఇందుకు కారణం. విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగడం, విదేశీ మార్కెట్ల నుంచి మద్దతునిచ్చే సంకేతాలు లేకపోవడమూ ప్రభావాన్ని చూపింది. అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 9 పైసలు తగ్గి 89.45 వద్ద స్థిరపడింది. బ్రెంట్ ముడి చమురు 0.27% నష్టంతో 63.17 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లలో




దక్షిణ కొరియా, హాంకాంగ్ మినహా మిగతా దేశాల సూచీలు లాభాల్లో ముగిశాయి. ఐరోపా మార్కెట్లు లాభాల్లోనే ఆరంభమయ్యాయి. బీఎస్‌ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.2000 కోట్లు పెరిగి, రూ.474.35 లక్షల కోట్ల (5.30 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది. తీవ్ర ఒడుదొడుకులు.. బీఎస్‌ఈ సెన్సెక్స్ (క్రితం ముగింపు 85,720.38) స్వల్ప లాభాలతో 85,791.55 పాయింట్ల వద్ద ఆరంభమైంది. వెంటనే నష్టాల్లోకి జారుకున్నా, మళ్లీ లాభాల్లోకి వచ్చింది. అక్కడ నుంచి ఒడుదొడుకుల మధ్య చలిస్తూ 85,969.89 పాయింట్ల వద్ద ఇంట్రాడే గరిష్ఠానికి చేరుకుంది. చివరకు 13.71 పాయింట్ల నష్టంతో 85,706.67 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 12.60 పాయింట్లు కోల్పోయి 26,202.95 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 26,280.75 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని, 26,172.40 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. వారం మొత్తం మీద సెన్సెక్స్ 475 పాయింట్లు, నిఫ్టీ 135 పాయింట్లు పెరిగాయి. 12 లాభాల్లో.. 18 నష్టాల్లో.. సెన్సెక్స్ 30 కంపెనీల షేర్లలో 12 లాభాల్లో, 18 నష్టాల్లో ముగిశాయి. పవర్‌గ్రిడ్ 1.39%, ఎటర్నల్ 0.83%, భారతీ ఎయిర్‌టెల్ 0.7%, యాక్సిస్ బ్యాంక్ 0.55%%, బజాజ్ ఫిన్‌సర్వ్ 0.42%, ఇన్ఫోసిస్ 0.41%, ట్రెంట్ 0.41% చొప్పున తగ్గాయి. మహీంద్రా అండ్ మహీంద్రా 2.07%, సన్‌ఫార్మా 1.2%, ఎస్‌బీఐ 0.69%, కోటక్ మహీంద్రా బ్యాంక్ 0.68%, హిందుస్థాన్ యునిలీవర్ 0.65% పెరిగాయి. బీఎస్‌ఈ రంగాల సూచీల్లో చమురు– గ్యాస్, టెలి కమ్యూనికేషన్, ఇంధనం, విద్యుత్, యుటిలిటీస్ డీలాపడ్డాయి. ఆరోగ్య సంరక్షణ, లోహ, సేవల రంగాల సూచీలు రాణించాయి. అదరగొట్టిన సుదీప్ ఫార్మాసుదీప్ ఫార్మా షేర్లు నమోదైన రోజే అదరగొట్టాయి. ఇష్యు ధర రూ.593తో పోలిస్తే, బీఎస్‌ఈలో 23.76% అధికంగా రూ.733.95 వద్ద ఈ షేర్లు నమోదయ్యాయి. తదుపరి 34.19% దూసుకెళ్లి రూ.795.80 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని చేరినా, చివరకు 30.47% లాభంతో రూ.773.70 వద్ద ముగిశాయి. ఎన్‌ఎస్‌ఈలోనూ ఈ షేరు 30.54% పెరిగి రూ.774.15 వద్ద స్థిరపడింది. తొలి రోజు కంపెనీ మార్కెట్ విలువ రూ.8,738.84 కోట్లుగా నమోదైంది. 60,000 పాయింట్ల చేరువకు బ్యాంక్ నిఫ్టీబ్యాంక్ నిఫ్టీ 60,000 పాయింట్ల మైలురాయికి చేరువయ్యింది. శుక్రవారం కూడా లాభాల్లో ముగిసిన ఈ సూచీ 59,897.50 పాయింట్ల వద్ద తాజా జీవన కాల గరిష్ఠాన్ని నమోదు చేసింది. ఈ ఏడాది మార్చిలో నమోదైన 52 వారాల కనిష్ఠమైన 47,702.90 పాయింట్లతో పోలిస్తే ఇప్పటికి 25% పెరగడం గమనార్హం.

## మరింత సురక్షితంగా డిజిటల్ బ్యాంకింగ్



డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థను మరింత సురక్షితం, సులభతరం చేయడంతో పాటు, ప్రమాణీకరించేందుకు రిజర్వ్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) సిద్ధమయ్యింది. ఇందుకోసం 'డిజిటల్ బ్యాంకింగ్ ఛానల్స్ ఆథరైజేషన్ డైరెక్షన్స్–2025' పేరుతో కొత్త మార్గదర్శకాలను ప్రకటించింది. 2026 జనవరి 1 నుంచి ఇవి అమల్లోకి వస్తాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) సహా, అన్ని వాణిజ్య బ్యాంకులకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, పేమెంట్స్ బ్యాంకులు, ప్రాంతీయ బ్యాంకులకు ఈ నిబంధనల నుంచి మినహాయింపు ఉంది. ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ సేవలను అందించడంలో ఏకరూపత, కఠిన నిబంధనలను తీసుకురావడమే ఈ మార్గదర్శకాల లక్ష్యం. భారతీయ బ్యాంకింగ్ వ్యవస్థకు ఇది ఒక కొత్త అధ్యాయంగా, ఖాతాదారులకు మరింత భద్రత, సౌకర్యం లభిస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆన్‌లైన్ ఛానల్స్ నియంత్రణతో పాటు లావాదేవీల భద్రత మెరుగుపర్చేందుకు ఆర్‌బీఐ ఈ చర్యలు తీసుకుంటోంది. వెబ్‌సైట్లు, మొబైల్ బ్యాంకింగ్ తదితరాలన్నీ ఈ మార్గదర్శకాల పరిధిలోకి వస్తాయి. 2025 చివరికి డిజిటల్ బ్యాంకింగ్ వినియోగదారులు 80 కోట్లకు చేరుకునే అవకాశం ఉందని ఆర్‌బీఐ అంచనా వేసింది.రెండు రకాలుగా...ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలను జనవరి 1 నుంచి రెండు రకాలుగా పరిగణించనున్నారు. చూడటానికే: ఖాతాదారుకు పరిమిత సేవలు మాత్రమే అందుబాటులో ఉండటం. అంటే, తన ఖాతాలో ఉన్న నగదు నిల్వ చూసుకోవడం, ఖాతా స్టేట్‌మెంట్లు తీసుకోవడం లాంటివి. ఈ సౌకర్యం ఎంచుకున్నప్పుడు నిధుల బదిలీకి సంబంధించిన ఏ సేవలకూ ఖాతాదారుడిని బ్యాంకులు బాధ్యత చేయలేవు.లావాదేవీల సౌకర్యం: నిధుల బదిలీ, ఇతర బ్యాంకింగ్ సేవలన్నీ అందుబాటులో ఉండేలా అవకాశం ఉంటుంది.

## ఆ వార్తలకు ఎమోజీతో చెక్ పెట్టిన స్మృతి-పలాశ్



భారత మహిళల జట్టు స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన, మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ వివాహం వాయిదా పడిన విషయం తెలిసిందే. దీంతో వారు వివాహాన్ని పూర్తిగా రద్దు చేసుకున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఈ వార్తలకు స్మృతి–పలాశ్ దిష్టి రక్ష ఎమోజీతో చెక్ పెట్టారు. వారిరువురూ తాజాగా తమ ఇన్‌స్టాగ్రామ్ బయోలో దిష్టి రక్ష ఎమోజీ ని చేర్చుకున్నారు. దీంతో వారిరువురి మధ్య ఎటువంటి సమస్యలు లేవనే విషయంపై స్పష్టతనిచ్చినట్లైంది. ఇటీవల ఆమె ఇన్‌స్టా ఖాతాలో పెళ్లికి సంబంధించిన పోస్టులు కన్పించకపోవడం నెట్టింట చర్చనీయాంశంగా మారింది. పలాశ్‌తో ఎంగేజ్‌మెంట్‌ను ధ్రువీకరిస్తూ.. ఎంగేజ్‌మెంట్ రింగ్‌ను చూపిస్తూ స్మృతి పోస్టు చేసిన వీడియో ఆమె ఇన్‌స్టాలో కనిపించలేదు. ఇదే వీడియోను స్మృతి స్నేహితురాళ్లు జెమీమా, శ్రేయాంక కూడా సోషల్ మీడియా ఖాతాల నుంచి తొలగించడంతో పలాశ్‌కు, ఆమెకు మధ్య మనస్పర్థలు వచ్చాయంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. అదే సమయంలో పలాశ్ ముచ్చల్ మరో మహిళతో మంధానను కించపరుస్తూ చాట్ చేసినట్లు ఆరోపిస్తున్న స్క్రీన్‌షాట్లు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. దీంతో పలు వదంతులు వ్యాపించాయి. పెళ్లంటే నిప్పుతో చెలగాటమే..: ధోనీ వ్యాఖ్యలు వైరల్శుక్రవారం పలాశ్ తల్లి అమిత, ఓ ఆంగ్ల పత్రికతో మాట్లాడుతూ.. ఇప్పుడు అంతా బాగానే ఉందని, త్వరలో వారిద్దరి వివాహం జరుగుతుందని వివరించారు. స్మృతి మంధాన, పలాశ్ ముచ్చల్ ఇద్దరూ ప్రస్తుతం కష్టాల్లో ఉన్నారు. పలాశ్.. స్మృతిని అర్ధాంగిగా ఇంటికి తీసుకురావాలని కలలు కన్నాడు. నేను కూడా వారికి ప్రత్యేకంగా స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేసుకున్నా. ఇప్పుడంతా బాగానే ఉంది. వారిద్దరి వివాహం అతిత్వరలో జరుగుతుందిఽఅని ఆమె అన్నారు. ఈ సమయంలో స్మృతి–పలాశ్ ఇన్‌స్టాలో తమ బయోను అప్‌డేట్ చేయడం గమనార్హం.


## పెళ్లంటే నిప్పుతో చెలగాటమే..: ధోనీ వ్యాఖ్యలు వైరల్

టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ ఎంఎస్ ధోని బ్యాట్, వికెట్ కీపింగ్ విన్యాసాలతోనే కాదు.. తన హాస్య చతురతతోనూ అందరినీ ఆకట్టుకుంటాడు. ముఖ్యంగా పెళ్లి గురించి ఆయన పలు సందర్భాల్లో చేసిన సరదా వ్యాఖ్యలు అభిమానుల మోముల్లో నవ్వులు పూయించాయి. ప్రస్తుతం.. ఓ వివాహ వేడుకలో ధోని చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అలాగే అతడు వధూవరులకు కొన్ని సలహాలు, సూచనలు కూడా చేశాడు. పెళ్లి మంచిదే. ప్రస్తుతం మీరు వివాహం చేసుకునే హడావుడిలో ఉన్నారు. కొంతమంది



నిప్పుతో చెలగాటమాడాలనుకుంటారు. ఉత్కర్ష్ (పెళ్లి కొడుకు) కూడా వారిలో ఒకరుఽ అని ధోని అన్నాడు. దీంతో అక్కడున్నవారంతా ఒక్కసారిగా నవ్వుల జల్లులు కురిపించారు! అయితే నాకు ఈ విషయంలో మినహాయింపు ఉందని అనుకోకండి. నా భార్య కూడా ఇంతే. ఇక్కడ ఉన్న భర్తల అందరి పరిస్థితి కూడా ఇంతే. నువ్వు వరల్డ్ కప్ గెలిచావా? లేదా? అనేది ఇక్కడ అసలు విషయమే కాదుఽ అని ధోని అన్నాడు. దీంతో అక్కడున్నవారంతా మరోసారి నవ్వులు చిందించారు. ధోని–కోహ్లి ఓ షికారుఽతర్వాత ధోని.. వధువుకు కొన్ని సలహాలిచ్చాడు. ఽభర్త కోపంగా ఉన్నప్పుడు, మీరు ఏమీ అనకండి. భర్తల కోపం అయిదు నిమిషాల్లో చల్లారిపోతుంది. మీకు నా శుభాకాంక్షలుఽ అని తెలిపాడు. అయితే ఈ వివాహ వేడుక ఎప్పుడు జరిగిందో మాత్రం తెలియలేదు. కానీ సోషల్‌మీడియాలో మాత్రం ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది.

## అప్పటివరకు రో-కో ఆడొచ్చు



దిల్లీ: ఫిట్‌గా ఉన్నంతకాలం జట్టులో కొనసాగేందుకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలకు ఎలాంటి అడ్డంకి లేదని భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ అన్నాడు. 2027 ప్రపంచకప్‌లో స్టార్ ఆటగాళ్లు ఆడటంపై ఎదురైన ప్రశ్నకు అతడు బదులిస్తూ.. రోహిత్, కోహ్లి నాణ్యమైన ఆటగాళ్లు. అనుభవంపై నాకు నమ్మకం ఎక్కువ. ఎందుకంటే అది ఎక్కడా దొరకదు. రోహిత్, కోహ్లి ఎన్నో విజయాల్లో కీలక పాత్ర పోషించారు. వాళ్లకు పెద్ద టోర్నీల్లో ఎలా ఆడాలో తెలుసు. ప్రత్యర్థిగా రో–కోను ఎదుర్కొన్నా. ఎలా బౌలింగ్ చేయాలో తెలియక నిద్ర కూడా పట్టేది కాదు. 2027 ప్రపంచ కప్‌నకు ఇంకా చాలా సమయం ఉంది. వారి అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుంటే కచ్చితంగా ఈ కప్‌లో ఆడే జట్టులో ఉంటారు. ఫిట్‌గా ఉన్నంతవరకు వారు ఆడొచ్చుఽ అని మోర్నీ తెలిపాడు. టెస్టు క్రికెట్లో ఓటమిని మరిచిపోయి వన్డేలపై దృష్టి పెడితేనే జోరు మీదున్న దక్షిణాఫ్రికాను అడ్డుకోవచ్చని మోర్నీ పేర్కొన్నాడు.

## కెప్టెన్‌గా ఆయుష్ మాత్రె



దిల్లీ: అండర్–19 ఆసియా కప్‌లో పాల్గొనే భారత యువ జట్టుకు ఆయుష్ మాత్రె సారథ్యం వహించనున్నాడు. డిసెంబరు 12 నుంచి 21 వరకు దుబాయ్‌లో ఈ టోర్నీ (వన్డేలు) జరగనుంది. విహాన్ మల్హోత్రా వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. భారత్ తరపున యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాడు. వచ్చే ఏడాది జనవరి– ఫిబ్రవరిలో జింబాబ్వే, నమీబియాలలో జరిగే అండర్–19 ప్రపంచకప్‌కు ఈ టోర్నీ సన్నాహకంగా పనికొస్తుందని బీసీసీఐ భావిస్తోంది. సెప్టెంబరు– అక్టోబరులో ఆస్ట్రేలియాలో జరిగిన అండర్–19 టోర్నీలోనూ ఆయుష్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. భారత అండర్–19 జట్టు: ఆయుష్ మాత్రె (కెప్టెన్), వైభవ్ సూర్యవంశీ, విహాన్ మల్హోత్రా (వైస్ కెప్టెన్), వేదాంత్ త్రివేది, అభిజ్ఞాన్ కుందు (వికెట్ కీపర్), హర్‌వంశ్ సింగ్ (వికెట్ కీపర్), యువరాజ్ గోహిల్, కనిష్క్ చౌహాన్, ఖిలన్ పటేల్, నమన్ పుష్పక్, దీపేశ్, హెనిల్ పటేల్, కిషన్‌కుమార్ సింగ్, ఉద్ధవ్ మోహన్, ఆరోన్ జార్జ్, స్టాండ్‌బై: రాహుల్ కుమార్, హేమ్‌చుదేశన్, బి.కె.కిషోర్, ఆదిత్య రావత్.

# చక్కని ఆరోగ్యం

## పనీర్‌తో ప్రయోజనం



మనం వాడే ప్రతీ ఆహార పదార్థానికీ రకరకాల ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. వాటిలో భారతీయులు ఎక్కువగా వాడేది పనీర్. ఎంతో టేస్టీగా ఉండే పనీరుతో ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయో తెలుసుకుందాం. ఇది గుండెకు ఎంతో మంచిది, రక్తంలోని షుగర్ లెవెల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. ఉండే మెగ్నీషియం క్యాటలిస్టులా పనిచేస్తుంది, జీవ రసాయనిక చర్యల్ని ప్రోత్సహిస్తుంది. పన్నీర్‌లో ఉండే జింక్ రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికీ, జీర్ణక్రియకు, షుగర్‌ని కంట్రోల్ చెయ్యడానికీ, టెన్షన్లను తట్టుకోవడానికీ ఉపయోగపడుతుంది. ఇది ఎముకలకు బలాన్ని ఇస్తుంది. మనకు రోజూ అవసరమయ్యే కాల్షియం దీని ద్వారా లభిస్తుంది. ఇది పిల్లలు, పెద్దల్లో ఎముకలు పటిష్టంగా ఉండేలా చేస్తుంది. గర్భవతులు అత్యుత్తమైన ఆహారం పన్నీరు.పనీర్‌లో ఎక్కువగా ఉండే ప్రోటీన్‌లు శాఖాహారులకు శక్తినిస్తాయి. ఇందులో ఫాస్పరస్, ఫాస్ఫేట్‌లు జీర్ణక్రియను మెరుగుపరచి మలబద్ధకాన్ని తగ్గిస్తాయి. క్షణాల్లో శక్తిని ఉత్పత్తి చేసి, వాటిని వెలికి తీయడానికి సహాయపడతాయి. పనీర్ ఎక్కువగా ఉండే వే ప్రోటీన్.. ఎంతో ఆరోగ్యవంతమైనది. ప్లేయర్లు, ఎక్సర్‌సైజ్‌లు చేసేవారికి ఇది మేలు చేస్తుంది. ఇది చాలా నెమ్మదిగా జీర్ణం అవుతూ, నెమ్మదిగా శక్తిని ఇస్తుంది. అందువల్ల అథ్లెటిక్స్, బాడీ బిల్డర్‌లు, స్ప్రింటర్‌లు, ఆటలు ఆడే వారికి ఇది ఎంతో మేలైన ప్రోటీన్. రేచీకటిని నిరోధిస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఆకలి లేకపోవడాన్ని నిరోధిస్తుంది. అలాగే ప్రొస్టేట్ రుగ్మతలను పోగొట్టి, వివిధ రకాల అంటువ్యాధులకు విరుద్ధంగా పోరాడుతుంది. సెలీనియం ఎక్కువగా ఉండే వంటల్లో వేసుకొని తినడం వల్ల మన శరీరంలోకి విష వ్యర్థాలు రాకుండా ఉంటాయి. అలాగే రకరకాల వ్యాధుల నుంచి తప్పించుకోవచ్చు.

## ఈ విత్తనాలు బోలెడంతా లాభాలు



పుచ్చకాయ గింజల్లో ఉండే మెగ్నీషియం, మంచి కొవ్వులు ఒమేగా-3, ఒమేగా-6 గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. పుచ్చకాయ గింజల్లోని యాంటీ-ఆక్సిడెంట్లు, కొవ్వు ఆమ్లాలు చర్మాన్ని మెరిసేలా చేయడంలో సహాయపడతాయి. పుచ్చకాయ గింజల్లో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. పుచ్చకాయ గింజలలో ఉండే మెగ్నీషియం, ప్రోటీన్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. పుచ్చకాయ గింజలు శక్తిని పెంచుతాయి. ఇవి రోజంతా మిమ్మల్ని చురుకుగా ఉంచడంలో సహాయపడతాయి. వీటిలో ఉండే జింక్, మెగ్నీషియం శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. బలమైన రోగనిరోధక శక్తి శరీరాన్ని అనేక ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. పుచ్చకాయ గింజల్లో కేలరీలు చాలా తక్కువ. బరువు తగ్గడానికి చాలా సహాయపడుతుంది. మరోవైపు, శరీరానికి అవసరమైన రాగి, జింక్, పొటాషియం, మెగ్నీషియం , ఐరన్ వంటి ఖనిజాలు , పోషకాలు ఉన్నాయి. దీంతో శరీరంలో రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. పుచ్చకాయ గింజల్లోఅధిక స్థాయి మెగ్నీషియం ఉంటుంది. ఇది అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడబడుతుంది. ఇందులో ఉండే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, ప్రోటీన్, జింక్, ఫోలేట్, పొటాషియం, రాగి సహజ మల్టీవిటమిన్‌గా పనిచేస్తాయి.


## తక్కువ సమయంలో ఎక్కువ కేలరీలు

రోజూ వాకింగ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గడమే కాకుండా నిద్ర మెరుగుపడి మనసును తాజాగా ఉంచుతుంది. అందుకే మంచి ఆరోగ్యానికి వాకింగ్ చాలా అవసరమని చెబుతారు. అంతేకాకుండా, ప్రతిరోజూ వాకింగ్ చేయడం వల్ల బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. కాబట్టి ప్రతిరోజూ కొంత సమయం వాకింగ్‌కు సమయం కేటాయించడం చాలా ముఖ్యం. అందరికీ సులభమైన వ్యాయామం ఏదైనా ఉందంటే అది వాకింగ్. కానీ తక్కువ టైంలో మనం ఎక్కువ కేలరీలు బర్న్ చేయాలంటే ఎలానో చాలా మందికి తెలియదు. కానీ ఇది చాలా సులభం, అదెలాగంటే మీరు నడిచే నడకలో కొన్ని మార్పులు చేయడం ద్వారా ఈజీగా తక్కువ టైంలో ఎక్కువ కేలరీస్ బర్న్ చేయొచ్చు. ఉదాహరణకు నడక వేగాన్ని పెంచడం ద్వారా ఎక్కువ కేలరీస్ బర్న్ చేయవచ్చు. ఇది మీ గుండె ఆరోగ్యానికి కూడా మంచిది.వేగంగా నడిచినప్పుడు, హార్ట్‌బీట్ పెరుగుతుంది. అలాగే కండరాలు మరింత కష్టపడి పనిచేస్తాయి. ఇది ఒక మోస్తరు వ్యాయామంలా అనిపించినప్పటికీ, ఇది ఎక్కువ కేలరీలను బర్న్ చేస్తుంది.వంపుతిరిగిన ప్రదేశాలలో నడవడం వల్ల కండరాలపై ఎక్కువ ఒత్తిడి పడుతుంది. కొండలపై, మెట్లపై లేదా ట్రెడ్‌మిల్‌పై లేదా వంపుతిరిగిన ప్రదేశాలపై నడిచినప్పుడు కోర్, గ్లూట్స్, హామ్ స్ట్రింగ్స్‌పై ఎక్కువగా ప్రభావం పడుతుంది. ఇది ఎక్కువ కేలరీలను బర్న్ చేయడానికి, కండరాల బలాన్ని పెంచడానికి సహాయపడుతుంది. పవర్ వాకింగ్ అంటే శక్తివంతమైన అడుగులు వేయడం.మోచేతులను 90-డిగ్రీల కోణంలో ఊపుతూ నడవడం, ఇలా నడవడం ద్వారా హార్ట్‌బీట్ పెరుగుతుంది. అలాగే శరీర కండరాలను సక్రియం చేస్తుంది, ఇది కూడా ఎక్కువ కేలరీలను బర్న్ చేయడానికి సహాయపడుతుంది. ఇంటర్వెల్ వాకింగ్ అంటే ఒక నిమిషం వేగంగా నడవండి, ఆపై రెండు నిమిషాలు నెమ్మదిగా నడవండి. ఇంటర్వెల్ వాకింగ్ వల్ల హృదయ ఆరోగ్యం మెరుగుపడుతుంది, తక్కువ సమయంలో ఎక్కువ కేలరీలు బర్న్ అవుతాయి. వాకింగ్ చేసేప్పుడు చేతిలో తేలికైన ఏదైనా వస్తువులను పట్టుకోండి. మీ చేతిలో ఉండే ఈ అదనపు బరువు కేలరీల బర్నింగ్‌ను పెంచుతుంది. అయితే ముఖ్యమైన విషయం ఏమిటంటే కండరాలను అతిగా శ్రమించకుండా ఉండటానికి తేలికపాటి బరువులతో ప్రారంభించడం ముఖ్యం..



## తస్మాత్ జాగ్రత్త..!

చాలా మంది జలుబును కొన్ని రోజుల్లో తగ్గిపోయే తేలికపాటి, హానిచేయని అనారోగ్యంగా భావిస్తారు. అయితే, జలుబు లేదా ఫ్లూ వంటి సాధారణ వైరల్ ఇన్ఫెక్షన్ కూడా కొన్నిసార్లు మీ గుండెపై తీవ్రమైన ఒత్తిడిని కలిగిస్తుందని, ఒక్కోసారి అది గుండెపోటుకు కూడా దారితీయవచ్చని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మారుతున్న వాతావరణంతో వైరల్ ఇన్ఫెక్షన్ల కేసులు పెరుగుతున్నందున, మీ శరీరం ముఖ్యంగా మీ గుండె అనారోగ్య సమయంలో ఎలా స్పందిస్తుందో అర్థం చేసుకోవడం తప్పనిసరి. జలుబు మీ గుండె ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో, సురక్షితంగా ఉండటానికి మీరు ఏలాంటి జాగ్రత్తలు తీసుకోవచ్చో తెలుసుకుందాం. జలుబు గుండెను ఎలా ప్రభావితం చేస్తుంది?: సాధారణ జలుబు మీ శరీరంలోకి ప్రవేశించి మీ శ్వాసనాళంలో వాపును కలిగించే వైరస్‌ల వల్ల వస్తుంది. జలుబు రోగనిరోధక వ్యవస్థ సంక్రమణతో పోరాడటానికి రసాయనాలను విడుదల చేస్తుంది. అయితే, ఇది మీ గొంతు లేదా ఊపిరితిత్తులకే పరిమితం కాదు. ఇది మీ రక్త నాళాలు, గుండెను కూడా ప్రభావితం చేస్తుంది. వాపు వల్ల ధమనులు ఇరుకుగా మారతాయి. దీనివల్ల రక్తం ప్రవహించడం కష్టమవుతుంది. ఇప్పటికే ధమనులలోని ప్లాక్‌లు పేరుకుపోవడం లేదా ధమనులు బలహీనపడటం, ఇది అడ్డంకుల ప్రమాదాన్ని పెంచుతుంది. ఇది గుండెపోటుకు దారితీస్తుంది. శ్వాసకోశ ఇన్ఫెక్షన్ వచ్చిన వారంలోనే, గుండెపోటు ప్రమాదం దాదాపు ఆరు రెట్లు పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ముఖ్యంగా ఇప్పటికే గుండె సమస్యలు ఉన్నవారిలో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది.శీతాకాలంలో ప్రమాదం ఎందుకు ఎక్కువగా ఉంటుంది?:శీతాకాలం జలుబు, గుండె సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. చల్లని ఉష్ణోగ్రతలు రక్త నాళాలను సంకోచిస్తాయి. రక్తపోటును పెంచుతాయి. గుండెను మరింత కష్టపడి పనిచేసేలా చేస్తుంది. వైరల్ ఇన్ఫెక్షన్లు, అదనపు వాపు, ఒత్తిడితో పాటు ముఖ్యంగా అధిక రక్తపోటు, మధుమేహం, ఊబకాయం లేదా అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారిలో గుండెపై ఎక్కువ ఒత్తిడిని కలిగిస్తాయి. చల్లని వాతావరణం వల్ల ప్రజలు ఇంటి లోపలే ఉండి తక్కువ వ్యాయామం చేస్తారు. దీనివల్ల గుండె పనితీరు మరింత తగ్గుతుంది. ధూమపానం లేదా సరైన ఆహారం తీసుకోకపోవడం కూడా ఈ పరిస్థితిని మరింత దిగజార్చుతుంది.ముందుగా తెలుసుకోవాల్సిన లక్షణాలు: చాలా మంది గుండెపోటు లక్షణాలను జలుబు వల్ల కలిగే బలహీనత లేదా అలసటగా అనుకుంటారు. కానీ, కొన్ని హెచ్చరిక సంకేతాలను ఎప్పుడూ విస్మరించకూడదు. మీరు ఈ లక్షణాలను అనుభవిస్తే జాగ్రత్తగా ఉండండి. వాటిలో నిరంతర ఛాతీ నొప్పి, ఒత్తిడి, తేలికపాటి శ్రమకు కూడా శ్వాస ఆడకపోవడం, ఆకస్మిక అలసట లేదా తలతిరగడం, చేతులు, మెడ లేదా దవడ వరకు ప్రసరించే నొప్పి, సక్రమంగా లేని హృదయ స్పందన, గుండె దడ వంటివి ఉన్నాయి. జలుబు లేదా ఫ్లూ సమయంలో లేదా తర్వాత ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.ఎవరికి ఎక్కువ ప్రమాదం ఉంటుంది?:ఎవరైనా దీని బారిన పడవచ్చు, అయితే, 40 ఏళ్లు పైబడిన వ్యక్తులు, మధుమేహం, అధిక రక్తపోటు లేదా కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు, కుటుంబపరంగా గుండె జబ్బుల చరిత్ర ఉన్నవారు, ధూమపానం చేసేవారు, నిశ్చల జీవనశైలి ఉన్నవారు, ఫ్లూ లేదా -19 వంటి వైరల్ ఇన్ఫెక్షన్ నుండి కోలుకుంటున్న వ్యక్తులు, తేలికపాటి ఇన్ఫెక్షన్ కూడా గుండెపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. క్రమం తప్పకుండా టెస్ట్‌లు చేసుకోవడం, సకాలంలో చికిత్స అవసరం.జలుబు, ఫ్లూ కాలంలో మీ గుండెను ఎలా కాపాడుకోవాలి?:మీ రోగనిరోధక శక్తిని పెంచుకోండి: సిట్రస్ పండ్లు, ఆమ్లా, అల్లం, వెల్లుల్లి, పసుపు వంటి విటమిన్లు అధికంగా ఉండే ఆహారాలను తినండి. ఇవి సహజంగా మీ రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి.హైడ్రేటెడ్ గా ఉండండి: మీ శరీరం నుండి విషాన్ని బయటకు పంపడానికి గోరువెచ్చని నీరు, హెర్బల్ టీ తాగండి.తగినంత విశ్రాంతి తీసుకోండి: అలసటను నిర్లక్ష్యం చేయకండి. కఠినమైన, అధిక శ్రమతో కూడి పనులు చేసే ముందు మీ శరీరం పూర్తిగా కోలుకునేలా చేయండి.ఎక్కువ చలిలో ఉండకూడదు: శీతాకాలంలో మిమ్మల్ని వెచ్చగా ఉంచుకోండి. గుండెపై ఒత్తిడి తెచ్చే ఆకస్మిక ఉష్ణోగ్రత మార్పులను నివారించండి.ఉప్పు, కొవ్వు పదార్థాలు తీసుకోవడం తగ్గించాలి: అధిక సోడియం, అనారోగ్యకరమైన కొవ్వులు రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. ఇది గుండెపై ఒత్తిడిని పెంచుతుంది.తగినంత వ్యాయామం చేయండి: చలికాలంలో కూడా తప్పనిసరిగా వాకింగ్, యోగా వంటి తేలికపాటి వ్యాయమాలు చేయటం అలవాటు చేసుకోండి.లక్షణాలను విస్మరించవద్దు: జలుబు తర్వాత ఛాతీలో అసౌకర్యం లేదా అసాధారణ అలసట కొనసాగితే, ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించండి. వైరల్ ఇన్ఫెక్షన్లు కొన్నిసార్లు మయోకార్డిటిస్ (గుండె కండరాల వాపు) కు దారితీయవచ్చు. దీనికి చికిత్స చేయకపోతే ప్రాణాంతకం కావచ్చు. కాబట్టి, ఎప్పుడూ సొంత వైద్యం కాకుండా నిపుణులను సంప్రదించటం ఉత్తమం.



## రాత్రి పడుకునే ముందే..

అశ్వగంధ పాలు తాగితే అద్భుతమైన ఆరోగ్యం ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తుంది. అశ్వగంధను అడాప్టోజెన్‌గా పరిగణిస్తారు. ఇది శరీరం ఒత్తిడిని ఎదుర్కోవడానికి సహాయపడుతుంది. పాలతో కలిపి దీన్ని తీసుకోవడం వల్ల కార్టిసాల్ హార్మోన్ స్థాయిలు నియంత్రించబడతాయి.ఇది మానసిక ప్రశాంతతకు దారితీస్తుంది. ఆందోళన తగ్గుతుంది. నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. మీకు నిద్ర పట్టడంలో ఇబ్బంది ఉంటే అశ్వగంధ పాలు ఒక అద్భుతమైన నివారణగా పనిచేస్తాయి. ఇది మనస్సును ప్రశాంతపరుస్తుంది. గాఢ నిద్రను ప్రోత్సహిస్తుంది. పడుకునే ముందు అశ్వగంధతో ఒక గ్లాసు గోరువెచ్చని పాలు తాగడం వల్ల నిద్రలేమి నుండి ఉపశమనం పొందవచ్చు. మధుమేహ సమస్యల్నీ అశ్వగంధ నిరోధిస్తుంది. ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న పీసీఓడీ, ఇతరత్రా నెలసరి సమస్యలతో బాధపడేవాళ్లకి ఇది ఎంతో మేలు చేస్తుంది. మెనోపాజ్ సమయంలో తలెత్తే అనేక సమస్యలకు ఇది మందులా పనిచేస్తుంది. అలాగే ఎముకలను బలంగా ఉంచడంలో పాలు కీలకపాత్ర పోషిస్తాయి. అందులో అశ్వగంధను తీసుటే ఎముకలు మరింత ధృడంగా మారుతాయి. అశ్వగంధ, పాలు కలిపి తీసుకోవటం వల్ల బలహీనమైన రోగనిరోధక శక్తి వల్ల లేదా అనారోగ్యం తర్వాత కలిగే అలసటను తగ్గించడానికి ఉత్తమమైన



దిగా పనిచేస్తుంది. నిద్రపోయే ముందు పాలతో అశ్వగంధను తీసుకోవడం వల్ల ఆకలి మెరుగుపడుతుంది. జీర్ణక్రియను ఆరోగ్యంగా ఉంచుతుంది. రాత్రి పడుకునే ముందు అశ్వగంధ పొడిని పాలతో కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. కండరాల అలసటను తగ్గిస్తుంది. శక్తిని పెంచుతుంది. ఆయుర్వేదంలో, అశ్వగంధను వృష్యం అంటే వీర్యాన్ని పెంచేదిగా పరిగణిస్తారు.

## నారింజ ఉసిరి.. బరువు తగ్గడానికి ఏది బెస్ట్..?

బరువు తగ్గాలని ప్రయత్నించేటప్పుడు, మనం తినే ఆహారంలో చిన్న మార్పులు కూడా చాలా పెద్ద ప్రభావాన్ని చూపిస్తాయి. నారింజ, ఉసిరి రెండూ మన ఆరోగ్యానికి చాలా మంచివి.ఒకటి పుల్లగా, తీయగా ఉంటే, మరొకటి ఘాటుగా ఉంటుంది. అయితే, బరువు తగ్గడానికి ఈ రెండింటిలో ఏది ఉత్తమమైనదో తెలుసుకుందాం. ఈ రెండు పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి, కానీ పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ఈ రెండు పండ్ల ప్రత్యేక ప్రయోజనాలను, బరువు తగ్గడానికి ఏది ఉత్తమ ఎంపికో నిశితంగా పరిశీలిద్దాం:నారింజ ప్రయోజనాలునారింజలో విటమిన్ సి చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది జబ్బులు రాకుండా కాపాడుతుంది, బరువు తగ్గేటప్పుడు మీకు శక్తిని ఇస్తుంది. నారింజలో ఉండే కొన్ని పదార్థాలు శరీరంలో వాపును తగ్గిస్తాయి. ఇది ఆరోగ్యకరమైన జీవక్రియ ప్రక్రియకు సహాయపడుతుంది. నారింజలో ఉండే పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటే, శరీరం కేలరీలను సమర్థవంతంగా ఖర్చు చేయగలుగుతుంది. నారింజలో నీరు మరియు ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల కడుపు త్వరగా నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ తినకుండా బరువు అదుపులో ఉంటుంది. ఉసిరి ప్రయోజనాలు ఉసిరిని తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్, చెడు కొవ్వులు తగ్గుతాయి. బరువు తగ్గాలనుకునే వారు కొవ్వు జీవక్రియ మెరుగుపరుచుకోవడానికి ఇది బాగా ఉపయోగపడుతుంది. ఉసిరిలో ఉండే కొన్ని పోషకాలు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి సహాయపడతాయి. ఇది బరువు తగ్గడానికి చాలా అవసరం. ఉసిరిలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచి, శరీరంలోని విష పదార్థాలను తొలగించడానికి సహాయపడుతుంది. దీనివల్ల పొట్ట ఉబ్బరం తగ్గుతుంది. ఉసిరిలో విటమిన్ సి చాలా ఎక్కువగా ఉంటుంది. ఒక్క ఉసిరికాయలో దాదాపు 445%ఎస్ విటమిన్ సి ఉంటుంది. ఇది నారింజ కంటే చాలా రెట్లు ఎక్కువ. ఈ యాంటీఆక్సిడెంట్లు జీవక్రియను వేగవంతం చేస్తాయి.బరువు తగ్గడానికి ఏది బెస్ట్? నారింజ మంచిదే అయినప్పటికీ.. బరువు తగ్గాలనుకునే వారికి ఉసిరి బెస్ట్ అని నిపుణులు చెబుతున్నారు. అధిక విటమిన్ సి: ఉసిరిలో విటమిన్ సి నారింజ కంటే చాలా ఎక్కువ. కొవ్వు షుగర్ నియంత్రణ: ఉసిరి కొవ్వు స్థాయిలను తగ్గించి, రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుతుంది.జీవక్రియను వేగవంతం: జీర్ణక్రియను మెరుగుపరిచి, మీ జీవక్రియను చురుకుగా ఉంచడంలో సహాయపడుతుంది.మీరు నారింజ లేదా ఉసిరి లేదా రెండింటినీ మీ ఆహారంలో చేర్చుకున్నా, ఈ పండ్లు మీ బరువు తగ్గించే ప్రయాణంలో ఆరోగ్యకరమైన, శక్తివంతమైనవిగా పనిచేస్తాయి.





# సినిమా

## నిద్రలేకుండా పని చేయాలి..



ఇండస్ట్రీలో హీరోయిన్ల వర్కింగ్ అవర్స్ పెద్ద చర్చ మొదలైంది. 8 గంటల పనిదినాలు పెట్టాలని గత కొద్ది రోజులుగా దీపికా పదుకొణె పోరాటం చేస్తోంది. ఈ సమయంలోనే ఆమెను దర్శకనిర్మాతలు భారీ ప్రాజెక్టస్ నుంచి తొలగించేశారు. దీంతో ఈ చర్చ ఇండస్ట్రీలో సంచలనంగా మారింది. ఈ పని గంటల కారణంగానే తప్పుకుందని వార్తలు వచ్చాయి. ఇక ఈ విషయంపై ఇప్పటికే ఎంతోమంది హీరోయిన్స్ ఈ విషయంపై స్పందించి దీపికాకు సపోర్ట్‌గానిలిచారు. తాజాగా, ఈ లిస్ట్‌లోకి కీర్తి సురేష్ కూడా చేరిపోయింది. 'రివాల్వర్ రీటా'ప్రమోషన్స్‌లో భాగంగా వర్కింగ్ అవర్స్‌పై స్పందించింది. నేను ఏ షెడ్యూల్‌కైనా అలవాటు పడగలను. మహానటి సినిమా సమయంలో ఒకే రోజులో మూడు వేర్వేరు షూటింగ్స్‌లో పాల్గొన్నాను. ఉదయం ఒక సినిమా, మధ్యాహ్నం మరొకటి, సాయంత్రం మూడో చిత్రం.. ఇలా అన్నింటికి న్యాయం చేశాను. కానీ ఇలా ప్రతి నటుడు చేయలేడు. వాళ్ల పరిస్థితులు సామర్థ్యాలు వేరు. 9 గంటలకు షూట్ ఉంటే హీరోయిన్లు మాత్రం 7:30వరకి సెట్లో ఉం డాలి. అంటే 5:30కి నిద్ర లేవాల్సి వస్తుంది. సాయంత్రం 6:30 గంటలకి షూట్ అయిపోయినప్పటికీ మేకప్ తీయడం, కాస్ట్యూమ్ మార్చడం, ఇంటికి చేరడం.. ఇవన్నీ కలిపితే రాత్రి 10:30 గంటలకు అవుతుంది. తర్వాత జిమ్‌కు కూడా వెళ్లాలి. ఇలా చూస్తే హీరోయిన్లు రోజులు 6 గంటలు కూడా నిద్రపోరు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. ఇంకా మా పరిస్థితి ఇలా ఉంటే.. ఇంకా టెక్నీషియన్స్ మాకంటే ముందే వచ్చి చివర్లో ఇంటికి వెళతారు. వారి పని గంటలు మరింత కఠినంగా ఉంటాయి. లైన్‌మ్యాన్‌లకు రోజులు కేవలం 3-4గంటల నిద్రే దొరకుతుంది. ఈ పరిస్థితిలో మార్పులు వస్తేనే బాగుంటుంది. అందరికీ అనుకూలమైన పనిగంటలను తీసుకురావాలి'' అని చెప్పింది. కాగా.. కీర్తి సురేష్ 'ఎల్లమ్మ' ప్రాజెక్ట్‌లో భాగం అయినట్లు గత కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి.

## నా శరీరం నా ఇష్టం..

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఐశ్వర్య రాయ్ గత కొద్ది కాలంగా ఇండస్ట్రీకి దూరంగా ఉంటుంది. కానీ పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ నిత్యం వార్తల్లో నిలుస్తోంది. తాజాగా, ఓ లోరియల్ పారిస్ స్టాండ్ అప్ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఐశ్వర్య మహిళలపై చేస్తున్న వేధింపుల గురించి మాట్లాడింది. వీధుల్లో వేధింపులను మీరు ఎలా ఎదుర్కొంటారు అని యాంకర్ ప్రశ్నించగా..''కళ్లలోకి చూడకుండా ఉండొద్దు. నేరుగా కళ్ళలోకి చూడండి. మీ తల ఎత్తుకొని తిరగండి. ఫెమినైన్, ఫెమినిస్ట్. నా శరీరం, నా విలువ. మీ విలువను ఎప్పుడూ తగ్గించుకోవద్దు. మీపై మీరు సందేహపడొద్దు. మీ విలువ కోసం నిలబడండి. మీ దుస్తులు లేదా మీ లిప్‌స్టిక్ తప్పు కాదు. వీధుల్లో వేధింపులు ఎప్పుడూ మీ తప్పు కాదు'' అని చెప్పుకొచ్చింది. అంతేకాకుండా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ పోస్ట్‌ను కూడా షేర్ చేసింది. ఇక అది చూసిన నెటిజన్లు ఆమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు. యువతులకు, మహిళలందరికీ ఇది శక్తివంతమైన సందేశం అని అభిప్రాయపడుతున్నారు. ఇక ఐశ్వర్య రాయ్ చివరగా.. మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కిన చారిత్రక యాక్షన్ డ్రామా 'పొన్నియన్ సెల్వన్-2' చిత్రంలో కనిపించింది. విక్రమ్, రవి మోహన్, కార్తీ, త్రిష కృష్ణన్ వంటి నటులు కూడా నటించిన మంచి హిట్ అందుకుంది. అయినప్పటికీ ఐశ్వర్య మాత్రం ఇండస్ట్రీకి మొత్తానికి దూరం అయింది. ఇక ఆమె పర్సనల్ లైఫ్ విషయాని కొస్తే.. అభిషేక్ బచ్చన్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఐశ్వర్య ఇటీవల విడాకులు తీసుకున్నట్లు పలు పుకార్లు సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తమ కూతురు ఆరాధ్యను మాత్రం ఐశ్వర్య తన దగ్గరే ఉంచుకున్నట్లు టాక్. పలు మనస్పర్థలు తలెత్తడంతోనే విడాకులు తీసుకున్నారని ప్రచారం జరిగింది.



మిస్టర్ బచ్చన్ తో తెరంగేట్రం చేసిన భాగ్యశ్రీ బోర్సేకు మంచి అవకాశాలు దొరుకుతున్నాయి కానీ సరైన హిట్ లేక ఎదురు చూపులు కొనసాగుతూనే వచ్చాయి. విజయ్ దేవరకొండ ప్యాన్ ఇండియా మూవీ కింగ్డమ్ తీవ్రంగా నిరాశపరచగా దుల్కర్ సల్మాన్ కాంత తమిళంలో యావరేజ్ అనిపించుకుంటే తెలుగులో డిజాస్టర్ అయ్యింది. అందుకే ఆంధ్రకింగ్ తాలూకా మీద బోలెడు నమ్మకం పెట్టుకుంది. ఇందులో కూడా పెర్ఫార్మన్స్ కు స్కోప్ ఉన్న క్యారెక్టరే దక్కింది. కోరుకున్నట్టుగా సినిమాకు పాజిటివ్ టాక్ వచ్చింది. రివ్యూలు అధిక శాతం ఒకసారి చూడచ్చని రికమండ్ చేశాయి. ఆక్యుపెన్సీలు సాయంత్రం నుంచి పెరిగాయి. ఏ స్థాయిలో హిట్ అనిపించుకుంటుందనేది ఇప్పుడే చెప్పలేం కానీ రామ్ అభిమానులు మాత్రం హ్యాపీగా ఉన్నారు. లెన్త్, క్లైమాక్స్ పరంగా కొన్ని ఇష్యూస్ ఉన్నప్పటికీ కంటెంట్ లో ఉన్న సోల్ జనాలకు కనెక్ట్ అయిపోవడంతో బాగా లేదనే మాట ఎవరు అనడం లేదు. ఈ మాత్రం రెస్పాన్స్ చాలు వసూళ్లు పెరగడానికి. భాగ్యశ్రీ బోర్సేతో దర్శకుడు మహేష్ బాబు ఇంచు కూడా గ్లామర్ షో చేయనివ్వలేదు. పద్ధతి గల పెద్ద కుటుంబంలో అమ్మాయి ఎలా ఉంటుందో అలాగే ప్రెజెంట్ చేశారు. రామ్ లిప్ లాక్ మినహాయించి ఇబ్బంది అనిపించే సీన్స్ సాంగ్ ఏవీ లేవు. అధరచుంబనం కూడా సన్నివేశం డిమాండ్ మేరకే. ఈ మూవీ ఆమెకు స్పెషల్ అని చెప్పడానికి కారణం లేకపోలేదు. టాలీవుడ్ లో హీరోయిన్ల కొరత కనిపిస్తూనే ఉంది.

శ్రీలీల ఎక్కువగా బాలీవుడ్ మీద ఫోకస్ పెడుతోంది. తెలుగులో చేసినవి సూపర్ ఫ్లాప్ అవుతున్నాయి. రష్మిక మందన్న అన్ని భాషలను బ్యాలన్స్ చేసే ప్రయత్నంలో ఉండటంతో కేవలం తెలుగుకే పరిమితం కావడం లేదు.

## కోరుకున్న 'భాగ్యం' దొరికినట్టు ఉంది



## మంచు మనోజ్ ఆసక్తికర కామెంట్స్

అవినాశ్ తిరువీధుల హీరోగా, దర్శకుడిగా పరిచయమవుతున్న సినిమా 'వానర'. ఈ చిత్రంలో సిమ్రాన్ చౌదరి హీరోయిన్ గా నటిస్తోంది. నందు ప్రతినాయకుడిగా కనిపించనున్నారు. 'వానర' చిత్రాన్ని శంతను పత్తి సమర్పణలో సిల్వర్ స్క్రీన్ సినిమాస్ బ్యానర్ పై అవినాశ్ బుయానీ, ఆలపాటి రాజా, సి.అంకిత్ రెడ్డి నిర్మిస్తున్నారు. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్న 'వానర' సినిమా మైథలాజికల్ రూరల్ డ్రామా కథతో ప్రేక్షకుల్ని ఆకట్టుకునేందుకు రాబోతోంది. వివేక్ సాగర్ మ్యూజిక్ ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ కాబోతోంది. తాజాగా, 'వానర' మూవీ టీజర్‌ను రాకింగ్ స్టార్ మంచు మనోజ్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ – 'వానర' చిత్రం టీజర్ లాంచ్‌కి గెస్ట్‌గా రావడం హ్యాపీగా ఉంది. అవినాశ్ గురించి నాకు తెలుసు. చాలా కష్టపడే తత్వం ఉన్నవాడు. ఫస్ట్ సినిమాకే హీరోగా నటించడంతో పాటు డైరెక్షన్ కూడా చేశాడు. అది అంత సులువు కాదు. ఈ రోజు చిన్న సినిమా పెద్ద చిత్రం లేదు. కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. బాగున్న ప్రతి మూవీ భాషలకు అతీతంగా ఇండియన్ సినిమా



అయ్యింది. అవినాశ్ ఆయన టీమ్ కష్టపడి చేసిన ఈ మూవీ సక్సెస్ కావాలి. అవినాశ్, ఆయన టీమ్‌కు మంచి పేరు తీసుకురావాలి. అవినాశ్ ఫాదర్ హనుమంతరావు గారు హీరో కావాలని అనుకున్నారు కానీ పోలీస్ డిపార్ట్ మెంట్ లోకి వెళ్లారు. ఆయన తన కలను కొడుకు అవినాశ్ ద్వారా నిజం చేసుకున్నారు. ఈ రోజు అవినాశ్‌ను చూసి హనుమంతరావు గారు గర్వపడుతున్నారు. సాయిమాధవ్ బుర్రా గారితో అహం బ్రహ్మాస్మి సినిమా చేయాలి.

## గాయకుడిగా అదరగొట్టిన నవీన్ పొలిశెట్టి..



వరుసగా మూడు ఘన విజయాలతో ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి' అనగనగా ఒక రాజు' తో అలరించనున్నారు. ప్రచార చిత్రాలలో వైవిధ్యం చూపిస్తూ, ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్న ఈ సినిమా నుంచి తాజాగా, మొదటి పాట విడుదలైంది. 'భీమవరం బల్మా' పేరుతో వచ్చిన ఈ పాట, కాస్త ముందుగానే పండుగ వాతావరణాన్ని తీసుకొని వచ్చింది. మాస్ ప్రేక్షకులతో పాటు, యువత మెచ్చేలా 'భీమవరం బల్మా' సాంగ్ ఉంది. ఈ పాటతో మొదటిసారి గాయకుడిగా మారిన నవీన్ పొలిశెట్టి, తొలి ప్రయత్నంలోనే ఆకట్టుకున్నారు. వినోదాన్ని పంచడంలోనే కాదు, పాటను ఆలపించడంలోనూ దిట్ట అనిపించుకున్నారు. ఇక కథానాయిక మీనాక్షి చౌదరితో కలిసి ఈ పాటలో ఆయన చేసిన నృత్య ప్రదర్శన కట్టిపడేసింది. ఇద్దరి జోడి చక్కగా కుదిరి, పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చారు. మిక్కీ జె మేయర్ సంగీతం ఈ పాటకు ప్రధాన బలంగా నిలిచింది. విన్న వెంటనే శ్రోతల మనసు దోచుకోని, వారిచే కాలు కదిపించేలా.. ఆయన స్వరపరిచిన తీరు మెప్పించింది. చంద్రబోస్ అందించిన సాహిత్యం కూడా ఆకట్టుకునేలా ఉంది. నవీన్ పొలిశెట్టితో కలిసి గాయని నూతన మోహన్ అద్భుతంగా ఆలపించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.'అనగనగా ఒక రాజు' చిత్రానికి నూతన దర్శకుడు మారి దర్శకత్వం వహిస్తుండగా.. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా 2026, జనవరి 14న భారీ స్థాయిలో విడుదల కానుంది.

## బేవర్స్ మాటలకు సమయం లేదు..



గత కొన్నేళ్లుగా సినీ ఇండస్ట్రీలోని కపుల్స్ అనుకోని విధంగా విడాకులు తీసుకుని విడిపోతున్నారు. చిన్న చిన్న మనస్పర్థలకే పెళ్లైన ఏడాదికే పచ్చని కాపురాలను ముక్కలు చేసుకుంటున్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్నప్పటికీ తమ బంధాన్ని కొనసాగించలేకపోతున్నారు. ఒకప్పుడు టాలీవుడ్ బ్యూటిఫుల్ జంటల్లో సింగర్స్ శ్రావణ భార్గవి, హేమచంద్ర కూడా ఉన్నారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న వీరికి ఓ పాప కూడా ఉంది. కానీ మనస్పర్థలు తలెత్తడంతో గత కొద్ది కాలంగా దూరంగా ఉంటున్నారు. విడాకులు తీసుకుని మూడేళ్ల క్రితమే విడిపోయినప్పటికీ డైవర్స్‌పై అధికారిక ప్రకటన చేయలేదు. కానీ వారు సోషల్ మీడియాలో పెట్టే పోస్టులతోనే వీరిద్దరు విడిపోయారని నెటిజన్లు కనిపెట్టేశారు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హేమచంద్ర విడాకులపై స్పందించాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో యాంకర్ విడాకులపై ప్రశ్నించగా.. వార్తలు ఏదైనా సరే అది నిజమా కాదా పక్కన పెడితే దానివల్ల నీకు ఏమైనా పనికొస్తదా, అది తెలుసుకోవడం వల్ల నీకేమైనా ఉపయోగం ఉందా అంటే చెప్పు చెప్తా. నాపై వచ్చే కామెంట్స్ ని నేను కేర్ చెయ్యను, అవి నన్ను ఎఫెక్ట్ చెయ్యవు. అవి నిజమా కదా అనేది నేనెందుకు చెప్పాలి. నేను సింగర్‌గా తెలుసు.. దాని గురించి అడుగు. చాలా మంది ఏదో ఒక రకంగా వార్తల్లో ఉండాలి అని అనుకుంటారు.. కానీ నేను ఆ టైప్ కాదు. నేను మాట్లాడితే కనీసం ఒకరైనా ఇన్ స్పైర్ అవ్వాలి. బేవర్స్ మాటలకు సమయం లేదు. ఎవరైనా దాని గురించి తెలుసుకోవాలనుకుంటే ఒక సెషన్ పెడదాం. వాళ్ళను ఒకటే ప్రశ్న అడుగుతాను. ఈ విషయం నీకు ఎందుకు ఉపయోగపడుతుంది అని. వాళ్ళు చెప్పిన ఆన్సర్ నాకు నచ్చితే అప్పుడు సమాధానం చెప్తాను.

# సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని

**- 30 మంది లబ్ధిదారులకు రూ.11,59,500/-**



హనుమకొండ, నవంబర్ 29 (వుదయం జిల్లా ప్రతినిధి): సీఎం సహాయ నిధి కింద ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఉపశమనంగా ప్రభుత్వం అందిస్తున్న సహాయంలో భాగంగా ఈ రోజు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 30 మంది లబ్దిదారులకు రూ.11,59,500 చెక్కులను అందజేశారు. చికిత్స ఖర్చులు, అత్యవసర ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, ఆర్థిక భారాలు వంటి కారణాలతో దరఖాస్తు చేసిన వారికి ప్రభుత్వం ఈ సహాయాన్ని మంజూరు చేసిందని. లబ్ధిదారుల ప్రతి ఫైల్‌ను వ్యక్తిగతంగా పరిశీలించి, త్వరితగతిన మంజూరు జరిగేలా చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ప్రజలకు ఏ కష్టమొచ్చినా ప్రభుత్వం అండగా నిలబడటమే ముఖ్యమని చెప్పారు. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం, గృహ భద్రత వంటి అంశాల్లో చిన్న సహాయం కూడా పెద్ద మార్పు తీసుకురాగలదని అన్నారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల పరిష్కారానికి మరింత శ్రద్ధ చూపుతున్నామని, అవసరమైన వారందరికీ ఈ నిధి సకాలంలో చేరేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దగాని కల్లాల వద్ద రైతులు అప్రమత్తంగా ఉండాలి.

**- తాహసిల్దార్ నంగునూరి రమేష్.**



ఖానాపురం, నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని రైతులు రెండు రోజులు వర్షాభావ సూచనలు ఉన్నందున మండల రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దగాని కల్లాల వద్దగాని అప్రమత్తంగా ఉండాలని తాహసిల్దార్ నంగునూరి రమేష్ మండల రైతులకు ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా మండల రైతులను ఉద్దేశించి తాహసిల్దార్ మాట్లాడుతూ ఆదివారం సోమవారం రెండు రోజులు వర్షాభావ పరిస్థితి ఉన్నట్లు వాతావరణ కేంద్రం వెల్లడించినట్లు మండల రైతులకు తెలుపుతూ, కొనుగోలు కేంద్రాల వద్దగాని కల్లాల వద్దగాని రైతులు ఆరబోసుకున్న ధాన్యాని తడవకుండా ముందస్తుగా టార్పాలిన్ పట్టాలను గాని ప్లాస్టిక్ పట్టాలని కప్పుకుని ధాన్యం తడవకుండా రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని మండల రైతులకు తాహసిల్దార్, మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్ తెలిపారు.

# తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ స్పెషల్ అడ్మిషన్ డ్రైవ్

జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 29(వుదయం జిల్లా ప్రతినిధి): తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ చదువుకునే వారికి 2025- 2026 సంవత్సరానికి గాను స్పెషల్ అడ్మిషన్ షెడ్యూలు అపరాధ రుసుముతో మళ్ళీ మొదలైందని మహాదేవపూర్ బాలుర పాఠశాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ అనిల్ కుమార్,ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత ఉన్న అభ్యర్థులు తేది 07-12-2025 లోగా అడ్మిషన్ పొందవచ్చని అన్నారు.పదవ తరగతి అడ్మిషన్ కోసం టీసీ/బర్త్ సర్టిఫికెట్ ఉంటే సరిపోతుందని అదేవిధంగా ఇంటర్ అడ్మిషన్ కోసం ఎస్సెఎస్సి మేమో ఉంటే సరిపోతుందని, ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసే అవకాశం ఉందని,అభ్యర్థులు, పాఠశాలకు వచ్చి లేదా 7569975383 మరియు 6300854065 మొబైల్ నంబర్స్ లో కానీ సంప్రదించవచ్చని తెలిపారు అర్హత గల అభ్యర్థులు 7/12/2025 లోగా అడ్మిషన్ పొందవచ్చని తెలిపారు.

TOSS
Telangana Open School Society

# పాకాల సరస్సుకు గోదావరి నీళ్లు తెచ్చి చరిత్రను మార్చినది బీఆర్ఎస్.

- గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ఆయాయంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలి.
- ముఖ్యమంత్రి నర్సంపేట పర్యటనకు వచ్చే ముందు హామీలను నెరవేర్చి రావాలి.
- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.



ఖానాపురం, నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): నర్సంపేట నియోజకవర్గంలో గత డెబ్బై సంవత్సరాలుగా ఏ పార్టీ చేయని పని పాకాల సరస్సులోకి గోదావరి జలాలను తీసుకువచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీ దేనిని అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు ఇ ప్రాంత రైతులపై ఉన్న మమకారమేనని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నియోజకవర్గ రైతులకు ప్రజలకు మండల ఆయకట్టు రైతులకు తెలిపారు. ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి డిసెంబర్ 5న నర్సంపేట పర్యటనకు వచ్చే ముందు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతే నర్సంపేట గడ్డపై ముఖ్యమంత్రి అడుగు పెట్టాలని నియోజకవర్గ ప్రజల తరపున పార్టీ పక్షాన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ సర్పంచి వార్డు సభ్యుల అభ్యర్థులు మండల గ్రామ ముఖ్య నాయకులు ప్రతిరోజు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిన ఆర్ గ్యారంటీలపై ప్రతి ఇంటింటికి వెళ్లి వివరించాలని తెలిపారు. అలాగే బోనస్ బోగస్ అయిందని ప్రతి మహిళకు 2500 ఇస్తామని కల్యాణ లక్ష్మి తులం బంగారం అని చదువుకునే విద్యార్థులకు కాలేజీ పిల్లలకు స్కూటీలు ఇస్తామని వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ పెంచి ఇస్తామని చెప్పి ప్రజలు మోసం చేసిన అన్ని పథకాల అన్నిటిని ప్రతి ఇంటింటికి గడపగడపకు ప్రతి వ్యక్తికి ప్రతి అక్కకు ప్రతి చెల్లెకు తమ్ముడికి అన్నకు అయ్యకు అవ్వకు కులం కుశంగా వివరించి రాబోయే సర్పంచి వార్డు సభ్యుల ఎన్నికలలో మండలంలోని ఇరవై ఒక్క గ్రామ పంచాయతీలోని సర్పంచులను ఉపసర్పంచులను వార్డు సభ్యులను కైవసం చేసుకోవాలని నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు రైతులకు మహిళలకు మాజీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడో కేసీఆర్ చచ్చుడో అనే నినాదంతో ప్రారంభించిన దీక్ష దివాస్ సందర్భంగా కెసిఆర్ ఫ్లెక్సీకి మాజీ ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పిఐసి చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు గుగులోతు లక్ష్మణ్ నాయక్, వల్లెపు శ్రీనివాస్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, మండల అధికార ప్రతినిధి తక్కలపల్లి బాబురావు, మండల యూత్ అధ్యక్షుడు కోరే రాము, మండల మహిళా అధ్యక్షురాలు కుందనపెల్లి శైలజసుధాకర్, క్లస్టర్ ఇంచార్జిలు బండి వెంకన్న, జాటోతు సదర్ లాల్, రామ సహాయం ఉపేందర్ రెడ్డి, ఎస్కే మస్తాన్, పిఐసి నెంబర్లు దేవినేని వేణుకృష్ణ, సొంటి లక్ష్మణ్, ఆబోతు అశోక్ యాదవ్, భూషబోయిన రాజుయాదవ్, వేములపల్లి సునీత తోపాటు మండల నాయకులు గ్రామ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు యువత్ నాయకులు కార్యకర్తలు కాబోయే సర్పంచి అభ్యర్థులు వార్డు సభ్యుల అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఒయాసిస్ పాఠశాలలో రోబోటిక్ ప్రదర్శన

**- ప్రారంభించిన జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్యనాయుడు**



వరంగల్, నవంబర్ 29(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్, దేశాయిపేట రోడ్ లో ఒయాసిస్ పబ్లిక్ పాఠశాలలో శనివారం రోజున రోబోటిక్ ఫైర్ ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల చైర్మన్ డాక్టర్.జె.ఎస్. పరంజ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు పాల్గొని రోబోటిక్ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్యనాయుడు మాట్లాడుతూ.. మానవుల కంటే విశ్వాసి నియంగా పనులు చేసేందుకు వ్యాపార పారిశ్రామిక రంగంలో రోబోటోలు విస్తృతంగా ఉపయోగించబడుతున్నాయియని తెలిపారు. ఈరోజుల్లో ప్రమాదకరమైన వైరస్ కు గురికాకుండా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... మనుషులకు సాధ్యం కాని పనులను ప్రమాదకరమైన మొండి పనులను చేసేందుకు రోబోలను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల చైర్మన్ డాక్టర్ జె.ఎస్. పరంజ్యోతి మాట్లాడుతూ ఉత్పాదకత నిర్మాణ ప్యాకింగ్ రవాణా భూమి అంతరిక్ష అన్వేషణ శాస్త్ర చికిత్స ఆయుధ తయారీ ప్రయోగశాల పరిశోధనలు వినియోగదారుల పారిశ్రామిక ఉత్పత్తులను భారీ స్థాయిలో కార్యకలాపాలకు కూడా రోబోటులను విస్తృతంగా ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులు నిర్వహించిన శాస్త్రీయ ఆలోచన సమస్యల పరిష్కరించే నైపుణ్యాలు తదితర ప్రదర్శనలు పలువురిని ఆకర్షించాయి .ఈ ప్రదర్శనను జిల్లాలోని ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు తిలకించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ సెమినార్ లో ప్రతిభ కనబర్చిన కలమడుగు విద్యార్థిని



జన్నారం, నవంబర్ 29(వుదయం విలేకరి): జన్నారం మండలంలోని కలమడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని మంతెన అభిజ్ఞ సైన్స్ సెమినార్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి అందుకున్నారు. మంచిర్యాల జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా నిర్వహించిన సైన్స్ సెమినార్ లో పాల్గొన్న అభిజ్ఞ ప్లాస్టిక్ వాడకాన్ని ఏలా తగ్గించాలో అనే దానిపై చేసిన పరికరం జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. దీంతో డిఈఓ ఎస్. యాదయ్య చేతుల మీదుగా ఆమెకు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా అభిజ్ఞను,గైడ్ టీచర్ ముల్కల్ల తిరుపతిని ఎంఈఓ విజయ్ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి,ఉపాధ్యాయులు అభినందించారు

# కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలకు ఓటు అడిగే హక్కేలేదు డికె స్నిగ్ధ రెడ్డి

**- గ్రామాల అభివృద్ధికి బీజేపీకే మద్దతు ఇవ్వండి.**



గద్వాల నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని శనివారం రోజు దరూర్ మండలం చింత రేవుల భీంపురం కెటి దొడ్డి మండలం కొండా పురం గ్రామంలో స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలలో భాగంగా రాజేష్ అయ్యా హనృంతరాయ కొండా పురం భీం రెడ్డి నామి నేషన్ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి ఈ సందర్భంగా జిల్లా యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ గ్రామల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వా నిధులతోనే అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఒక రూపాయి ఇచ్చింది లేదని అన్నారు గత ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు అడిగా హక్కు లేదని గతంలో గ్రామ పంచాయతీలకు ఒక్క పైసా నిధులు ఇవ్వలేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు ఇవ్వక సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు గ్రామాల్లో సిసి రోడ్లు వీధి లైట్లు వైకుం రథామాలు రైతు వేదికలు పల్లె ప్రకృతి వనాలు మరుగుదొడ్లు ఇలా అన్ని కేంద్ర ప్రభుత్వం నిధులతోనే అభివృద్ధి జరుగు తున్నాయని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది రోడ్లు చెడిపో యాయి నీటి సమస్యలు ఎక్కువయ్యాయి, డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింది కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను కూడా సరైన రీతిలో వినియో గించడంలో విఫలమైంది ప్రజలు మోస పోవడం ఇక చాలు. నిజమైన అభివృద్ధి కావాలంటే బీజేపీకే అవకాశం ఇవ్వాలి. రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ అభ్య ర్థులను గెలిపించండి అని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షు దురామాం జనేయులు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు బిజెపి సీనియర్ నాయ కుడు అనిమి రెడ్డి,ఢిల్లీ వాలా క్రిష్ణ రఘు గౌడ్ నాగిరెడ్డి రాజు మంగ్లీ వీరేశ్ తదిత రులు ఉన్నారు.

# రక్తదానం అంటే ప్రాణదానమే

**- బిజెపి సీనియర్ నేత నాగు రావు నామాజీ**




నారాయణపేట టౌన్ నవంబర్ 29 (వుదయం ప్రతినిధి): రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేసినట్లే నని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ అన్నారు. శనివారం భజరంగ్ దళ్ హుతాత్మ దివస్ సందర్భంగా భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని భజరంగ్ దళ్ రాష్ట్ర అధ్యక్షుడు శివరాం ప్రారంబించారు. ముఖ్య అతిథి నాగురావు నామాజీ మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాల న్నారు. మీరు ఇచ్చే రక్తంతో ఎందరి ప్రాణాలని రక్షించ వచ్చని అన్నారు. సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షిస్తూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న భజరంగ్ దళ్ కార్యకర్తలను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ అధ్యక్షుడు శ్రావణ్,ప్రవీణ్,సందీప్,చక్రి,వి ఎచ్ పి నాయకులు శివ కుమార్,మురళిభత్తడ్,ప్రభాకర్ ,శివరాయ( బాస్) తదిత రులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారుల మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 29(వుదయం జిల్లా ప్రతినిధి): మహాదేవపూర్ మండల గ్రామ పాలన అధికారుల మండల కమిటీని శనివారం గ్రామ పాలన అధికారుల జిల్లా అధ్యక్షుడు బందెల జితేందర్, ప్రధాన కార్యదర్శి కొండ్రు జితేందర్ ఆదేశాల మేరకు జిల్లా కోశాధికారి భౌతు రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా గద్దల సురేష్,ప్రధాన కార్యదర్శిగా పుటల శ్యామ్,ఉపాధ్యక్షునిగా దాసరి రాజశేఖర్, కార్యదర్శిగా నూకల నాగరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామపాలన అధికారుల కల్చరల్ గుత్తికొండ రఘుపతి,ఈ సి సభ్యుడు బోడ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# హిందీ పండిట్ బండ రవీందర్ సేవలు ప్రశంసనీయం



వరంగల్, నవంబర్ 29 (వుదయం జిల్లా ప్రతినిధి): వరంగల్ నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శంభునిపేటలో స్కూల్ అసిస్టెంట్ హిందీ పండిట్ గా విధులు నిర్వర్తిస్తున్న జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బండా రవీందర్ సేవలు ప్రశంసనీయమని ప్రధానోపాధ్యాయులు శారదాబాయి, ఉపేందర్, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్, శ్రీకాంత్, . బిసిటియు వరంగల్ జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల సాంబమూర్తి కొనియాడారు. ఉద్యోగ విరమణ సందర్భంగా ఆ పాఠశాలలో బండ రవీందర్ ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 33 ఏళ్లుగా పేద విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని అభినందించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం రఫీక్ అహ్మద్, లక్పతి, హాజీ, కాసుల రమేష్, సత్యనారాయణ, రమాదేవి, వివేక్, శ్రీనివాస్, ఊహ, పలువురు ఉపాధ్యాయులు పాల్గొని రవీందర్ ను ఘనంగా సత్కరించారు. అనంతరం అధిక సంఖ్యలో హాజరైన పూర్వ విద్యార్థులు బండా వసంత రవీందర్ దంపతులను శాలువాలతో ఘనంగా సన్మానించి బహుమతులను అందించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షర్ఫోద్దిన్, నాగరాజు, ఉర్దూ మీడియం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

### రికార్డుల ఊపిరి..
### నిఫ్టీ కొత్త శిఖరం సాధించింది




భారత స్టాక్ మార్కెట్ మళ్లీ ఒక్కసారిగా ఆకాశాన్నంటుతోంది. నేడు నిఫ్టీ 50 ఇండెక్స్ ఆల్-టైమ్ గరిష్ఠాన్ని తాకుతూ 26,295.55 వద్ద కొత్త రికార్డు నమోదు చేసింది. ఇది గతంలో 2024 సెప్టెంబర్ 27న సాధించిన 26,277 స్థాయిని సునాయాసంగా దాటేసింది. పెట్టుబడిదారుల్లో ఆశావాదం నిండిపోయింది. ఉదయం 9:40 నిమిషాల సమయానికి సెన్సెక్స్ 189 పాయింట్లు లాభంతో 85,799 వద్ద దృఢంగా నిలిచింది. అదే సమయంలో నిఫ్టీ 52 పాయింట్లు ఎగసి 26,251 స్థాయిలో ట్రేడవుతోంది. రెండు ప్రధాన సూచీలూ గ్రీన్ జోన్‌లోనే కదులుతూ మార్కెట్ సెంటిమెంట్‌ను బూస్ట్ చేస్తున్నాయి. విస్తృత మార్కెట్ కూడా బుల్లిష్ మూడ్‌లోనే ఉంది. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.16 శాతం, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.07 శాతం పెరిగాయి. మిడ్ మరియు స్మాల్ క్యాప్ స్టాక్స్‌లోనూ కొనుగోళ్ల జోరు స్పష్టంగా కనిపిస్తోంది. ఈ రికార్డు ధరల ర్యాలీ వెనుక గ్లోబల్ క్యూస్, దేశీయ ఆర్థిక వృద్ధి ఆశలు, కార్పొరేట్ ఫలితాలపై నమ్మకం ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. మార్కెట్ ఈ ఊపులోనే కొనసాగితే మరిన్ని శిఖరాలు దర్శనమివ్వడం ఖాయం!

### రూ. 1,000 కోట్లతో స్కైరూట్ ఏరోస్పేస్ విస్తరణ




అంతరిక్ష సేవల రంగానికి చెందిన అంకుర సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ తన కార్యకలాపాలను బహుముఖంగా విస్తరించనుంది. ఇందుకు రూ.1,000 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమవుతోంది. స్కైరూట్ వ్యవస్థాపకులైన పవన్ కుమార్, నాగభరత్ ఈ విషయాలు వెల్లడించారు. హైదరాబాద్ శివారులో స్కైరూట్ ఏరోస్పేస్ ఇన్ఫినిటీ క్యాంపస్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం ప్రారంభించారు. ఈ సంస్థ రూపొందించిన విక్రమ్-1 రాకెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ విక్రమ్-1, మనదేశంలో ప్రైవేటు రంగ సంస్థ రూపొందించిన తొలి అర్బిటల్ రాకెట్ అని అన్నారు. ఒక అంకుర సంస్థ రాకెట్‌ను నిర్మించటం కూడా ఇదే మొదటిసారి అని తెలిపారు. ఈ రాకెట్‌ను రెండు నెలల్లో ప్రయోగించనున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అంతరిక్ష సేవల్లో ప్రైవేటు రంగానికి భాగస్వామ్యం కల్పించినందువల్ల తమకు ఈ అవకాశం లభించిందని నాగ భరత్ అన్నారు. స్కైరూట్ ఏరోస్పేస్ ఇప్పటి వరకూ వెయ్యి మంది టెక్ నిపుణులకు ఉద్యోగాలు కల్పించినట్లు వెల్లడించారు.విక్రమ్-1 రాకెట్‌తో ఒకేసారి ఒకటి కంటే ఎక్కువ ఉపగ్రహాలను ప్రయోగించవచ్చు. దీన్ని పూర్తిగా కార్బన్ ఫైబర్‌తో రూపొందించారు. అందువల్ల రాకెట్ తక్కువ బరువుతో ఎంతో బలమైనదిగా రూపుదిద్దుకుంది. దీన్లో 3డీ ముద్రిత ఇంజిన్లను వినియోగించారు. స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్ దేశంలోనే అతిపెద్ద ప్రైవేటు రాకెట్ తయారీ కేంద్రం కావటం ప్రత్యేకత. ఇది 2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. ఇక్కడ నెలకు ఒక రాకెట్‌ను తయారు చేయవచ్చు.

# దేశవ్యాప్తంగా నెట్‌వర్క్‌ను విస్తరించిన ఆల్‌కార్గో లాజిస్టిక్స్

సంస్థ పునర్వ్యవస్థీకరణ ప్రణాళిక ఆమోదం పొందిన తర్వాత.. దేశీయ సరఫరా గొలుసు, ఎక్స్‌ప్రెస్ డిస్ట్రిబ్యూషన్, కన్సల్టేటివ్ లాజిస్టిక్స్ వ్యాపారాలను నిర్వహిస్తున్న ఆల్‌కార్గో లాజిస్టిక్స్ లిమిటెడ్, నేడు తన కార్యకలాపాల నెట్‌వర్క్‌లో భారీ మార్పులను ప్రకటించింది. ఇందులో భాగంగా తన ట్రాన్స్‌షిప్‌మెంట్ కేంద్రాలను పునఃవర్గీకరించడంతో పాటు, నెట్‌వర్క్‌ను విస్తరించింది. కార్యాచరణ సామర్థ్యాన్ని పెంచడం, ప్రక్రియలను సరళీకృతం చేయడం, భవిష్యత్తు అవసరాలకు తగిన లాజిస్టిక్స్ పర్యావరణ వ్యవస్థను నిర్మించే నిరంతర ప్రయత్నాలలో భాగంగా ఈ అభివృద్ధి జరిగింది. ఈ చొరవలో భాగంగా, ఆల్‌కార్గో లాజిస్టిక్స్ దేశవ్యాప్తంగా తన నెట్‌వర్క్‌ను 21 కేంద్రాల నుండి 71 కేంద్రాలకు విస్తరించింది, పునర్వ్యవస్థీకరించింది. మెరుగైన, మరింత వ్యవస్థీకృతమైన ఈ నెట్‌వర్క్, భారతదేశంలోని దాదాపు 100 శాతం జిడిపి భౌగోళిక ప్రాంతాలను కవర్ చేస్తుంది. ఉత్తర, దక్షిణ, తూర్పు, పశ్చిమ ప్రాంతాల అంతటా మెరుగైన ప్రాంతీయ కనెక్టివిటీని, వేగవంతమైన టర్న్ అరౌండ్ సమయాన్ని, స్థిరమైన సేవా విశ్వసనీయతను అందించడానికి ఇది రూపొందించబడింది. కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌షిప్‌మెంట్ కేంద్రాలను, వాటి రోజువారీ సరుకు రవాణా సామర్థ్యం ఆధారంగా ప్లాటినం, గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ అనే నాలుగు విభిన్న వర్గాలుగా వర్గీకరించారు. ఇందులో 'ప్లాటినం' అత్యధిక సామర్థ్యాన్ని



సూచిస్తుంది. ఈ వర్గీకరణ మరింత స్పష్టమైన కార్యాచరణను, ఆప్టిమైజ్ చేసిన ప్రణాళికను, మెరుగైన సరుకు రవాణాను తెస్తుంది. ఇది నెట్‌వర్క్ పనితీరును మరింత కచ్చితంగా అంచనా వేయడానికి, బలోపేతం చేయడానికి వీలు కల్పిస్తుంది.

# వెండి ధరల్లో రాకెట్ స్పీడ్.. బంగారం మాత్రం కాస్త చల్లబడింది!

హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో వెండి ధరలు ఒక్కసారిగా ఆకాశమే ఎక్కేశాయి. కేజీ వెండి ఒక్క రోజులోనే రూ.4,000 పెరిగి రూ.1,80,000కు చేరుకుంది. ఇది కేవలం ఒక రోజు పెరుగుదల కాదు, మూడే రోజుల్లో మొత్తం రూ.9,000 ఎగబాకడం ట్రేడర్లను ఆశ్చర్యానికి గురిచేసింది. పెగ్గింగ్, పెట్టుబడి డిమాండ్, అంతర్జాతీయ మార్కెట్ ధోరణులు ఈ ఒక్క రోజు ర్యాలీకి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. వెండి ఇండస్ట్రియల్ మెటల్ కావడంతో ఎలక్ట్రానిక్స్, సోలార్ పరిశ్రమల నుంచి వస్తున్న భారీ డిమాండ్ ధరలను పైకి నెట్టుతోంది. అదే సమయంలో సేఫ్ హెవెన్ ఆస్తిగా కూడా వెండి పరుగులు పెడుతోంది. గత కొద్ది రోజులుగా డాలర్ బలహీనంగా ఉండటం, ఇతర కరెన్సీల్లో బలపడుతున్న కొనుగోళ్లు కూడా ఈ రికార్డు ధరలకు బలమైన బూస్ట్ ఇస్తున్నాయి. దీపావళి తర్వాత కూడా వెండి ఈ వేగాన్ని కొనసాగిస్తుందని ట్రేడర్లు అంచనా వేస్తున్నారు. మరోవైపు బంగారం మాత్రం కాస్త ఊరట నిచ్చింది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.160 తగ్గి రూ.1,27,750కు చేరింది. అలాగే 22 క్యారెట్ 10 గ్రాముల పసిడి రూ.150 పడిపోయి రూ.1,17,100 వద్ద స్థిరపడింది. అంతర్జాతీయంగా బంగారం ధరల్లో వచ్చిన స్వల్ప క్షీణత, డాలర్ బలోపేతం ఈ తగ్గుదలకు ముఖ్య కారణంగా కనిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ బంగారం, వెండి ధరలు దాదాపు ఒకే స్థాయిలోనే ఉన్నాయి. వివాహ సీజన్ సమీపిస్తుండటంతో వెండి ఆభరణాలకు గిరాకీ పెరిగే అవకాశం ఉండగా, బంగారం కొనుగోళ్లు కొంచెం ఆచితూచి



అడుగులు వేస్తున్నట్టు కనిపిస్తోంది. మార్కెట్ ఇప్పుడు తదుపరి ఒక్క రోజు ఏ దిశగా పయనిస్తుందా అన్నదానిపైనే అందరి దృష్టి పడింది.

# శ్రీలంకతో టీ20 సిరీస్.. విశాఖపట్నంలో మ్యాచ్‌లు

భారత మహిళా క్రికెట్ జట్టు స్వదేశంలో శ్రీలంకతో టీ20 సిరీస్ ఆడనుంది. ఇందుకు సంబంధించి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) శుక్రవారం షెడ్యూల్ విడుదల చేసింది. సొంతగడ్డపై భారత జట్టు శ్రీలంకతో డిసెంబరు 21 నుంచి డిసెంబరు 30 వరకు ఐదు టీ20 మ్యాచ్‌లు ఆడనున్నట్లు తెలిపింది. ఈ సిరీస్‌కు విశాఖపట్నం, తిరువనంతపురం ఆతిథ్యం ఇవ్వనున్నట్లు బీసీసీఐ తన ప్రకటనలో పేర్కొంది. నిజానికి భారత్- బంగ్లాదేశ్ మహిళా జట్ల మధ్య సిరీస్ జరగాల్సింది. ఇందుకోసం భారత జట్టు బంగ్లాదేశ్‌కు వెళ్లాల్సి ఉండగా.. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య పరిస్థితుల దృష్ట్యా సెప్టెంబరు 2026కు ఈ టూర్‌ను వాయిదా వేశారు.

**టీ20 ప్రపంచకప్-2026కి సన్నాహకంగా**

ఈ క్రమంలో శ్రీలంకతో భారత్ మ్యాచ్‌లు ఆడే విధంగా తాజాగా షెడ్యూల్ ఖరారు చేశారు. ఈ నేపథ్యంలో ఐసీసీ వన్డే ప్రపంచకప్-2025లో చాంపియన్‌గా నిలిచిన తర్వాత భారత జట్టు.. శ్రీలంకతో టీ20 సిరీస్ ద్వారా తమ తదుపరి ప్రయాణాన్ని మొదలుపెట్టనుంది. ఇంగ్లండ్ వేదికగా జూన్ 12- జూలై 5 వరకు జరుగనున్న మహిళల టీ20 ప్రపంచకప్-2026 టోర్నీకి ఇరుజట్లకు ఇది మంచి సన్నాహకంగా ఉపయోగపడనుంది. ఇదిలా ఉంటే.. శ్రీలంకతో సిరీస్ ముగిసిన తర్వాత భారత మహిళా క్రికెటర్లు మహిళల ప్రీమియర్ లీగ్‌తో బిజీగా కానున్నారు.

**మహిళల ప్రీమియర్ లీగ్ వేదికలు ఇవే**




నవీ ముంబై, వడోదర వేదికలుగా జనవరి 9 - ఫిబ్రవరి 5 మధ్య ఈ టోర్నీ నిర్వహించనున్నట్లు బీసీసీఐ గురువారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత భారత మహిళా జట్టు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనుంది. ఫిబ్రవరి 15- మార్చి 6 వరకు మల్టీ ఫార్మాట్ టోర్నీ ఆడనుంది.

**భారత్ వర్సెస్ టీ20 సిరీస్ షెడ్యూల్**

డిసెంబరు 21- ఆదివారం- తొలి టీ20- విశాఖపట్నం
డిసెంబరు 23- మంగళవారం- రెండో టీ20- విశాఖపట్నం
డిసెంబరు 26- శుక్రవారం- మూడో టీ20- తిరువనంతపురం
డిసెంబరు 28- ఆదివారం- నాలుగో టీ20- తిరువనంతపురం
డిసెంబరు 30- మంగళవారం- ఐదో టీ20- తిరువనంతపురం.

## స్పోర్ట్స్

### రెండో టెస్టుకు కమిన్స్ దూరం..
### కెప్టెన్‌గా స్మిత్‌కు మరో ఛాన్స్..!



యాషెస్ సిరీస్‌లో అదిరే బోణీ కొట్టిన ఆస్ట్రేలియా రెండో మ్యాచ్‌లోనూ విజయంపై కన్నేసింది. పెర్త్ టెస్టులో సంచలన ప్రదర్శనతో ఇంగ్లండ్‌ను రెండో రోజే మట్టికరిపించిన ఆసీస్ బ్రిస్బేన్‌లోనూ తడాఖా చూపేందుకు సిద్ధమవుతోంది. సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో ఉన్న ఆతిథ్య జట్టు స్టార్ పేసర్ల సేవల్ని కోల్పోనుంది. గాయం నుంచి కోలుకుంటున్న కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ప్రధాన పేసర్ జోష్ హేజిల్‌వుడ్ కూడా ఇంకా ఫిట్‌నెస్ సాధించలేదు. దాంతో.. తొలి టెస్టు స్క్వాడ్‌తోనే కంగారూ టీమ్ రెండో మ్యాచ్ ఆడనుందని శుక్రవారం క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. యాషెస్‌లో మొదటిదైన పెర్త్ టెస్టులో సంచలన విజయంతో ఆస్ట్రేలియా సిరీస్‌లో ముందంజ వేసింది. కెప్టెన్ కమిన్స్, హేజిల్‌వుడ్ వంటి ప్రధాన పేసర్లు లేకున్నా.. మిచెల్ స్టార్క్, బొలాండ్‌లు నిప్పులు చెరిగారు. 205 పరుగుల ఛేదనలో ట్రావిస్ హెడ్ విధ్వంసక శతకంతో రెండో రోజే ముగించిన ఆసీస్.. అదే ఉత్సాహంతో బ్రిస్బేన్ టెస్టులో బరిలోకి దిగనుంది. కానీ.. రెండో టెస్టు వరకూ కూడా కమిన్స్, హేజిల్‌వుడ్‌లు ఫిట్‌నెస్ సాధించేలా లేరు. దాంతో.. రెండో మ్యాచ్‌కు స్టీవ్ స్మిత్ సారథిగా కొనసాగనున్నాడు. అలానే.. తొలి మ్యాచ్‌లో వెన్నునొప్పితో ఇబ్బందిపడిన ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా కూడా స్క్వాడ్‌లో ఉన్నాడు. మ్యాచ్‌కు దూరమైనప్పటికీ జట్టుతోనే ఉంటూ ప్రాక్టీస్ కొనసాగించనున్నాడు కమిన్స్. డిసెంబర్ 3 నుంచి ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ మధ్య బ్రిస్బేన్‌లోని గబ్బాలో రెండో టెస్టు జరుగనుంది. ఆస్ట్రేలియా స్క్వాడ్ : స్టీవ్ స్మిత్(కెప్టెన్), ట్రావిస్ హెడ్, స్కాట్ బొలాండ్, అలెక్స్ క్యారీ, బ్రెండన్ డొగెటే, కామెరూన్ గ్రీన్, జోష్ ఇంగ్లిస్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబూషేన్, నాథన్ లియాన్, మైఖేల్ నాసిర్, మిచెల్ స్టార్క్, జేక్ వెదర్‌లాండ్, బ్యూ వెబ్‌స్టర్.

### హైదరాబాద్‌కు స్టార్ ఫుట్‌బాల్ ప్లేయర్..
### డిసెంబర్ 13న రానున్న మెస్సి

హైదరాబాద్: ప్రఖ్యాత ఫుట్‌బాల్ ప్లేయర్ లియోనల్ మెస్సి ఇండియాలో టూర్ చేయనున్న విషయం తెలిసిందే. అయితే ఆ లెజెండరీ ప్లేయర్ ఇప్పుడు హైదరాబాద్‌లో కూడా అడుగుపెట్టనున్నాడు. ఈ విషయాన్ని అతను కన్ఫర్మ్ చేశాడు. తన ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో ఈ విషయాన్ని చెప్పాడు. మరికొన్ని వారాల్లో గోట్ టూర్ ప్రారంభంకానున్నదని, భారత్ ప్రదర్శిస్తున్న ప్రేమ పట్ల థ్యాంక్స్ చెబుతున్నట్లు పేర్కొన్నారు. తన విజిట్‌లో హైదరాబాద్ నగరాన్ని కూడా జోడించారని, ఇది సంతోషకరమైన విషయం అన్నారు. అర్జెంటీనా స్టార్ ఫుట్‌బాల్ ప్లేయర్ మెస్సి



ఇండియాలోని కోల్‌కతా, ముంబై, ఢిల్లీ నగరాలతో పాటు హైదరాబాద్‌లోనూ టూర్ చేయనున్నారు. డిసెంబర్ 13వ తేదీన హైదరాబాద్ నగరానికి మెస్సీ వస్తున్నాడు. ఆ రోజు రాత్రి 7.30కు కార్యక్రమం జరగనున్నది. మెస్సీ రాకను స్వాగతిస్తూ ఇవాళ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. ఫుట్‌బాల్ ప్రేమికులకు, హైదరాబాద్ నగరానికి ఇది సంతోషకరమైన విషయం అన్నారు. మెస్సీకి ఘన స్వాగతం పలికేందుకు నగరం సిద్ధంగా ఉందన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.